11-10Pg1exHMNWJQEBPRCKLT.qxd:11-10Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:48 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 254 పేజీలు: 14 వెల: 6.50

నిలువుదోపిడి చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్
కమలాహారిస్ ప్రచారానికి విరాళాల వెల్లువ..
2లో

# జిల్లాల విభజన లేనట్లే

## • అధికారులపై ఎలాంటి వేధింపులుండవు • కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీల కొరత ఉంది: సిఎం చంద్రబాబు



**విజయవాడ అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారులపై తమ ప్రభుత్వం ఎటువంటి కక్ష చర్యలకు సాధింపులకు పాల్పడదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అధికార పరిధికి మించి వ్యవహరించిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారులపై ఇప్పటికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంతో దగ్గరగా వ్యవహరించారని అధికారులందరిపైనా చర్యలు తీసుకునే అంశంపై ఆలోచన చేస్తున్నాం అన్నారు. మరియు అరాచకాలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఒక ఉన్నతాధికారిని ఇంటికి పంపించామని ముగ్గురు ఐపిఎస్ అధికారులపై కేసులు పెట్టామని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న అధికారులను బయటకు పంపివేస్తే ఎవరితో పనులు చేయించుకోవాలని ఆయన ప్రశ్నించారు. మీడియాతో చంద్రబాబు ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ నాశనం చేసింది. కొందరు అధికారులతో తప్పులు చేయించింది. అలాగని అందరిని పక్కన పెట్టేస్తే ప్రభుత్వాన్ని ఎలా నిడిపిస్తావని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో తీవ్ర అరాచకాలకు అవకతవకలకు పాల్పడినవారిని వదిలిపెట్టలేదు అన్నారు. గతంలో తమ అధికారంలో ఉన్నప్పుడు 13 జిల్లాలే ఉన్నాయని తమ తర్వాత ప్రభుత్వం జిల్లాల సంఖ్యను 26 కు పెంచడంతో కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లుగా ఎస్పిలుగా చాలా మంది అధికారులు అవసరం అవుతున్నారు. అధికారుల కొరతతో రెండు మూడు పోస్టలలో ఒకరినే నియమించాల్సి వస్తుంది. అయిన పనులు జరగడంలేదు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఢిల్లీ వెళ్తే ఇదివరికిచ్చిన వాటికి యుటిలైజేషన్ సర్టిఫికేట్లు అడుగుతున్నారు. వాటిని సిద్ధం చేయడానికి తగినంత మంది అధికారుల్లేరు. వాణిజ్య పన్నులశాఖ ప్రధాన కమిషనర్ పోస్టులో ఇప్పటివరకు ఎవర్నీ నియమించలేకపోయాం అని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను 30కి పెంచుతారంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన దృష్టికి తేగా దానిలో వాస్తవం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పోలవరం ముంపు మండలాన్ని ఒక జిల్లాగా మార్కాపురం, మదనపల్లె కేంద్రంగా మరో రెండు జిల్లాల్ని ఏర్పాటు చేయాల్సి ఉందని, కొన్ని జిల్లాలకు సర్దుబాట్లు చేయాలని ఆయన తెలిపారు.

>>2



## ద. కొరియా రచయిత్రి హాన్‌కాంగ్‌కు సాహిత్యంలో నోబెల్

**స్టాక్‌హోం, అక్టోబరు 10:** సాహిత్యంలో విశేష కృషి చేసినందుకు దక్షిణ కొరియా రచయిత్రి హాన్‌కాంగ్‌కు 2024 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతి లభించింది. మానవ జీవితపు దుర్బలత్వాన్ని, చారిత్రక విషాదాలను ఆమె తన గద్య కవిత్వంతో కళ్లకు కట్టారని స్వీడిష్ అకాడమీ పేర్కొంది. అంతకు ముందు ఏడాది (2023) నార్వేకు చెందిన రచయిత జాన్ ఫోసె అందుకున్నారు. వైద్య విభాగంలో మొదలైన నోబెల్ పురస్కారాలప్రదానం అక్టోబరు 14 వరకు

>>2

## ఆ 11మంది ఎపికే

### తెలంగాణలో పనిచేస్తున్న ఆమ్రపాలి, రోనాల్డ్‌రోస్, వాకాటి కరుణ సహా ఎపి కేడర్‌కు చెందిన ఐఎఎస్, ఐపిఎస్‌లు వెంటనే వెనక్కి వెళ్లాలని కేంద్రం ఆదేశం

### తెలంగాణలోనే కొనసాగించాలనే వారి డిమాండ్‌కు తిరస్కృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు10:** తెలంగాణలో విధులు నిర్వహిస్తోన్న ఎపి క్యాడర్‌కి చెందిన ఐఎఎస్, ఐపిఎస్‌ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమను తెలంగాణకు కేటాయించాలన్న ఐఎఎస్, ఐపిఎస్‌ల అభ్యంతరాలను తోసిపుచ్చింది. వెంటనే ఎపిలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు గురువారం రెండు తెలుగు రాష్ట్రాల సిఎస్‌లకు కేంద్రం ఉత్తర్వులు జారీ

>>2



గురువారం లావోస్‌లో జరుగుతున్న ఆసియాన్ సదస్సులో పాల్గొన్న ప్రధాని మోడీ

# ఆసియాన్‌తో భారత్‌కు విడదీయలేని బంధం

## 2024 ఆసియాన్ సదస్సులో ప్రధానిమోడీ

**వియంటియేన్(లావోస్),అక్టోబరు 10:** ప్రపంచంలోని కొన్నిప్రాంతాల్లో సరిహద్దు ఘర్షణలు, ఉద్రిక్తతలు, యుద్ధాలను తలపించే దాడులు జరుగుతున్న సమయంలో ఆసియాన్‌సదస్సు జరగడం ఎంతోప్రాధాన్యతను సంతరించుకుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. లావోస్ రాజధానిలో జరుగుతున్న ఆసియాన్ 2024 సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని సదస్సులో మాట్లాడుతూ పదేళ్లక్రితమే భారత్‌యాక్ట్ ఈస్ట్ పాలసీని ప్రకటించిందని తెలిపారు. ఈ ప్రాంత యువత ఉజ్వలభవిష్యత్తుకు కట్టుబడి ఉందని అన్నారు. 2019లో ఇండోపసిఫిక్ మహాసముద్రాల కార్యక్రమాలను కూడా ప్రస్తావించిన మోడీ గత ఏడాది ప్రాంతీయ భద్రత స్థిరత్వంకోసం సముద్ర కార్యక్రమాలు ప్రారంభించినట్లు మోడీ తెలిపారు. గత దశాబ్దంలో ఆసియాన్‌దేశాలతో భారత దేశ వాణిజ్యం దాదాపు రెండింతలుపెరిగి 130 బిలియన్ డాలర్లకుపైగా ఉందని అన్నారు. పది అంశాలతోకూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తున్నామన్నారు.

నలంద విశ్వవిద్యాలయంలో స్కాలర్‌షిప్‌లు రెట్టింపుచేస్తామని భారత్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆసియాన్ విద్యార్థులకు కొత్తగ్రాంట్లు ఇస్తామనిచెప్పారు. గత పదేళ్లలో భారత దేశం ఆసియాన్ దేశాలమధ్య సంబంధాలు బలోపేతం అయ్యాయని అన్నారు. పొరుగు దేశాలుగా భాగస్వాములుగా మనం శాంతి ప్రేమ కలిగిన దేశాలమని ఒకరి జాతీయ సమగ్రత, సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఈ ప్రాంత యువత ఉజ్వల భవిష్యత్తుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. లావోస్ చేరుకున్న ప్రధానికి స్థానిక డబుల్‌ట్రీ హోటల్‌లోప్రవాసభారతీయులు ఘనస్వాగతం పలికారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. మోడీకి ఎన్నారైలు జాతీయ జెండాలు, కళాకృతులు అందచేసారు. అనంతరం స్థానిక యువకులతో కలిసి

>>2

## రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు

### అధికార లాంఛనాలతో జరిగిన అంత్యక్రియలు

### శ్రద్ధాంజలి ఘటించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఎపి సిఎం చంద్రబాబు, మహారాష్ట్ర సిఎం షిండే, ఇంకా పలువురు ప్రముఖులు

### అంతిమ యాత్రలో భారీగా పాల్గొన్న అభిమానులు, నాయకులు



గురువారం ముంబయిలో రతన్ టాటా భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**ముంబయి, అక్టోబరు 10:** భారత పారిశ్రామికరంగంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చిన ధన్యజీవి రతన్‌టాటా శకం ముగిసింది. ముంబయిలోని వర్లి స్మశాన వాటికలో ఆయనకు అంత్యక్రియలు ముగిసాయి. లక్షలాదిమంది ప్రజల అభిమానాలు చూరగొన్న నిరాడంబర పారిశ్రామికవేత్త ఇక మనమధ్యలేరన్న బాధ అన్నివర్గాల్లోను అలుముకుంది. బ్రీచ్‌కాండీ ఆసుపత్రినుంచి తీసుకువచ్చిన రతన్‌టాటా భౌతికకాయాన్ని ఎన్‌సిపిఎగ్రౌండ్‌కు ప్రజల సందర్శనార్థం తరలించారు. అక్కడినుంచి వర్లీవరకూ కొనసా

>>2

## ఆలయాలకు స్వయం ప్రతిపత్తి

### వైదిక విధుల్లో ఇక ఇతరుల జోక్యానికి స్వస్తి

### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల్లో వైదిక విధుల్లో జోక్యం చేసుకోవద్దని ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయాల్లో జరిగే సంప్రదాయక క్రతువుల్లో జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేసింది. అటువంటి చర్యలకు పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించింది. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. దీని ద్వారా ఇకపై రాజకీయ, అధికారిక జోక్యానికి ఏ మాత్రం వీలు కుదరదు.

ప్రతి ఆలయాల్లోను వైదిక కమిటీ ఏర్పాటు అవుతుంది. ఆలయంలో పూజలు, సేవలపై కమిటీదే తుది నిర్ణయంగా ఉంటుంది. దేవాలయాల ఆచార, వ్యవహారాల్లో ఆ శాఖ కమీషనర్ పెత్తనానికి ఇక వీలుండదు. అంతా వైదిక,ఆగమశాస్త్రాలప్రకారమే జరగాలని ప్రభుత్వం నిర్దేశించింది. దేవాలయాల ఆచార, వ్యవహారాల్లో ఆ శాఖ కమిషనరీ పెత్తనానికి వీల్లేదని అంతా వైదిక,ఆగమ శాస్త్రాల ప్రకారమే జరగాలని ప్రభుత్వ నిర్దేశించింది.

## విశాఖలో హనీ ట్రాప్ కేసు

### వెలుగులోకి జాయ్ జెమీమా మోసాలు

### తవ్వే కొద్దీ బయటపడుతున్న కొత్త విషయాలు



**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** విశాఖ హనీ ట్రాప్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితురాలు జాయ్ జెమీమా పోలీసులకు ఝలక్ ఇచ్చినట్లు గుర్తించారు. 10నెలల కిందటే ఓ వ్యాపారవేత్తను హనీ ట్రాప్ చేసి కేసు పెట్టించింది జాయ్ జెమీమా ఆ ట్రైమ్‌లో జెమీమా మోసాలను గుర్తించలేకపోయారు. పోలీసులు జెమీమా ఫిర్యాదుతో అనేకమంది అమాయకులపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. వరుసగా ఫిర్యాదులు రావడంతో జెమీమా మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.

**జాయ్ జేమిమ హనీట్రాప్ కేసులో వెలుగు చూస్తున్న కొత్త కోణాలు:**

జాయ్‌జేమిమ హనీ ట్రాప్ కేసులో తవ్వే కొద్ది కొత్త విషయాలు బయటపడుతున్నాయి. హనీ ట్రాప్ కేసు గుట్టు రట్టు అవ్వడంతో ఒక్కొక్కరిగా బాధితులు పోలీస్ స్టేషన్‌కు కూ ్యలు కడుతున్నారు. తాజాగా మరో కొత్త విషయం బయటకు వచ్చింది. పది నెలల క్రితమే కాఫీ షాప్‌కు సంబందించిన ఒక వ్యాపారవేత్తను ట్రాప్ చేసింది. అతడి కాఫీ షాప్‌కి వెళ్లిన జెమీమా.. తనను తాను డిజిటల్ క్రియేటర్‌గా పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ప్రేమగా ఉంటున్నట్లు నటించింది. ఆ తర్వాత అతడిని బెదరించి డబ్బులు వసూలు చేయడంతో పాటు అతడిని వేధించడం మొదలు పెట్టింది. తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసింది. అందుకు ఆయన నిరాకరించడంతో తన తగ్గరున్న ఫోటోలతో చూపి అతడిని బెదరించింది. అంతేకాదు అతడిపై కేసు కూడా నమోదు చేయించింది. పోలీసులు విచారణ చేస్తున్న ఎఫ్‌ఐఆర్ నమోదు చేయలేదంటూ పోలీసులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చింది. కమిషనర్‌ను సంప్రదించింది. అతడిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయకపోతే తాను ఆత్మహత్య చేసుకుంటానంటూ పోలీసులకు సైతం ఝలక్‌ఇచ్చింది. ఈ నేపథ్యంలో హనీ ట్రాప్‌కేసులో విచారణను పోలీసులు ముమ్మరం చేశారు. పెళ్లైన యువకులనే కాకుండా అనేకమంది వ్యాపారవేత్తలకు సైతం జెమీమా మోసగించినట్లు పోలీసులు గుర్తించారు.

**తాజాగా విశాఖలో వెలుగులోకి మరో ఘటన:**

జాయ్ జేమిమ హనీట్రాప్ కేసులో తాజాగా విశాఖలో మరోఘటన వెలుగు చూసింది. మురళీ నగర్ ఎన్జీవోస్ కాలనీకిచెందిన ఓ యువతి ఇన్‌స్టాగ్రామ్‌ద్వారా ఎస్‌ఆర్‌ఎస్‌ఐ యువకు

>>2




11-10pg2exHMNWJQE.qxd:11-10pg2exHMNWJQE.qxd 1/1/02 7:37 AM Page 1





గురువారం లావోస్‌లో బౌద్ధ సన్యాసుల ఆశీర్వాదం అందుకుంటున్న ప్రధాని మోడీ

# విశాఖలో హనీ ట్రాప్ కేసు

>> డితో పరిచయం పెంచుకుంది. ప్రేమిస్తున్నట్టు మాయమాటలు చెప్పి నిలువునా ముంచేసింది. ఆమెనుంచి తప్పించుకున్న యువకుడు భీమిలి పోలీసులకు ఆశ్రయంచాడు..తీగ లాగితే అసలు డొంకలు కదిలాయి..శీలానగర్‌కు చెందిన ఓ కుటుంబం కొంతకాలంగా అమెరికాలో ఉంటోంది. ఇన్‌స్టా ద్వారా వారి కుమారిడితో మురళీనగర్ ఎన్జీవోస్ కాలనీకి చెందిన కోరుప్రోలు జాయ్ జెమీమా పరిచయం పెంచుకుంది. బాధిత యువకుడి ద్వారా శీలానగర్‌లోని వారి చిరునామా తెలుసుకుంది అతని తల్లిదండ్రులు శీలానగర్లో ఉన్నప్పుడు వారి ఇంటికి వెళ్లి కొన్ని రోజు లపాటు తమ అబ్బాయి స్నేహితురాలినని మంచి అమ్మా యిగా నటించింది. పెళ్లి చేసుకుంటానని అడగ్గా అతని తల్లిదండ్రులు నిరాకరించారు. ఇక, ఆ తర్వాత కాలంలో అమెరికాలో తల్లిదండ్రుల వద్ద ఉంటున్న బాధిత యువకుడిని మాయమాటలు చెప్పి విశాఖ రపి ్పంచింది. ఎయిర్పోర్ట్ నుంచే యువకుడిని మురళీనగర్‌లోని తన ఇంటికి తీసుకువెళ్లి బందించింది. మత్తు పదార్థాలు కలిసిన జ్యూస్‌లు ...ఇతర డ్రింక్స్ ఇచ్చి పెర్ఫ్యూమ్ స్ప్రే చేస్తూ మైకంలో ఉన్నప్పుడు దగ్గరగా ఉన్నట్లు ఫోటోలను తీయించింది. వాటితో ఆ యువకుడిని తన తల్లిదండ్రులకు చెప్పిపెళ్లికి ఒప్పిస్తానన్నా వినిపించుకోకుండా జెమీమా తన సహచరులతో కలిసి తరచూ బెదిరించేది ఈ క్రమంలో ఇటీవల భీమిలీలోని ఒక హోటల్లో బలవంతంగా నిశ్చితార్థం చేసుకుని..యువకుడితో రూ.5లక్షల వరకు ఖర్చు చేయించింది. యువకుడి ఫోన్ బ్లాక్ చేసి, నిశ్చి తార్థం, వారు దగ్గరగా ఉన్న ఫోటోలు చూపించి ...మురళీనగర్‌లోని తన ఇంట్లో మళ్లీ నిర్బంధించింది.

తనను పెళ్లి చేసుకోక పోతే ఈ ఫోటోలతో పోలీస్ కేసులు పెట్టించి...అమెరికా వెళ్లకుండా చేస్తానని అతని వద్ద డబ్బులు కాజేసింది. ఆమె ఇంటి నుంచి అతను ఒకసారి పారిపోయేందుకు ప్రయత్నించగా సహచరులతో కలిసి కత్తితో చంపడానికి ప్రయత్నిం చింది. ఆమె సహచరులు కూడా జెమీమాను పెళ్లి చేసుకోకపోతే చంపేస్తామని బెదిరింపులకు దిగేవారు. ఎట్టకేలకు ఈనెల 4వ తేదీన బాదిత యువకుడు ఆమె నుంచి తప్పించుకుని భీమిలి పోలీసులకు ఆశ్రయించాడు. దీంతో పోలీసులు మురళీనగర్‌లో జెమీమాను ఆదుపులోకి తీసుకుని,. ఆమె నుంచి ల్యాప్టాప్, ట్యాబ్ మూడుఫోన్లు, కారు సీజ్ చేశారు. శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## సాహిత్యంలో నోబెల్

>> కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించారు. గురువారం సాహిత్యంలో విజేతను ప్రకటించగా.. శుక్రవారం నోబెల్ శాంతి బహుమతి, ఈ నెల 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి విదితమే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను యేటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు) నగదు అందుతుంది.

## విభజన లేనట్లే

>> కానీ ఇప్పట్లో కాదని వాటికి కొంత సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇసుక లబ్యత విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయని త్వరలోనే వాటిని చక్కదిద్దుతామని ముఖ్యమంత్రి తెలిపారు. భారీ వర్షాల వరదల వల్ల నదుల్లో నీరుండటంతో తవ్వకాలుజరగక ఇసుక లభ్యతతగ్గిందని చెప్పారు. రాత్రిపూట తవ్వకూడదు. లారీల్లో 20 టన్నులకు మించి ఇసుక లోడ్‌చేయకూడదనేఆంక్షలు పెట్టడం వల్లఇబ్బందులు ఎదరవుతు న్నాయా? అన్న ప్రశ్నక ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇసుక తవ్వకాలు జరిగే టప్పుడు కొన్ని పరిమితులుంటాయని నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన తెలిపారు.

# రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు

>>గిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. వర్లీ స్మశాన వాటికలో రతన్‌టాటా పార్థీవదేహానికి అంత్యక్రియలుపూర్తిచేసారు. మహారాష్ట్ర ప్రభుత్వం రతన్‌టాటాకు అధికార లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించింది. పార్సీ మతస్తుడయి నప్పటికీ ఎలక్ట్రిక్ విధానంలోనే రతన్ టాటా అంత్యక్రియలుముగిసాయి. కేంద్రప్రభుత్వం తరపున హోంమంత్రి అమిత్‌షా హాజరయ్యారు. తన సంపాదనలో 60శాతానికిపైగా పేదల సంక్షేమానికి ఖర్చుపెట్టిన టాటాగ్రూప్ మాజీ ఛైర్మన్ ఆకస్మికంగా కన్నుమూయడంతో అందరి లోనూ విషాదం అలుముకున్నది. వర్లి స్మశానవాటికలో రతన్‌టాటా గౌరవార్ధం మహారాష్ట్ర పోలీసులుమూడు సార్లు గాల్లోకి కాల్పులుజరిపి గౌరవ వందనంచేసారు. అనంతరం ఆయన సంస్మరణార్థం పోలీస్‌బ్యాండ్ మోగిన తర్వాత రతన్ టాటాకు సాంప్రదాయ పద్దతిలోనే అంత్య క్రియలు పూర్తిచేసారు.

**పార్సీలకు భిన్నరీతిలో అంత్యక్రియలు**

హిందూ,ముస్లిం తరహాలో కాకుండా పార్సీల అంత్య క్రియలు భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి ప్రసాదించిన బహుమతిగా భావిస్తారు.అందుకే మృతదేహాన్ని కూడా తిరిగి ఇచ్చే సాంప్రదాయం కొనసాగిస్తారు. దహనం, ఖననంచేయడంవల్లప్రకృతి వనరులైనగాలి నీరు అగ్ని కలుషితం అవుతాయని జొరాస్టియన్‌ల విశ్వాసం. అందుకే ప్రత్యేక విధానంలో నిర్వహి స్తారు. ముందు పార్సీ సాంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం పార్థీవదేహాన్ని అంత్యక్రియలకోసం నిర్దేశించిన ప్రత్యేకప్రదేశానికి తెస్తారు. ఆప్రాంతాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆప్రదేశంలో పార్థీవదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్దతిని దోఖ్‌మేనాశీని అని పిలుస్తారు. ప్రకృతినుంచి వచ్చిన దేహం తిరిగిప్రకృతిలోనే ఐక్యం కావాలన్నది వీరి అభి మతం. అయితే రానురాను రాబందుల సంఖ్య తగ్గిపోవడంతో దఖ్మాపద్దతిలో అంత్యక్రియలు కష్టం అవుతున్నాయి. దీనితో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు.

**రతన్ టాటాకు క్యాబినెట్ నివాళి**

దిగ్గజ వ్యాపార వేత్త రతన్ టాటా మృతికి ఎపి క్యాబినెట్ సంతాపం తెలిపింది. రతన్ టాటా దేశానికి చేసిన సేవలను సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రస్తావించారు. విలువలతో కూడిన వ్యాపారంతో రతన్ టాటా ఒక పెద్ద బ్రాండ్‌ను సృష్టించారని ముఖ్యమంత్రి కొనియాడారు. సంపదను సృష్టించడమే కాకుండా ఆ సంపదను సమాజంలో అన్ని వర్గాలకు చేరేలా పద్మభూషన్ రతన్ టాటా ఎంతో కృషి చేశారని అన్నారు. రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికే కాకుండా దేశానికే తీరనిలోటని ముఖ్యమంత్రి వ్యాఖ్యానిం చారు. రతన్‌టాటా మృతికి సంతాపంగా క్యాబినెట్ రెండు నిమిషాలు పాటు మౌనం పాటించి నివాళులు అర్పించింది. రతన్ టాటా చిత్ర పటానికి పూలు వేసి ముఖ్యమంత్రి మంత్రులు నివాళులు అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ ముంబై బయలుదేరి వెళ్లారు.

**రతన్ టాటా భౌతికాయానికి చంద్రబాబు నివాళి**

దిగ్గజ పారిశ్రామికవేత్త పద్మవిభూషణ్ గ్రహీత, టాటా సన్స్ సంస్థ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా భౌతికకాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రిలోకేశ్ నివాళులర్పించారు. ముంబయిలోని ఎన్‌సిపిఎ గ్రౌండ్‌లోని పార్థివదేహం ఎదుట పుష్ప గుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తోపాటు, గ్రూపు సానుభూతి తెలిపారు. రతన్ టాటా లాంటి మహో న్నతమైన వ్యక్తి ఈ లోకాన్ని వీడిపోవడం తీరని లోటన్నారు. ప్రజల సందర్శనార్థం రతన్ టాటా పార్థివ దేహాన్ని ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లో ఉంచారు. ముంబయిలోని వర్లి శ్మశాన వాటికలో అధికారిక లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించారు.

## కమలాహారిస్ ప్రచారానికి విరాళాల వెల్లువ..

### బిలియన్ డాలర్లు వసూలు

**వాషింగ్టన్, అక్టోబరు 10:** వచ్చే నెలలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ అభ్యర్థిగా కమలాహారిస్‌లు బరిలో ఉన్నారు. ఈ క్రమంలో హారిస్‌కు భారీస్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె అభ్యర్థిగా బరిలో నిలిచినప్పటి నుంచి ఆమె ప్రచారానికి 1 బిలియన్ డాలర్ల విరాళాలు అందాయి. ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ బరిలో నిలిచినప్పటినుంచి ఆమె పూర్తిస్థాయి ప్రచారాన్ని మొదలుపెట్టారు.

ఇందులోభాగంగా ఆమె అభ్యర్థిగా పేర్కొన్న రోజున 25 మిలియన్ డాలర్లు అందాయి. దాదాపు ఒక నెలలోనే 500 మిలియన్ డాలర్లు సేకరించారు. ఇక, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గత ఆగస్టులో 130 మిలియన్లు రాగా అదే నెల చివరాఖరున 294 మిలియన్ డాలర్లు సేకరించ గలిగారు. అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి జోబైడెన్ వైదొలిగి ఆయన స్థానంలో కమలాహారిస్ పేరును ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఆమె అభ్యర్థి అవుతారని అన్నప్పటి నుంచి డెమొక్రటిక్ పార్టీ పెద్ద ఎత్తున విరాళాలు అందుతున్నాయి. వచ్చే నెలలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాయి.



గురువారం ముంబయిలో రతన్‌టాటా భౌతిక దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న అమిత్‌షా

# దసరా దందా..

## నిలువుదోపిడి చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్

### ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూళ్లు

### ఒక్కో టిక్కెట్‌కు రూ.500నుంచి రూ.1000ల వరకు అదనం

**ఒంగోలు, ప్రభాతవార్త:** దసరా పండుగ సందర్భంగా ప్రైవేటు ట్రావెల్స్ దందా సాగుతుంది. జిల్లా నుంచి హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, వైజాగ్ తదితర ప్రాంతాల్లో పలువురు ఉద్యోగం, విద్య నిమిత్తం వెళ్లి ఉన్నారు. వారందరూ స్వస్థలాలకు దసరాను పురష్కరించుకుని తిరిగి రావడాన్ని ప్రైవేటు ట్రావెల్స్ క్యాష్ చేసుకుంటుంది. సాధారణ ధరల కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఒక్కో టిక్కెట్‌కు వసూళ్లు చేసుకుంటూ దోపిడికి పాల్పడు తున్నారు. దీంతో దసరా సెలవులకు సొంతూర్లకు వెళ్లాలనుకునే పలువురికి చుక్కలు కనిపిస్తున్నా యనడంలో అతిశయోక్తి లేదు. అటు ఆర్టీసీ, ఇటు రైల్వే టిక్కెట్‌లు ఇప్పటికే ఫుల్ అయిపోవడంతో తప్పనిసరిగా ప్రైవేటు ట్రావెల్స్‌ను వారు అడిగి నంత చెల్లించి ఆశ్రయించాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. రవాణా శాఖ ఆదేశాలను కూడా ఈ ట్రావెల్స్ యాజమాన్యాలు పట్టించుకోకపోవడం గమనార్హం. విజయదశమి పండుగ సందర్భంగా దసరా సెలవులకు సొంతూర్లకు వెళ్లిన వారికి తిప్పలు తప్పడం లేదు. ప్రైవేటు ట్రావెల్ బస్సులు ముక్కుపిండి అదనపు ఛార్జీలు వసూళ్లు చేయడం వారికి తీవ్ర అసౌకర్యం కల్గిస్తుంది. ఈ సందర్భంగా ఆర్టీసీతో పాటు రైల్వేలో కూడా రద్దీ నెలకొంది. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. అడిగేవారు లేకపో వడంతో అడ్డగోలుగా టిక్కెట్ ధరలు అమాంతంగా పెంచేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలుతో పాటు కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్ద లూరు, దర్శి, పొదిలి, కనిగిరి, సంతనూతలపాడు, సింగరాయకొండ, కొండపి, అద్దంకి, చీరాల ప్రాంతాలవారు సుదూర ప్రాంతాలైన బెంగుళూరు, చెన్నై, వైజాగ్, హైదరాబాద్ వంటి ప్రదేశాల్లో ఉద్యోగ రీత్య, బడుల నిమిత్తం, చదువు నిమిత్తం వెళ్లిన వారుఉన్నారు. జిల్లాలోని అన్ని పట్టణాలకు, గ్రామీణ ప్రాంతాలకు దసరా పండుగకు అక్కడి నుంచి తరలి వస్తున్నారు. ఈ పరిణామం ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలకు కాసులు కురిపిస్తుంది. దసరా సెలవులకు వృత్తి రీత్యా దూరప్రాంతాల్లో ఉంటున్న వారంతా సొంతూర్లకు బయలుదేరారు. ఆర్టీసీ రెగ్యులర్ సర్వీసులను సాధారణ ఛార్జీలతో నడుపుతుండగా పండుగ అనంతరం తిరిగి హైదరాబాద్ వెళ్లేందుకు మాత్రం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఛార్జీలతో కొన్ని బస్సులు నడుపుతున్నారు. కానీ ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు అధిక ధరలకు టిక్కెట్లు విక్రయిస్తున్నాయి.

రోజువారి సర్వీసుల టిక్కెట్ల ధరల కంటే రూ.500ల నుంచి వెయ్యి, రూ.1500ల వరకు అదనంగా వసూళ్లు చేస్తున్నారు. ప్రైవేటు బస్సుల్లో అధిక ధరలకు టిక్కెట్లు విక్రయించకూడదన్న నిబంధనలు ఉన్నప్పటికి పండుగ సీజన్లో నాలుగు రాళ్లు వెనుకోసుకోవాలని ప్రైవేటు యాజమాన్యాలు తాపత్రాయపడుతున్నారు. పండుగ సంగతి ఎలా ఉన్నా ట్రావెల్స్ బస్సు టిక్కెట్ల ధరలతో ప్రయాణి కుల జేబులకు మాత్రం చిల్లుతప్పేలా లేదు. ఇప్పటి కైనా రవాణా శాఖ అధికారులు అధిక ఛార్జీలు వసూళ్లు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. అధిక ఛార్జీలకు భయపడి కొన్ని కుటుంబాలు పండుగ అయినప్పటికి ప్రయాణాలు వాయిదా వేసుకోవడం గమనార్హం.

## విడదీయలేని బంధం

>> ప్రధాని మోడీ గాయత్రీ మంత్రి సహా వివిధశ్లోకాలను పఠించారు. బౌద్ధబిక్షువులతోకలిసి ప్రధాని మోడీ ప్రార్థనలుచేసారు. లావోస్ సంస్కృతి, వారసత్వ కట్టడాలు, ప్రాచీనకళల వివరాలతో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను ప్రధాని మోడీ తిలకించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 002099
2nd Prize Rs.7000/- 37879
3rd Prize Rs.3500/-
05638 23673 24231 37326 41366
44034 45648 50246 50479 66563
4th Prize Rs.200/-
0131 1088 4008 4583 4769
6274 6515 8148 8161 9139
5th Prize Rs.100/-
0968 3622 3959 6183 6395
7547 8211 9214 9566 9967
6th Prize Rs.50/-
0073 1629 2906 4759 6503 8632
0161 1649 3007 4768 6633 8643
0234 1762 3184 4792 6854 8734
0293 1920 3365 4812 6993 8737
0342 1924 3587 5102 7119 8901
0498 1964 3615 5347 7124 8975
0505 1969 3663 5411 7126 8979
0595 2123 3694 5426 7357 9115
0643 2340 3999 5449 7389 9176
0755 2375 4047 5553 7437 9525
0885 2428 4156 5580 7571 9555
1071 2431 4247 5699 7660 9841
1181 2655 4251 5744 7863 9866
1194 2662 4356 5890 7977 9876
1488 2814 4485 5978 8147 9894
1542 2831 4690 6082 8191
1545 2897 4713 6392 8319

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 481362
2nd Prize Rs.7000/- 61219
3rd Prize Rs.3500/-
09247 18749 24900 29930 42198
55609 58405 64199 64695 92899
4th Prize Rs.200/-
0623 1523 4869 5458 6137
6564 7770 8463 8596 8648
5th Prize Rs.100/-
0507 0561 1045 1466 3206
3501 5336 7609 8052 8766
6th Prize Rs.50/-
0040 1419 3529 5263 7199 8392
0051 1426 3561 5314 7315 8431
0164 1694 3574 5316 7388 8445
0335 1755 3587 5369 7390 8806
0345 1852 3598 5373 7418 8812
0350 2031 3797 5379 7434 8833
0406 2039 4100 5436 7552 8896
0422 2042 4125 5685 7654 8902
0436 2293 4435 5888 7679 8936
0461 2297 4446 5896 7764 9075
0745 2596 4512 5906 7836 9113
0772 2782 4556 5967 7867 9138
0974 2838 4610 6051 7892 9364
1056 2898 4857 6113 8021 9397
1233 3110 4879 6187 8111 9438
1355 3123 5052 6354 8199
1357 3357 5217 6891 8340

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 389228
2nd Prize Rs.7000/- 01033
3rd Prize Rs.3500/-
15468 15487 29603 40228 47056
89193 89736 90521 92123 94763
4th Prize Rs.200/-
0754 2522 3373 3912 5208
5265 6562 6793 9006 9357
5th Prize Rs.100/-
0257 0759 1295 1523 2324
6889 7444 7526 8254 8831
6th Prize Rs.50/-
0329 1877 3368 5226 6880 8877
0369 2156 3831 5277 6903 8888
0485 2281 4029 5427 6970 8991
0571 2348 4048 5592 7123 9033
0664 2481 4231 5717 7164 9052
0666 2579 4394 5827 7333 9096
0757 2601 4404 5893 7637 9282
0848 2774 4436 5973 8068 9356
1123 2823 4494 6037 8105 9423
1159 2852 4589 6115 8212 9620
1163 2866 4675 6129 8298 9626
1315 2908 4756 6243 8338 9709
1349 2926 4971 6270 8423 9839
1354 3058 5049 6305 8458 9863
1382 3073 5106 6419 8484 9879
1534 3135 5123 6592 8502
1730 3240 5179 6719 8610

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 288567
2nd Prize Rs.7000/- 00097
3rd Prize Rs.3500/-
03237 04572 04688 18014 28347
28656 52061 64812 71058 76351
4th Prize Rs.200/-
1304 1369 1840 2663 4165
4925 4944 5885 6439 9669
5th Prize Rs.100/-
0169 2622 2834 3426 4028
5604 8796 9106 9532 9960
6th Prize Rs.50/-
0006 1551 3765 5052 6947 8448
0134 1626 3856 5161 7027 8458
0174 1663 3894 5272 7041 8662
0342 2189 3984 5423 7094 8729
0350 2263 4164 5435 7241 8741
0488 2575 4171 5631 7503 9093
0500 2740 4183 5646 7555 9123
0744 2758 4307 5694 7600 9125
0770 2961 4377 5729 7638 9226
0794 3049 4434 5881 7654 9308
0798 3110 4442 6079 7691 9395
0848 3253 4525 6114 7720 9516
0939 3261 4662 6453 7908 9626
0945 3277 4716 6543 8151 9766
0975 3328 4746 6633 8227 9832
1142 3419 4862 6655 8300
1377 3470 5010 6698 8329

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 599899
2nd Prize Rs.7000/- 23888
3rd Prize Rs.3500/-
20235 32597 47065 52777 58672
58780 62149 69795 72007 93093
4th Prize Rs.200/-
2962 2992 4214 5233 6668
7044 7286 7336 7822 9511
5th Prize Rs.100/-
0313 0987 1670 2505 2567
5263 6045 7399 8465 9465
6th Prize Rs.50/-
0033 1685 3629 5003 7181 8933
0065 1822 3666 5349 7202 8952
0297 1966 3705 5408 7318 8977
0377 2108 3864 5508 7325 9014
0755 2123 4015 5518 7402 9129
0797 2126 4178 5601 7644 9188
0830 2376 4206 5611 7674 9194
0846 2490 4210 5726 8108 9195
0930 2614 4261 5878 8115 9248
0984 2639 4335 6023 8125 9552
1098 2657 4413 6286 8311 9593
1208 3017 4530 6357 8432 9651
1231 3061 4588 6363 8482 9678
1252 3090 4610 6452 8488 9827
1306 3104 4699 6465 8568 9911
1514 3449 4899 7053 8667
1671 3559 4914 7105 8865

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 167678
2nd Prize Rs.7000/- 83920
3rd Prize Rs.3500/-
01240 10924 21543 37674 53111
53564 56359 64843 65836 76762
4th Prize Rs.200/-
0360 1647 3528 4229 4409
5608 5935 7975 9643 9830
5th Prize Rs.100/-
0157 0638 0898 1546 1590
3016 5918 7295 8980 9143
6th Prize Rs.50/-
0323 1792 3337 4858 6740 8335
0358 1924 3422 4885 6793 8432
0456 2020 3440 4886 7123 8528
0605 2022 3695 4969 7233 8712
0872 2138 3773 4979 7281 8799
0914 2153 3782 5184 7306 8875
0954 2226 3818 5285 7387 8949
0998 2526 3994 5378 7491 9067
1077 2685 4061 5448 7580 9094
1214 2749 4121 5637 7653 9659
1289 2764 4203 5701 7778 9681
1398 2965 4218 5736 7935 9703
1449 2994 4241 5752 8034 9829
1453 3015 4282 5921 8051 9930
1500 3050 4342 5964 8178 9998
1505 3128 4394 6195 8304
1516 3210 4808 6568 8323

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 925716
2nd Prize Rs.7000/- 41237
3rd Prize Rs.3500/-
02013 02884 08916 19741 29345
44793 53036 68303 84647 89781
4th Prize Rs.200/-
0234 1497 2879 3295 5507
6382 6761 7516 7893 9907
5th Prize Rs.100/-
2353 2744 3449 5058 5687
6284 6478 7802 8426 9126
6th Prize Rs.50/-
0000 1461 3042 5065 6558 8371
0047 1600 3131 5254 6612 8392
0217 1744 3194 5524 6938 8443
0221 1800 3341 5562 6977 8940
0224 1995 3521 5726 7030 8942
0269 2009 3611 5766 7156 9033
0435 2014 3861 5781 7206 9138
0520 2070 3937 5786 7303 9160
0796 2127 4012 5841 7498 9496
0905 2430 4121 5882 7518 9545
1007 2539 4156 6082 7529 9667
1181 2657 4165 6110 7538 9745
1210 2738 4373 6158 7635 9757
1222 2740 4486 6246 7702 9870
1384 2902 4673 6327 7755 9990
1386 2944 4885 6422 7793
1394 2990 4959 6445 8121

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 394635
2nd Prize Rs.7000/- 49419
3rd Prize Rs.3500/-
22498 26398 32599 53467 59124
60467 64454 75122 76357 88016
4th Prize Rs.200/-
2761 3073 4455 5228 5251
5307 5378 6018 8059 8277
5th Prize Rs.100/-
0007 1811 2344 2732 3367
5580 7185 8159 9626 9912
6th Prize Rs.50/-
0010 1500 3264 5187 7144 9108
0078 1684 3391 5254 7183 9115
0129 1704 3523 5543 7198 9142
0280 2056 3545 5581 7357 9229
0338 2136 3685 5781 7507 9242
0526 2312 3704 5804 7511 9257
0606 2370 3779 5805 7528 9258
0802 2423 3936 5809 7638 9425
0946 2461 4088 5881 7650 9453
1051 2542 4100 5926 8474 9464
1069 2555 4114 6039 8671 9578
1075 2955 4137 6145 8788 9689
1155 3030 4701 6256 8822 9708
1163 3136 4738 6307 8955 9889
1213 3158 4818 6448 8957 9934
1306 3166 4862 6810 9026
1343 3169 5087 6976 9104

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 772681
2nd Prize Rs.7000/- 26098
3rd Prize Rs.3500/-
08539 17087 18986 28554 29869
31898 48481 53480 72668 88743
4th Prize Rs.200/-
1429 1528 2207 2214 3128
4557 6115 6236 7957 9331
5th Prize Rs.100/-
1241 1283 2242 2323 3854
4537 5155 5391 8672 8726
6th Prize Rs.50/-
0211 1869 3265 5795 6922 8761
0233 1905 3280 5830 7082 8776
0438 1950 3364 5975 7163 8781
0530 1979 3701 6032 7343 8847
0588 2044 3727 6043 7564 8876
0612 2097 3763 6063 7630 8950
0632 2128 3836 6064 7755 9073
0650 2278 3895 6111 7794 9341
0880 2299 4141 6159 8010 9531
0888 2428 4404 6219 8022 9548
1029 2601 4569 6223 8182 9589
1086 2866 4696 6295 8185 9795
1150 3100 4719 6324 8276 9882
1270 3110 5428 6395 8491 9901
1339 3130 5517 6552 8570 9943
1687 3142 5523 6711 8581
1848 3224 5736 6825 8592

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 468343
2nd Prize Rs.7000/- 44456
3rd Prize Rs.3500/-
00031 20401 25757 61067 68965
69809 72934 89219 91532 95681
4th Prize Rs.200/-
1102 1508 2006 2141 2676
5200 7246 9614 9729 9977
5th Prize Rs.100/-
0090 1002 3639 5350 6365
7271 7847 8264 8516 9544
6th Prize Rs.50/-
0133 1307 2535 4573 6444 7823
0153 1313 2803 4598 6499 8001
0154 1377 2921 4756 6632 8028
0315 1408 2990 4996 6684 8093
0352 1412 3253 5016 6768 8159
0388 1498 3332 5048 6911 8398
0393 1535 3444 5247 6996 8515
0479 1547 3612 5307 7052 8728
0519 1626 3676 5334 7080 8801
0641 1642 3704 5547 7187 9131
0877 1705 3761 5689 7278 9207
1020 1718 4227 5755 7361 9225
1032 1742 4301 5768 7581 9440
1161 1822 4365 5993 7615 9840
1271 2191 4400 6108 7641 9979
1275 2420 4440 6200 7647
1306 2511 4528 6403 7742

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 625110
2nd Prize Rs.7000/- 18724
3rd Prize Rs.3500/-
12549 29643 39970 48714 55005
59827 61087 74528 83202 95855
4th Prize Rs.200/-
0789 2011 2188 2331 2753
2754 4992 6430 8947 9250
5th Prize Rs.100/-
1726 1731 1945 2687 4799
4925 5192 5804 8127 9033
6th Prize Rs.50/-
0015 1611 2922 4356 6561 8362
0096 1613 2935 4393 6629 8364
0283 1705 3011 4415 6896 8547
0337 1723 3048 4434 6943 8645
0436 1803 3085 4646 7346 8772
0506 1937 3207 4714 7411 9018
0618 2034 3249 4782 7507 9076
0955 2053 3385 4800 7559 9127
1027 2142 3539 4822 7787 9221
1038 2196 3640 5083 7836 9409
1104 2328 3644 5191 7841 9451
1168 2414 3724 5209 7981 9472
1172 2720 3802 5594 8033 9486
1327 2729 3835 5610 8034 9495
1419 2749 4178 5712 8144 9632
1454 2794 4190 5837 8205
1594 2801 4235 6355 8269

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 513101
2nd Prize Rs.7000/- 73538
3rd Prize Rs.3500/-
17690 26534 35576 59087 65213
72329 77677 86234 91919 97632
4th Prize Rs.200/-
0040 0895 1850 2671 4328
4530 5693 6763 7073 9278
5th Prize Rs.100/-
0337 1012 3585 3638 4477
6069 6462 7888 9194 9839
6th Prize Rs.50/-
0016 1533 3575 5324 7048 8357
0036 1582 3645 5377 7090 8563
0136 1669 3728 5468 7171 8600
0330 1790 3800 5566 7196 8923
0406 1887 3809 5708 7210 8929
0586 1928 3811 5772 7293 9002
0917 2058 3953 5776 7300 9152
1018 2457 4115 5843 7326 9473
1191 2488 4251 5950 7439 9475
1266 2669 4350 6266 7493 9499
1267 2778 4387 6284 7537 9630
1281 2862 4584 6355 7894 9709
1337 2873 4686 6422 7961 9754
1422 2931 4728 6821 8170 9759
1440 3334 4962 6852 8280 9857
1444 3350 5073 6907 8346
1472 3436 5150 7020 8356

## శ్రీమహాలక్ష్మి అలంకరణలో కన్యకాపరమేశ్వరి



### 6 కేజీల బంగారు ఆభరణాలు బిస్కెట్లు , 10 కేజీల వెండి వస్తువులు బిస్కెట్లు, నాలుగు కోట్ల విలువైన భారతీయ కరెన్సీ నోట్లతో అలంకరణ

**విశాఖపట్నం, అక్టోబరు 10 ప్రభాతవార్త:** ఓల్డ్ టౌన్‌లో కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల 147 ఏళ్ళ పురాతన కన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం అమ్మవారిని శ్రీమహాలక్ష్మి రూపంలో అలంకరణ చేసి భక్తులకు దదర్శనం కలిగించినట్లు దేవస్థాన సంఘ అధ్యక్షులు అరిశెట్టి దినకర్, కార్యదర్శి పెనుగొండ కామరాజు తెలిపారు. ఈ సంద ర్భంగా తెల్లవారుజామున అమ్మవారి మూల విరాట్‌కు పాలు, పెరుగు, గంధం, తేనే వంటి 108 రకాల ద్రవ్యములు వివిధ రకాల పండ్ల రూపంలతో ప్రత్యేక అభిషేకం చేసి అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా శ్రీమహాలక్ష్మి రూపంలో అలంకరించి స్వర్ణవస్త్ర సహిత సకలా భరణములు, 108 స్వర్ణపుష్ప ములతో నివేదన గావించారు. ఈసందర్భంగా ఆలయ గర్భగుడిలో సుమారు ఆరుకేజీల స్వర్ణభరణములు, బంగారు చీర, బంగారు కీరీటం, బంగారు బిస్కెట్లు, పది కేజిల వెండి వస్తువులు వెండి బిస్కెట్లుతో పాటు నాలుగు కోట్లు విలువ చేసే భారతీయ కరెన్సీ ఒక రూపాయి, రెండురూపాయలు, ఐదు రూపా యలు, పది రూపాయలు, 20 రూపాయలు, 50 రూపాయలు, వంద రూపాయలు, కరెన్సీ నోట్లుతో చేసిన అలంకరణ చూసి భక్తులు తన్మయత్వంచెందారు. గర్భగుడి మొత్తం ధనా గారంగా మార్చివేసిన వైనం భక్తులను ఆకట్టు కుంది. ఈ సందర్భంగా శరన్నవరాత్రుల ఉత్సవ కమిటి ఛైర్మన్‌లు కడిమిశెట్టి వెంకట రమణ, వెదుళ్ళపల్లి శ్రీనివాసరావు, పూసర్ల సంజీవి మాట్లాడుతూ గత 22ఏళ్ళు నుంచి శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో అమ్మ వారికి మహాలక్ష్మి అవతార రూపంలో కరెన్సీ నోట్లు,బంగారు, వెండి ఆభరణాలతో అలంకరణ చేయడం జరుగుతుందని చెప్పారు.

# ఆ 11మంది ఏపికే

>> చేసింది. తెలంగాణలోనే కొనసాగించాలన్న 11 మంది ఐఎఎస్‌ల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. తెలంగాణలో కొనసాగుతున్న ఐఎఎస్ అధికారులను ఎపి కేడర్‌కు కేటాయించింది. ఈ మేరకు ఆయా ఐఎఎస్ అధికారులు వెంటనే ఎపిలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఐఎఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ వాటి కాపీలను తెలంగాణ, ఎపి చీఫ్ సెక్రటరీలకు కేంద్రం పంపింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఏన్డీఏ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ... తనకు కావాల్సిన వాటిని సాధించుకుంటుంది. ఈ క్రమంలోనే తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ఐఎఎస్ అధికారులను రాష్ట్రానికి పంపించాలని సిఎం నారా చంద్రబాబునాయుడు చేసిన విజ్ఞప్తికి కేంద్రం ఒకే చెప్పింది. ఏపీలో రిపోర్ట్ చేసే జాబితాలో జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, ట్రాన్స్‌కో,జెన్‌కో ఎండీ రొనాల్డ్ రోస్, వాకాటి కరుణ,వాణి ప్రసాద్,ప్రశాంతిలతో పాటు ఐపిఎస్‌లు అయిన అంజనీకుమార్, అభిషేక్ మహంతి, అభిలాష్ బిస్తులు ఉన్నారు. వీరందరూ తమకు తెలంగాణ కేడర్ కావాలని కేంద్రంలోని డీవోపీటీ శాఖకు గతంలో దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా వీరి విజ్ఞప్తిని కేంద్రం తోసిపుచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన తర్వాత ఆమ్రపాలి కేంద్ర సర్వీసు నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించారు. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసిఎల్ ఎండీ, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఎఎస్ అధికారులు ఉన్నప్పటికే ఆమెకే ఐదు కీలక పోస్టులను సిఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను తప్పించి కేవలం జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారు.

## వారం - వర్జ్యం

తేది : 11-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
అష్టమి మ.12.07
ఉత్తరాషాఢ తె.5.24
వర్జ్యం : మ.1.35-3.10
దు.ఉ.8.29-9.16, 2) మ.12.26-1.13
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఎంతో కాలంగా వేధిస్తున్న రుణాల నుండి బయటపడతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**మిథునం:** భూవివాదాలు పరిష్కారమై నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రయాణాలలో నూతనపరిచయాలు పెరుగుతాయి.

**కర్కాటకం :** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. సేవా కార్య క్రమాలలో చురుకగా పాల్గొంటారు.

**సింహం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** నూతన మిత్రులు పరిచయమై, నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**తుల :** సోదరుల నుండి ముఖ్య విష యాలు అందుకొంటారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వృత్తి వ్యాపారా లలో స్వల్పలాభాలు పొందుతారు.

**ధనుస్సు:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. సోదరులతో ఏర్పడిన మాటపట్టింపులు కొంతవరకు తీరుతాయి.

**కుంభం:** రాజకీయ, పారిశ్రామిక, కళారంగాల వారికి విశేషంగా రాణిస్తుంది.

**మీనం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

11-10Pg3exHMNWJQEBPRCKLT.qxd:11-10Pg3exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:38 AM Page 1





పద్మ విభూషణ్

# శ్రీ. రతన్ ఎన్ టాటా

28.12.1937 – 09.10.2024

తన ఎనలేని సహాయ సహకారాలతో కేవలం టాటా గ్రూప్ ను తీర్చిదిద్దటమే కాకుండా మన జాతికి అమూల్యమైన సేవలు అందించిన నిజమైన అసాధారణ నాయకుడు శ్రీ. రతన్ నవల్ టాటా ఇక లేరని బాధాతప్త హృదయాలతో ఆయనకు వీడ్కోలు చెబుతున్నాం.

టాటా గ్రూప్ కోసం, శ్రీ టాటా ఛైర్మన్ కి మించిన బాధ్యతలు చేపట్టి సంస్థ పురోగతిలో కీలకమైన బాధ్యతలు వహించారు. ఆయన ప్రేరణకు ఉదాహరణగా నిలిచారు. శ్రేష్టత, సమగ్రత, వినూత్నతలకు అచంచలమైన నిబద్ధతతో, ఆయన నాయకత్వంలో టాటా గ్రూప్ తన నైతికతకు అనుగుణంగా ఎల్లప్పుడూ ఉంటూనే ప్రపంచవ్యాప్తంగా కూడా విస్తరించింది.

దాతృత్వానికి మరియు సమాజాభివృద్ధికి శ్రీ. టాటా అంకిత భావం లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేసింది. విద్య నుండి ఆరోగ్య సంరక్షణ వరకు, ఆయన చేపట్టిన చొరవలు భావి తరాల వారికి కూడా ప్రయోజనం కలిగించే విధంగా ఎంతో విస్తృతమైన ముద్ర వేశాయి. ప్రతి వ్యక్తిగత చర్యలో శ్రీ. టాటా నిజమైన వినయ విధేయతలే ఈ పని అంతటినీ బలపరుస్తోంది.

పూర్తి టాటా కుటుంబం తరపు నుండి, ఆయన కుటుంబానికి, సన్నిహితులకు మేము మా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాము. ఆయన ఎంతో అభిరుచి తో మార్గదర్శకత్వం వహించిన ఆదర్శాలను కొనసాగించడానికి మేము చేసే కృషి లో ఆయన వారసత్వం మమ్మల్ని ప్రేరేపిస్తూనే ఉంటుంది.

TATA

**టాటా సన్స్ & టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీస్**

# వార్త

కోరికలు తీరటంతో సంతోషం కలుగదు. కొత్త కోరికలు పుడతాయి. కనుక సంతోషం అనేది సంతృప్తిపడటంలో ఉంది గానీ, కోరికల్ని తీర్చుకోవడంలో కాదు.

-ఇ. గిబ్బన్

## దివికేగిన పారిశ్రామిక దిగ్గజం

దేశ పారిశ్రామిక విప్లవానికి నాంది పలికిన ప్రముఖుడు, భారత పారిశ్రామికరంగ పితామహుడు దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా ఇక లేరన్న వార్త అన్నివర్గాలను కలిచివేసింది. అటు రాజకీయరంగాల నుంచి ఇటు వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో అన్నింటా విషాదం అలుముకుంది. తరచూ వైద్యపరీక్షలకు వెళుతున్న ఆయన సహజంగానే ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూనే అనంతలోకాలకు వెళ్లిపోయారు. దేశ పారిశ్రామిక రంగాన్ని దశదిశాల వ్యాపించడంతోపాటు భారత్ బ్రాండ్‌ను ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన దిగ్గజ ప్రముఖుడుగా రతన్ టాటాకు పేరుంది. టాటా సన్స్ బోర్డుకు ఛైర్మన్‌గా వచ్చిననాటినుంచి కూడా పారిశ్రామిక సామ్రాజ్యాన్ని విస్తరించడంలో తనదైన వ్యూహాలు అమలుచేసిన రతన్ టాటా వివాదాలను ఎదుర్కొన్నా, సమస్యలు సవాళ్లు ఎదురయినా మొక్కవోని ధైర్యంతో ముందుకుసాగారు. ఎందరో యువ పారిశ్రామికవేత్తలకు రోల్‌మోడల్, మార్గదర్శకులుగా ఇప్పటికీ ఆయన్నే చెప్పుకుంటారు. టాటాగ్రూప్‌నే కాకుండా దేశ పారిశ్రామికరంగ రూపురేఖలు మార్చేసిన ఘనత రతన్‌టాటాదే. అంతర్గతంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ అంతే ధైర్యంగా టాటా ట్రస్టు తరపున సేవలందిస్తూ వచ్చారు. ఒకనాడు అవమానించిన హుండై పట్ల మానవతావాదం చూపించి భారత్‌కు రప్పించడంలో సాయం చేయడంతోపాటు తానేమీ తగ్గేదిలేదన్నట్లు జాగ్వార్ ల్యాండ్ రోవర్‌లను కొనుగోలుచేసి బ్రిటన్ మార్కెట్‌లో సంచలనం కలిగించారు. ఇప్పటికీ ఈ లగ్జరీ కార్లు దేశ విదేశాల్లో తిరుగుతున్నాయంటే టాటాబ్రాండ్‌కు ఉన్న విలువ అలాంటిది. సామాన్య మధ్యతరగతికి అందుబాటులోకి చిన్నకార్లు తీసుకురావాలన్న తన కలను సాకారం చేసుకున్నారు. లక్షరూపాయలకే కారును తయారుచేసి తానే స్వయంగా నడుపుకుంటూ వచ్చి టాటా నానోను దేశానికి పరిచయం చేసారు. ఇప్పటికీ దేశ వీదుల్లో నానోకార్లు తిరుగుతున్నాయంటే అది రతన్ టాటా దూరదృష్టేనని చెప్పకపత్పదు. వాణిజ్యదృక్పథంతో పాటు వందేళ్ల చరిత్ర కలిగిన టాటా గ్రూప్ ఇప్పుడు మార్కెట్ విలువలు కూడా రూ.34 లక్షలకోట్లుపైమాటే. నిరంతరం ఏదో ఒక వ్యూహరచన. అన్ని విభాగాల్లోను తన వాణిజ్యసామ్రాజ్యాన్ని విస్తరించుకునేందుకే ప్రాధాన్యతనిచ్చారు. ఉద్యోగుల సంక్షేమం, వారి జీవనశైలికి కూడా అంతేప్రాధాన్యతనిచ్చిన టాటా గ్రూప్ పరిశ్రమలు ఉప్పు నుంచి ఐటిరంగం, ఆటోమొబైల్స్,రసాయనాలవరకూ అన్నింటా విస్తరించడం వెనుక రతన్‌టాటా కీలక కృషేనని నిస్సందేహంగా చెప్పవచ్చు.టాటాగ్రూప్‌లో అత్యంత కీలకమైన టాటాట్రస్ట్స్ ఛైర్మన్ పదవి. టాటాసన్స్‌లో 66శాతం శ్రీదోరబ్జి టాటా, రతన్‌టాటా ఇతర ట్రస్ట్‌ల అధీనంలో ఉంటాయి. టాటాగ్రూప్‌మొత్తంగా ఉన్న టాటా సన్స్ వాటాలను 52శాతానికి పెంచడంలో కూడా కీలక కృషిచేసారు. 50వేల కోట్లకుపైగా నష్టాల కడలిలో కొట్టుకుపోతున్న ఎయిర్ ఇండియాను మళ్లీ తానే కొనుగోలు చేసి అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న విమానయాన సంస్థకకు మళ్లీ జీవంపోసారు.స్వాతంత్ర్యం రాకముందునుంచి కూడా తొలి విమాన సంస్థగా ఎయిర్ ఇండియా భారత్‌లో విహరించింది. కాలక్రమేణా ప్రభుత్వ రంగంలోకి వచ్చినప్పటినుంచి నష్టాలనే చవిచూసింది. తాను జీవంపోసిన సంస్థ అంతరించిపోవడం సుతరామూ ఇష్టంలేని రతన్‌టాటా తన హయాంలోనే ఆసంస్థనుకొనుగోలుచేసి ఉన్నతప్రమాణాలతో తీర్చిదిద్దారు. పల్లోంజి కుటుంబ ప్రతినిధులనుంచి గట్టిపోటీ వచ్చినా మెజార్టీ బోర్డు సభ్యు ల ఆమోదంతో ఛైర్మన్ పదవిని చేపట్టారు. తదనంతరం ఆయన తప్పుకుని టాటాగ్రూప్‌కు ఛైర్మన్ ఎమెరిటస్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. టాటా వారసులపై చర్చ లు కొనసాగుతున్న తరుణంలో దేశ పారిశ్రామికరంగానికి దిక్సూచిగా నిలిచిన రతన్‌టాటా వంటిమహనీయులుమళ్లీ రావాలి. కార్పొరేట్ రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో టాటావంటి తలపండిన అనుభవజ్ఞులు దేశ పారిశ్రామిక రంగానికి ఎంతో అవసరం అని నిస్సందేహంగా చెప్పగలం. అటు ఉత్పత్తి, సేవలరంగంలో తనదైన ముద్ర వేసిన రతన్‌టాటా రాజకీయాలవైపు మాత్రం వెళ్లలేదు. అవకాశాలు వెదుక్కొంటూ వచ్చినా కూడా ఆయన సున్నితంగా తిరస్కరించారు. ఎంతో మొక్కవోని ధైర్యంతో కొనసాగిన రతన్ టాటాను ఒకే ఒక్కఅంశం కలిచివేసింది. ముంబయి ఉగ్రదాడులపరంగా తాజ్‌హోటల్‌లో ముష్కరులు చేసిన మారణకాండకు ఆయన కకావికలం అయిపో యారు. అదే ఇప్పటికీ ఆయన్ను అత్యధికంగా బాధించిన అంశంగా చెపుతారు. ఈ దాడితో దేశ ఆర్థికవ్యవస్థ అత లాకుతలం అయింది. బ్యాంకింగ్‌రంగం, ఇనుము ఉక్కు రంగంలో కూడా ఒడిదొడుకులు ఎదురయ్యాయి. అయినా కూడా సడలిపోని ధైర్యంతో రతన్‌టాటా వాటన్నింటినీ పునరుద్ధరించి ప్రగతి పథంలోకి తెచ్చారు. వాణిజ్యదృక్పథంతో పాటు మానవతాదృక్పథం కూడా మెండుగా ఉన్న రతన్‌టాటా వీధి శునకాలపట్ల ఎంతో మమకారం చూపించారు. ముంబయిలో ఉన్న టాటాల పురాతన భవనం బాంబే హౌస్‌ను ఆ శునకాలకోసమే కేటాయించి వాటికి ప్రత్యేక ఏర్పాట్లుచేసి మానవతావాదుల్లో చెరగని ముద్రవేసుకు న్నారు. కరోనా సమయంలో ఉద్యోగాలు కోల్పోతూ కుటుంబాలు రోడ్డున పడుతున్నవేళ తన గ్రూప్ సంస్థల ఉద్యోగులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. దేశ ఆర్థికవృద్ధికి కీలక పాత్రపోషించిన రతన్ టాటాలాంటి దిగ్గజపారిశ్రామికవేత్తలు దేశానికి మరెంతో అవసరం. రతన్‌టాటా భారత దేశ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్రవేసుకుంటారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.



మంచి కార్యం తలపెట్టిన వాడికి దృఢచిత్తం, సింహబలం వాటంతట అవే సమకూరుతాయి.

థామస్ ఫుల్లర్



ఆత్మవిశ్వాసం, స్వయం పోషకత్వం ఉత్తమ స్వభావానికి మూల స్తంభాలు వంటివి.

వినోబా భావే

# ప్రజావాక్కు



### నులిపురుగు తెచ్చిన నోబెల్ పురస్కారం

ఈ సంవత్సరం వైద్యరంగంలో నోబెల్ ప్రైజ్ ఇద్దరు శాస్త్రవేత్తలు,అంబ్రోస్, రువ్‌కున్‌లకు సంయుక్తంగా లభించింది. జన్యువులను నియంత్రించే సూక్ష్మ ఆర్ఎన్ఏని కనుగొనడం ద్వారా వారుచరిత్రను సృష్టించారు. ఈ ఆవిష్కరణ ముమ్ముందు వైద్యరంగంలో ప్రత్యేకించి వ్యాధుల్ని అర్థం చేసుకోవడం, నియంత్రించడం, మెరుగైన చికిత్సలను అందించడంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల ప్రాముఖ్యత కలది.ఇంతవరకూ అసంపూర్ణంగానే కొరుకుడు పడిన జన్యువుల నియంత్రణ విధానం అన్నది ఈ ఆవిష్కరణతో తేటతెల్లం అయింది. శాస్త్రజ్ఞులు ఇరువురూ ఒక మిల్లీమీటరు మాత్రమే పొడవున్న నులిపురుగులో వివిధ రకాల కణాలుండడం చూసి తమ పరిశోధనకు ఎంచుకున్నారు.ఒక్కోరకం కణాలసముదాయం ఏర్పడడంలో సూక్ష్మఆర్ఎన్ఏల పాత్ర ఉన్నట్టు గుర్తించారు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### పెరిగిన వీధికుక్కల దాడులు

ఇటీవల కాలంలో ఎక్కడచూసినా కుక్కలదాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి.గుంపులు,గుంపులుగా ముక్కుపచ్చలారని చిన్నారులపై దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో ఇంటి ముందు ఆడుకుంటున్న మూడేళ్ల బాలికను వీధి కుక్కలు కర్కశంగా పొట్టన పెట్టుకున్నాయి. ఈమధ్యనే చిత్తూరుజిల్లాలో ఒక పిచ్చికుక్క స్వైరవిహారం ధాటికి ఒకే రోజు నలభై మందికిపైగా గాయపడ్డారు.దేశవ్యాప్తంగా కూడా నమోదవుతున్న కేసులను పరిశోధిస్తే చాలా ఆందోళనకరంగాఉంది. ఇప్పటికైనా పాలకులు చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### ఆశకు అంతెక్కడ?

అలగ్జాండర్ ప్రపంచానికంతటికి తాను అధిపతి కావాలనే కోరికతోఒక్కొక్క రాజ్యంపై దండయాత్ర చేస్తూ వెళతాడు. ఎన్నో రాజ్యాలను జయిస్తాడు. చివరికి మనకి మిగిలేది వెంట తీసుకుపోయేది ఏమీ ఉండదని తెలుసుకుంటాడు. ఉన్నదానితో తృప్తి చెందని వారు ఇలా ఇంకా ఎందరో ఉన్నారు.ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్న వారు కూడా. ఎన్నికలలో తామే గెలవాలని రాష్ట్రాలన్నింటిని హస్తగతం చేసుకోవాలని దశాబ్దాలపాటు తామే అధికారంలో ఉండాలని అత్యాశకు పోతున్నారు.

-మిథునం హైదరాబాద్

### అందని వైద్యం

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇప్పటికీ మెరుగైన వైద్యసదుపాయాలు లేకపోవడం వల్ల ప్రజలందరూ కూడా వారికి వచ్చిన వ్యాధులను నయం చేసుకోవడానికి వారి దగ్గర ఉన్న డబ్బులు సరిపోక ఇళ్లు, పొలాలు అన్ని అమ్మేసి వాటితో వచ్చిన డబ్బులతో ప్రైవేట్ హాస్పిటళ్లకు వెళ్తున్నారు. ప్రస్తుత కాలంలో చిన్న పిల్లలకి కూడా బ్లడ్ కేన్సర్, కాలేయ సంబంధిత వ్యాధులు, మెదడులో కణితులు ఇలా ఎన్నోరకాల సమస్యలు రావడం, వాటిని తగ్గించుకోవడం కోసం కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. అందువల్ల ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలపై మోయలేని భారం పడుతోంది. దాతలు అందించే ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారు కొన్ని వేల మంది ఉన్నారు.ఈ సమస్యల పరిష్కారానికి మాత్రం మార్గం చూపడం లేదు.

-కె. కిరణ్, కొండాపూర్, జనగామ

### సంక్షేమ హాస్టళ్లను సంస్కరించాలి

నిరుపేద విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో సంక్షేమహాస్టళ్లు సమస్యలకు నిలయాలుగామారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతిగృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. మరికొన్ని చోట్ల అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల సరిపడా సిబ్బంది లేక పర్యవేక్షణ కొరవడింది. ఏ ఒక్క హాస్టల్లో మెనూ పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### విభజన నష్టాన్ని కేంద్రం భరించాలి

పదిసంవత్సరాల నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా విభజించడమే కాకుండా ఆస్తులు, అప్పుల పంపకంలో విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌కి తీరని అన్యాయం చేసింది. ఏ రాష్ట్రంలో ఉన్న ఆస్తులు ఆ రాష్ట్రానికి అప్పగిస్తూ, అప్పులు మాత్రంజనాభా ప్రాతిపదికన పంచారు.ఇది చాలా అన్యాయం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీసుకు వచ్చిన అప్పులు హైదరాబాద్, తెలంగాణ ప్రాంతానికే ఎక్కువ భాగం ఖర్చు చేశారు. రాష్ట్ర ఆదాయం మాత్రం కోస్తానుంచే ఎక్కువగా వచ్చిందన్నది నిజం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

## బాలికల ప్రగతి గమనంలో అడ్డుగోడలెందుకు?

***బాల్య వివాహాలను అరికట్టి,లింగ సమానత్వం సాధించటం,పోషకాహార లోపాన్ని అరికట్టి, బాలికలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయటం కోసం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఎక్కడ ఏచిన్న సంఘటన జరిగినా, ప్రభుత్వాల తప్పిదంగా చూడటం, రాజకీయ కోణంలో ఆలోచించటం సరైన పద్ధతి కాదు.బాలికల భద్రత ప్రభుత్వాల బాధ్యత. అయితే సమా జంలోని ప్రతి వ్యక్తి బాలికలపట్ల కొనసాగుతున్న అణచివేత, అరాచకాలు,అత్యాచారాలు, హత్యలపట్ల జాగరూకత వహించాలి. బాలికలపై అత్యాచారాలు చేసిన వారిని, హత్యలకు పాల్పడిన వారిని కాలయాపన చేయకుండా కఠినంగా శిక్షించాలి. రాజకీయాలకు అతీతంగా ఆడపిల్లల భద్రత విషయంలో సమష్టి బాధ్యత తీసుకోవాలి.***



సుంకవల్లి సత్తిరాజు

ఎప్పుడైతే బాలికలు నిర్భయంగా విద్యాలయాలకు అడుగుపెట్టి, నిరాటంకంగా విద్యను అభ్యసించి, మానసికంగా పరిణతి చెంది, జ్ఞానమనే సాగరంలో ఓలలాడతారో, భవిష్యత్తును అర్థవంతంగా తీర్చిదిద్దుకునే క్రమంలో అత్యంత శ్రద్ధాసక్తులు ప్రదర్శించి,ఆటపాటలతో అలరించి, మానసికోల్లాసంతో తమ ఎదుగుదలకు నిర్మాణాత్మకమైన పంథాను అనుసరిస్తూ, ముందుకు సాగుతారో ఆనాడే సమాజం నిజమైన పరివర్తన చెందుతుంది. అప్పుడే ప్రపంచం, దేశం నిజమైన ప్రగతికి నిర్వచనంగా మారుతుంది. ఈ సమస్త సృష్టిలో ప్రతి జీవి స్వేచ్ఛగానే మనగలుగుతున్నది. దురదృష్టవశాత్తూ మానవరూపం దాల్చిన జీవుల్లో కొందరికి మాత్రమే స్వేచ్ఛ లభించింది.లింగ భేదం ఆధారంగా దారుణమైన వ్యత్యాసాలు చూపిస్తూ, సరిహద్దు రేఖలు నిర్ణయించి, ఆడవారిని అన్ని విషయాల్లో ఆమడ దూరం పెడుతూ, వివక్షతకు గురి చేయటం, హింసించటం అనాగరికం, అభ్యంతరకరం. ఈ ఆధునిక కాలంలో కూడా ఈ సామాజిక రుగ్మత కొనసాగుతుండటం అత్యంత దుర్మార్గం. లింగవివక్షత ఆధునిక ప్రపంచానికి శాపం. లింగ వివక్షతకు అంతం లేదా? కాలక్రమంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. ఆడపిల్లలను చులకనగా చూసే భావం నశిస్తున్నది. మహిళలు ఉన్నతంగా ఎదగాలంటే వారి బాల్యదశలో విద్యాభ్యాసం సక్రమంగా కొనసాగాలి. బాలికలు భవిష్యత్తులో రాణించాలంటే అందుకు పాఠశాల విద్య పునాదిలా నిలుస్తుంది. అయితే కొన్నిదేశాల్లో ఇంకా బాలికలకు విద్యావకాశాలను దూరం చేస్తున్నారు. బాల్యదశలోనే వివాహాలు చేస్తూ కుటుంబ బాధ్యతలను అప్పగిస్తున్నారు. మోయలేని బరువు బాధ్యతలను చిన్నతనంలోనే బలవంతంగా మోస్తూ, పురుషాధిపత్యాన్ని అధిగమించలేక,నిస్సహాయులై,అనారోగ్యవంతులై బాల్యంలోనే వృద్ధాప్యాన్ని చవిచూస్తున్న బాలికల దైన్యస్థితిని అధ్యయనంచేసి, కూలంకషంగా విశ్లేషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలకు చరమగీతం పాడాలి. అంతర్జాతీయ సమాజం చిత్తశుద్ధితో కూడిన బలమైన ఆచరణాత్మకమైన ప్రణాళికలను రూపొందించి, అమలుచేయాలి. 'బాలిక' అనే పదానికి నిర్వచనం ఒక్కో చోట ఒక్కో విధంగా ఉంది. కొన్ని దేశాల్లో 12సంవత్సరాల లోపుగల ఆడపిల్లలను బాలికలుగా పిలుస్తున్నారు. కొన్ని చోట్ల 14 సంవత్సరాల వయస్సును, మరికొన్ని చోట్ల 18సంవత్సరాల లోపుగల ఆడవారిని బాలికలుగా నిర్వచిస్తున్నారు. యుక్తవయసులోపుగల ఆడపిల్లలను బాలికలుగా పిలవటం సహేతుకం. ఈ ప్రపంచంలో 50.28 శాతం మగవారు, 49.72 శాతం ఆడవారు ఉన్నారు. ప్రతి 115మందికి 100 మంది స్త్రీలున్నారు. 2024వ సంవత్సరంలో వెలువడిన ఒక సర్వేలో జననాల లింగ నిష్పత్తి ప్రతి 100 మంది బాలికలకు 107 బాలురుగా అంచనా వేశారు. ప్రపంచంలో 10-14 సంవత్సరాల వయస్సుగల బాలురు 353 కోట్ల మంది కాగా, 331 కోట్ల మంది బాలికలున్నారని అంచనా. 15-19 సంవత్సరాల వయస్సుగల వారిలో 335 మంది మగవారిగా, 315 మంది ఆడవారిగా కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశంలో సుమారు 74కోట్లమంది మగ జనాభాఉంటే, సుమారు 70 కోట్ల మంది ఆడ జనాభా ఉందని 2024 సర్వే నివేదిక తేటతెల్లం చేసింది. జనాభాలో ఏర్పడిన ఈ లింగ అసమానత్వం భవిష్యత్తులో తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయి. అర్జెంటీనాలో లింగ వివక్షతకు తావు లేకుండా వివాహ పరిమితిని 21 సంవత్సరాలుగా నిర్ణయించి సమానత్వం పాటించటం జరిగింది. బ్రెజిల్‌లో స్త్రీ, పురుషుల వివాహ వయస్సు 18సంవత్సరాలు. కెనడాలో ఈ




పరిమితి 19సంవత్సరాలుండగా, చైనాలో ఆడపిల్లలకు 20, మగపిల్లలకు 22 సంవత్సరాలు వివాహ వయోపరిమితిగా నిర్ణయించారు. ఇరాన్, ఇరాక్, అఫ్ఘాన్, ఫ్రాన్స్‌లలో తక్కువ వయస్సులో ఆడపిల్లల వివాహం చేస్తున్నారు. భారత ప్రభుత్వం మహిళల వివాహ వయసును 18 నుండి 21 సంవత్సరాలకు పెంచాలని కేంద్ర క్యాబినెట్ 2021లో నిర్ణయించింది. హిమాచల్‌ప్రదేశ్‌లో మహిళల వివాహవయసును 21 సంవత్సరాలకు పెంచారు. భారతదేశంలో ప్రతి 1000 మంది మగవారికి 985 మంది స్త్రీలున్నారని మరికొన్ని నివేదికలు తెలియజేస్తున్నాయి.వివిధసర్వేలు విభిన్నమైన గణాంకాలతో అస్పష్టమైన సమాచారమందిస్తున్నాయి. ఈ అంచనాల ఆధారంగా స్త్రీ జనాభా భవిష్యత్తులో కూడా పెరుగుతుందని భావించలేము. దేశంలో జనగణన జరిగితే కచ్చితమైన సమాచారం లభిస్తుంది. హత్యలు, భ్రూణ హత్యలు, అత్యాచారాలు వంటి సంఘటనల కారణంగా వర్తమాన సమాజంలో స్త్రీ భద్రత కరువైనది. బాలికలపై ప్రతి విషయంలోను అనేక కట్టుబాట్లు, నిర్బంధాలు కొనసాగుతున్నాయి.బాలికల భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో ఆడపిల్లల జనాభా గణనీయంగా తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిణామాలు గనుక ఏర్పడితే ఊహాతీతమైన సంఘటనలు చోటుచేసుకునే అవకాశముంది. బాలికల హక్కుల పట్ల, మహిళ భద్రత పట్ల దూరదృష్టితో ఆలోచించిన వారెంతో మంది ఉన్నారు. బాలికల హక్కులకోసం, మహిళల ఆత్మగౌరవంకోసం పోరాడిన మాజీ అమెరికా అధ్యక్షుడుఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్ సతీమణి అన్నా ఎలానార్ రూజ్‌వెల్ట్ జ్ఞాపకార్థం ఆమె జన్మదినమైన అక్టోబర్ 11వ తేదీని "అంతర్జాతీయ బాలికా దినోత్సవం" గా ఐక్య రాజ్యసమితి ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో "ప్లాన్ ఇంటర్నేషనల్" స్వచ్ఛంద సంస్థకు చెందిన కెనడాలోని ప్రతినిధుల పట్టుదలతో ఐక్యరాజ్య సమితి ఒక తీర్మానం ద్వారా అంతర్జాతీయ బాలికా దినోత్సవానికి నాంది పలికింది. 14 సంవత్సరాల లోపుగల బాలికలను విద్యకు దూరంచేసి, పనుల్లో పెట్టటం, బాల్యవివాహాలు చేయటం, లైంగిక హింస, అత్యాచారాలకు పాల్పడటం వంటి సంఘటనలు ప్రపంచంలోని అనేక దేశాల్లో విశృంఖలంగా కొనసాగుతున్నాయి. ఈ అరాచకాలకు అంతం పలకటమే అంతర్జాతీయ బాలికా దినోత్సవ ధ్యేయం. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటం వలన సమాజంలో మహిళలు గౌరవంగా జీవిస్తారు. భావితరాల బాలికలకు భద్రమైన జీవితం లభిస్తుంది. బాల్యవివాహాల వలన అనేక సమస్యలు ఏర్పడతాయి. భారతదేశంలో గతంలో కంటే వరకట్న సమస్య చాలా వరకు తగ్గుముఖంపట్టింది. బాలికా విద్య పెరగటమే దీనికి కారణం. ఆర్థిక స్వాతంత్ర్యం పెరగటం వలన పురుషులపై ఆధారపడే పరిస్థితులు తగ్గిపోతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితులు అన్ని చోట్లా లేవు. యునిసెఫ్ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సుమారు 122 మిలియన్లమంది బాలికలు పాఠశాల విద్యకు నోచుకోలేదు.అఫ్ఘానిస్థాన్, సిరియా, సోమాలియా, యెమన్‌లాంటి దేశాల్లో బాలికలు తీవ్రంగా అణచివేయబడుతున్నారు. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు బాలికల విద్యపట్ల,మహిళల ఉద్యోగాలపట్ల కఠినమైన ఆంక్షలు విధించారు. అఫ్ఘాన్‌లో బాలికల అక్షరాస్యత 15 శాతం కంటే తక్కువగా ఉంది.భారతదేశంలో బాలికల విద్య కోసం కేంద్రప్రభు త్వం బేటీ "బచావో, బేటీ పడావో కార్యక్రమాల ద్వారా బాలికావిద్యను ప్రోత్సహిస్తూ, బాలికల సంరక్షణకోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నది.బాల్య వివాహాలను అరికట్టి,లింగ సమానత్వం సాధించటం,పోషకాహార లోపాన్ని అరికట్టి, బాలికలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయటం కోసం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఎక్కడ ఏచిన్న సంఘటన జరిగినా, ప్రభుత్వాల తప్పిదంగా చూడటం, రాజకీయ కోణంలో ఆలోచించటం సరైన పద్ధతి కాదు.బాలికల భద్రత ప్రభుత్వాల బాధ్యత. అయితే సమాజంలోని ప్రతి వ్యక్తి బాలికలపట్ల కొనసాగుతున్న అణచివేత, అరాచకాలు,అత్యాచారాలు, హత్యలపట్ల జాగరూకత వహించాలి. బాలికలపై అత్యాచారాలు చేసిన వారిని, హత్యలకు పాల్పడిన వారిని కాలయాపన చేయకుండా కఠినంగా శిక్షించాలి. రాజకీయాలకు అతీతంగా ఆడపిల్లల భద్రత విషయంలో సమష్టి బాధ్యత తీసుకోవాలి. గత ప్రభుత్వాలు,ప్రస్తుత ప్రభుత్వాలు బాలికల కోసం,బాలికల విద్య కోసం,భద్రత కోసం ఎన్నోప్రణాళికలు రూపొందించి అమలుచేసాయి.ఎన్ని ప్రణాళికలు రూపొందించినా, ఆడపిల్లల విషయంలో సమాజంలో మార్పురాకపోతే ఎలాంటి ప్రయోజనం ఉండదు. ●

## ఆహార కల్తీ ఆందోళనలో ప్రజలు

డాక్టర్ కృష్ణ కుమార్ వేపకొమ్మ

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదంలో కల్తీపై అనుమానాలు ప్రజల్లో చర్చలకు దారితీసాయి. భక్తులకు అందించే ప్రసాదంలో హానికరమైన లేదా నకిలీ పదార్థాలు ఉండే అవకాశమున్నందున ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన భారతదేశంలో ఆహార కల్తీ సమస్యను మరింత స్పష్టంగా వెలుగులోకి తీసుకొచ్చింది. ఆహార కల్తీ ఒక ప్రముఖ సామాజిక ఆరోగ్య సమస్యగా మారింది. దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా 57 శాతం మందిని చేరుకుంది. న్యూఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో ఆహార భద్రతపై ఈ ధోరణి విస్తరించడంతో ప్రజలకు అనేక ప్రమాదాలు ఏర్పడుతున్నాయి.ఇటీవల న్యూఢిల్లీలో దాదాపు 15 టన్నుల కల్తీ భారతీయ మసాలా దినుసులనుస్వాధీనం చేసుకున్నారు. కుళ్లిన ఆకులు,చెడిపోయిన బియ్యం, యాంఢ్లు, మిల్లెట్లు, మిరపకాయలు 'నకిలీ మసాలా' తయారీలో ఉపయోగించినట్లు తేలింది. హైదరాబాద్‌లో కల్తీ ఆహార పదార్థాలు విక్రయాలు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. టీ, కాఫీ, పంచదార, పాలు, తేనె, సుగంధ ద్రవ్యాలు, నూనెలు, ఐస్‌క్రీములు, ఆహార ధాన్యాలతో సహా కల్తీ నిత్యావసర వస్తువులు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయని అధికారులు తెలిపారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాల ప్రకారం 2022లో భారతదేశంలోని 19 ప్రధాన నగరాల్లో ఆహార కల్తీకి సంబంధించి 291కేసులు నమోదయ్యాయి. భారతదేశంలో 20శాతం పైగా ఆహారం కల్తీ లేదా నాణ్యత లేని దానిగా గుర్తించబడింది. పాలు, పంచదార, టీ,కాఫీ, తేనె, నూనె వంటి నిత్యావసర వస్తువులు కూడా కల్తీకి గురవుతున్నాయి. పాఠశాలల్లో కల్తీ ఆహారం తినడం వల్ల పిల్లలకు తీవ్రమైన ఆరోగ్యసమస్యలు ఏర్పడుతున్నాయి. అలాగే పండ్లు, కూరగాయలు, చికెన్, వీటిలో కూడా హానికరమైన రసాయనాలు లభించినట్లు నిర్ధారించబడింది. పాట్నా, చెన్నై వంటి నగరాలలో ఆహారంలో సీసం వంటి ప్రమాదకరమైన పదార్థాలు అధికంగా ఉండడం పట్ల అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఆహార కల్తీ ప్రధాన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. ఇది తేలికైన ఆరోగ్య సమస్యల నుండి తీవ్రమైన అనారోగ్యాల వరకు విస్తృతంగాఉంటుంది. 2023లో ఫుడ్స్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక పరిశోధన ప్రకారం కల్తీచేసిన ఆహారాన్ని తినేవ్యక్తుల్లో అతిసారం,హృదయ సంబంధవ్యాధులు, అలెర్జీ ప్రతిచర్యలు,వికారం, మధుమేహం వంటి అనారోగ్యాలు తరచుగా కనిపిస్తున్నాయి. తిరుపతి ప్రసాదంలో కల్తీ సమస్య ప్రస్తుతం ఆహారభద్రతపై 'మేల్కొలుపు కాల్'గా మారింది. ఆహార పదార్థాల కల్తీని అరికట్టేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదు. ఆహార కల్తీని నిరోధించడానికి సరైన సహకారం అవసరం, దీనికి ప్రభుత్వం, ఆహార పరిశ్రమ ప్రమేయం అవసరం. ప్రభుత్వాలు, ఆహారపరిశ్రమల వ్యాపారాలు కల్తీని అరికట్టేందుకు కఠినమైన నియమాలను అమలు చేయాలి. ఉత్పత్తి విధానాలు, కచ్చితమైన లేబులింగ్, నాణ్యత నియంత్రణలు కల్తీని తగ్గిస్తాయి. కఠినమైన ఆహార భద్రతా చట్టాలు సాంకేతిక అవగాహన, పెట్టుబడులు, ఆధునిక పరీక్షా పద్ధతులు కల్తీని త్వరగా గుర్తించడంలో సహాయపడతాయి. ఈరోజున ఎ1 సహకారంతో కల్తీకి సంబంధించి మరిన్ని మానవ పరిశోధనలు సమగ్ర పరిష్కారాలను అందించగలవు. ●

## పునరుత్పాదక రంగ ఉపాధి కల్పనలో భారత్ భేష్

డి.జె మోహన రావు

అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ (ఐఆర్ఇఎన్ఎ) అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) సంయుక్తంగా విడుదల చేసిన నివేదిక 2024 విడుదల చేసింది. ఇది పునరుత్పాదక ఇంధన విస్తరణ, పారిశ్రామిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, లేబర్ మార్కెట్ కార్యక్రమాలకు సంబంధించిన ఉద్యోగాల సృష్టిని ప్రభావితం చేసే ప్రభుత్వ, ప్రైవేట్ రంగ విధానాలను నివేదిక అంచనా వేస్తుంది. ఇది పునరుత్పాదక ఇంధన రంగంలో ఉపాధి ధోరణుల సమగ్ర అవలోకనాన్ని అందిస్తుంది. ఈ నివేదిక ప్రకారం పునరుత్పాదక శక్తిరంగంలో 2023లో కల్పించబడ్డ ఉద్యోగాలు 1.67 కోట్లుగా నమోదయ్యాయి. అంతకు ముందు యేడాది ఇవి 1.37కోట్లుగా ఉన్నాయి. ఇది 18శాతం వార్షిక పెరుగుదలకు సమానం. అయితే ప్రపంచవ్యాప్తంగా ఒకే తీరునలేదు. ప్రపంచ సౌర, పవన సామర్థ్యంలో మూడింట రెండువంతులు చైనాలోనే ఉద్యోగాలు కల్పించబడ్డాయి. 70.4 లక్షల పునరుత్పాదకశక్తి ఉద్యోగాలతో చైనా అగ్రగామిగా ఉంది. ఇది ప్రపంచ మొత్తంలో 46శాతానికి సమానం. తరువాత స్థానంలో 18లక్షల ఉద్యోగాలతో యూరోపియన్ యూనియన్, 15.6 లక్షలతో బ్రెజిల్ ఉంది. యునైటెడ్ స్టేట్స్, ఇండియాలు ఒక్కొక్కటి దాదాపు పది లక్షల ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న సోలార్ ఫొటోవోల్టాయిక్స్ రంగం నుండి బలమైన ప్రేరణ కొనసాగింది. ఇది ప్రపంచవ్యాప్తంగా 72 లక్షల ఉద్యోగాలకు మద్దతు ఇచ్చింది. వీటిలో 46 లక్షలు చైనాలోనే ఉన్నాయి. ద్రవ జీవఇంధనాలు రెండవ అతిపెద్ద ఉద్యోగాలను కల్పిస్తున్నాయి.తరువాల జలవిద్యుత్, పవన రంగాలలో ఉన్నాయి. జీవ ఇంధనాల ర్యాంకుల్లో బ్రెజిల్ అగ్రస్థానంలో ఉంది. ఈ రంగంలో ప్రపంచంలోని 28 లక్షల ఉద్యోగాలలో మూడవ వంతు వాటాను కలిగి ఉంది. విపరీతమైన ఉత్పత్తి ఇండోనేషియాను రెండవస్థానంలో ఉంచింది. ఇది ప్రపంచ జీవ ఇంధనాల ఉద్యోగాలలో నాలుగింట ఒక వంతుకుసమానం. బ్రెజిల్, చైనా, భారతదేశం, పాకిస్థాన్, వియత్నాం పరిశ్రమలలో అతిపెద్ద యజమానులుగా ఉన్నాయి. పవనరంగంలో చైనా, ఐరోపాలు ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. టర్బైన్ తయారీ,ఇన్‌స్టాలేషన్‌లలో అగ్రగామిగా ఈ దేశాలు ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 15 లక్షల ఉద్యోగాలకు వరుసగా 52 శాతం, 21 శాతం సహకారం అందించాయి. అపారమైన వనరులు ఉన్నప్పటికీ ఆఫ్రికా ప్రపంచ పునరుత్పాదక పెట్టుబడిలో కొద్దిపాటి వాటాను మాత్రమే పొందుతోంది. ఇది 2023లో మొత్తం 3.24 లక్షల పునరుత్పాదక ఉద్యోగాలను మాత్రమే కల్పించాయి. 2030 నాటికి పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాలంటే ప్రపంచం వేగవంతంగా చర్యలు తీసుకోవాలి. 2023లో ఈ రంగంలో మనదేశం మొత్తం10.2లక్షల ఉద్యోగాలను కల్పించింది. దేశంలో పునరుత్పాదక రంగంలో ఉద్యోగాల కల్పనలో జల విద్యుత్ రంగం దాదాపు 4,53,000ఉద్యోగాలను కల్పించి



అగ్రగామిగా ఉంది. ప్రపంచ మొత్తంలో 20శాతం వాటాను కలిగి ఉంది. చైనా తర్వాత రెండవది. భారతదేశంలోని సోలార్ పి.వి రంగం ఆన్‌గ్రిడ్,ఆఫ్‌గ్రిడ్ సిస్టమ్‌లలో దాదాపు 3,18,600 మంది ఉద్యోగులను కలిగి ఉంది. భారతదేశం 2023లో 9.7 గిగావాట్ సౌర పివి సామర్థ్యాన్ని జోడించింది. కొత్త ఇన్‌స్టాలేషన్‌లు సంచిత సామర్థ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఐదవ స్థానంలో నిలిచింది. ఇది సంవత్సరం చివరి నాటికి 72.7 గిగా వాట్సుకి చేరుకుంది. భారతదేశం కార్యాచరణ మాడ్యూల్ తయారీ సామర్థ్యం 2023లో 46 గిగావాట్స్‌గా ఉంది. 2024లో 58 గిగావాట్స్‌కి పెరుగుతుందని అంచనా వేయబడింది. అదే విధంగా వోల్టాయిక్ సెల్ తయారీ సామర్థ్యం 2023లో 26గిగావాట్స్‌గా ఉంది. 2024లో 32 గిగావాట్స్‌కి చేరుతుందని అంచనా వేయబడింది. దీనితో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా చైనా తర్వాత రెండవ అతిపెద్ద పివి తయారీదారులుగా అవతరించింది. 2023లో గ్రిడ్ కనెక్ట్ చేయబడిన సోలార్ పివిలో 2లక్షల 38వేల ఉద్యోగాలను కలిగి ఉందని అంచనా వేసింది. ఇది 2022 నుండి 18 శాతం పెరుగుదల. ఆఫ్‌గ్రిడ్ సోలార్ సెక్టార్‌లో దాదాపు 80వేల మంది పనిచేశారు. భారతదేశం 2023లో 44.7గిగా వాట్స్ సంచిత పవన విద్యుత్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా నాల్గవ స్థానంలో ఉంది. 2023లో దేశం 2.8గిగా వాట్స్ పవన సామర్థ్యాన్ని జోడించింది. ఇది ఐదు సంవత్సరాల మందవృద్ధి తర్వాత గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. భారతీయ పవన రంగం 2023లో సుమారు 52,200 మందికి ఉపాధిని కల్పించింది. దాదాపు 40శాతం కార్యకలాపాల నిర్వహణలో, 35 శాతం సంస్థాపనంలో ఉంది. 2023లో భారతదేశంలోని పునరుత్పాదక ఇంధన రంగంలో 10.2లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.ఇందులో హైడ్రోపవర్, సోలార్ ఫోటోవోల్టాయిక్‌లు అత్యధిక వ్యక్తులకు ఉపాధిని కల్పించాయి. దానికి అదనంగా, పవనశక్తి 52000 ఉద్యోగాలను సృష్టించింది. లిక్విడ్ బయోఫ్యూయల్స్ 35వేల, సాలిడ్ బయోమాస్ 58వేల ఉద్యోగాలను అందించాయి. సోలార్ హీటింగ్, కూలింగ్ సెక్టార్‌లో 17వేల మందికి ఉపాధి లభించింది. బయోగ్యాస్ 85వేల ఉద్యోగాలను సృష్టించింది. పునరుత్పాదక వనరుల నుండి వార్షిక విద్యుత్ ఉత్పత్తి పునరుత్పాదక శక్తికోసం భారతదేశం అంకితభావం ఇటీవలి సంవత్సరాలలో వార్షిక విద్యుత్ ఉత్పత్తి ధోరణులలో స్పష్టంగా కనిపిస్తుంది.భారతదేశం అనేక రకాల కార్యక్రమాలద్వారా స్థిరమైన ఇంధన భవిష్యత్తును వేగవంతంచేస్తోంది. ముఖ్యకార్యక్రమాలలో నేషనల్ గ్రీన్‌హైడ్రోజన్ మిషన్, పి.యం కుసుమ్, పియం సూర్యఘర్ పథకాలు ఉన్నాయి. ఈప్రయత్నాలు పునరుత్పాదక శక్తిని స్వీకరించడమే కాకుండా గణనీయమైన ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టిస్తాయి.ప్రపంచ పునరుత్పాదక శక్తి రంగంలో శ్రామికశక్తి 2022లో 1.37 కోట్ల నుండి 1.62 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదలకు భారతదేశం గణనీయమైన సహకారం అందించింది. భారతదేశంలో పునరుత్పాదక శక్తి వృద్ధి చెందుతూనే ఉంది.ఇది ఆర్థికవ్యవస్థను పెంచడమే కాకుండా లక్షలమందికి స్థిరమైన జీవనోపాధిని కూడా సృష్టిస్తోంది.హరిత భవిష్యత్తును రూపొందించడంలో ఈ రంగం కీలకపాత్ర పోషిస్తుంది. ఇంధన స్వాతంత్ర్యం, పర్యావరణ స్థిరత్వంవైపు భారతదేశం ప్రయాణానికి మద్దతుఇస్తుంది. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఉపాధి కోసం కొత్త మార్గాలను తెరుస్తుంది. ●

11-10Pg5exHMNWJQERL.qxd:11-10Pg5exHMNWJQERL.qxd 1/1/02 7:35 AM Page 1





# దుర్గాదేవిగా అమ్మవారు

**తిరుపతి,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** లింగ సముద్రం మండలం మొగలిచెర్లలోని దత్తాత్రేయ మందిరంలో కొలువుదీరిన దుర్గామాత అమ్మ వారి విగ్రహాన్ని గురువారం దుర్గాదేవిగా అలంకరించారు. నవరాత్రుల్లో ఎనిమిదవరోజు గురువారం ఉదయం అమ్మవారి ప్రతిమను దుర్గాదేవిగా విశేషాభరణాలతో అలంకరణ చేశారు. దత్తాత్రేయమందిరం అర్చకులు ఉదయం నుండి సాయంత్రంవరకు ప్రత్యేక పూజలు, నివేదనలు చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ దంపతులు అమ్మవారికి ప్రత్యేకంగా ప్రసాద వితరణ చేసి భక్తులకు పంచిపెట్టారు.



# దేశానికి తీరని లోటు

## రతన్ టాటా మరణంపై పవన్ కళ్యాణ్

**విజయవాడ అక్టోబరు 10 ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా మరణంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం ప్రకటించారు. రతన్ టాటా సేవలను కొనియాడుతూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఆయన మరణం దేశానికి తీరనిలోటు అన్నారు. ప్రముఖ పారిశ్రామికవత్తే టాటా సన్స్ గ్రూప్ గౌరవ చైర్మన్ పద్మ భూషణ్ రతన్ టాటా మరణం భారతదేశానికి తీరనిలోటు. భారత పారిశ్రామిరంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆయన ఎంతో ఆదర్శంగా నిలిచారు. ఆయన నేతృత్వంలో ఉప్పు మొదలుకొని విమానాయానరంగం వరకు భారతదేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజాన్ని విస్తరించారు. ఆయన హయాంలో టాటా అంటే భారతేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారు. కేవలం పారిశ్రామికవేత్తగానే కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేలు అనిర్వచనీయం . ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం తెలియజేస్తూ టాటా గ్రూప్ సంస్థల కుటుంబసభ్యులకు ఆయన అభిమానులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నాను. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది. ప్రతీ తరానికి ఆదర్శప్రాయంగా నిలిచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేస్తున్నాను అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి పండుగకు

## 14 వందలకు పైగా రైళ్లు



ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడుతున్న రైల్వే స్టేషన్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 10 ప్రభాతవార్త** ప్రస్తుత దసరా, దీపావళి, చాట్ పండుగలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య య రైల్వే సుమారు 1,400 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే అందుబాటులో ఉన్న వనరులను సమీకరించడం ద్వారా రైలు ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి క్రమం తప్పకుండా సెలవు, పండుగ సీజన్‌లో ముఖ్యమైన సందర్భాలలో ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. తాజాగా దసరా, దీపావళి, చాట్ పండుగల సీజన్ దృష్ట్యా అక్టోబర్, నవంబర్ మాసాలలో, తెలుగు రాష్ట్రాల నుంచి అధికంగా డిమాండ్ ఉండటంతో ఉత్తర భారతరాష్ట్రాలైన బీహార్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి తూర్పు రాష్ట్రాలకు కూడా ప్రయాణించడానికి అధిక డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే పండుగలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు రద్దీని తగ్గించేందుకు వివిధ గమ్యస్థానాల మధ్య 1400కుపైగా ప్రత్యేక రైలు సర్వీసులను ప్రకటించింది. అక్టోబర్ ఒకటి నుంచి నవంబర్ ఆఖరు వరకు ఆయా నిర్ణీత తేదీల్లో నడుపబడుతున్నాయి. ప్రజల్లో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి రాబోయే రజుల్లో మరిన్ని ప్రత్యేక రైలు సర్వీసులను ప్రకటించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వర్గాలు వెల్లడించాయి. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బుకింగ్ కౌంటర్లను కూడా ఏర్పాటు చేస్తోంది. ఈ రైలు సేవలు దక్షిణ మధ్య రైల్వేలోని ప్రధాన స్టేషన్ల నుంచి తిరుపతి, నిజాముద్దీన్, విశాఖపట్నం, సాంత్రగచ్చి, గోరక్‌పూర్, అగర్తల, రక్సాల్, నాగర్‌సోల్, దానాపూర్, శ్రీకాకుళం, నాగ్‌పూర్, మాల్దాటౌన్, పాట్నా, షాలిమార్, షిర్డీ, సోలాపూర్, పూణే, ముంబై, జైపూర్ మొదలైన ప్రముఖ మార్గాలలో నడపబడుతున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లలో అన్ని వర్గాల ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి రీజర్వ్ బోగీలను అన్ రిజర్వ్ బోగీలను మిశ్రమకూర్పుతో ఏర్పాటు చేయబడ్డాయి. దక్షిణ మధ్య రైల్వే రిజర్వ్ జనరల్ బోగీలలో ప్రయాణించాలనుకునేవారి కోసం జనరల్ కౌంటర్ల వద్ద క్యూలో నిలబడకుండా తమ టికెట్లను మొబైల్ యాప్‌లో యూటిఎస్ ద్వారా కొనుగోలుచేసుకొనే అవకాశం ఏర్పాటు చేయబడినదిగా సూచించింది. భారతీయ రైల్వేలు దక్షిణ మధ్య రైల్వే అధికార పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, తిరుపతి స్టేషన్లతో సహా మొత్తం రైల్వే వ్యవస్థలో 150కిపైగా రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం నవరాత్రి స్పెషల్ థాలీ పేరుతో ప్రత్యేక భోజన సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణికులు ఈ రుచికరమైన నవరాత్రి స్పెషల్ థాలిని రైల్వే ఐఆర్‌సిటిసి మొబైల్ యాప్ రైల్వే అధికారిక వెబ్‌సైట్స్ ద్వారా ఆన్ లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చును. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, పిసిసిఎం పద్మలు మాట్లాడుతూ.. తమ రైల్వే జోన్ అందించిన అదనపు ప్రయాణ సౌకర్యాన్ని రైలు వినియోగదారులు ఉపయోగించుకోవాలని, వారి ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో రోలింగ్ స్టాక్, ట్రాక్ సామర్థ్యం తదితర వనరుల లభ్యత మేరకు మరిన్ని ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టేందుకు జోన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు. రైల్వే ప్రయాణికులకు అనుకూలమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించే ప్రయత్నంలో భాగంగా డిమాండ్ అధికంగా ఉన్న రైలు మార్గాలను క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ నిరంతర పర్యవేక్షణ ద్వారా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రైళ్లను సమర్థవంతంగా నడుపుతున్నామన్నారు.

# విజయవాడలో వరదలపై వైఎస్సార్సీ చేసిన రిలే దీక్షపై స్పందించిన మంత్రి నారాయణ

**సచివాలయం,అక్టోబర్ 10,ప్రభాతవార్త :** విజయవాడ వరదలపై వైసీపీ రాజకీయం చేస్తుంది.ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.దివిసీమ తర్వాత అంత తీవ్రస్థాయిలో బుడమేరుకు వరదలు వచ్చాయి.గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల వరదలు వచ్చాయి. కాలువలను పట్టించుకోక పోవడం, నిధులు కేటాయించకపోవడంతో బుడమేరు మూడు చోట్ల గండ్లు పడ్డాయి. ముఖ్యమంత్రి బస్సులోనే 10రోజులు ఉండి సహాయక చర్యలు పర్యవేక్షించారు. చండీఘర్ నుంచి విమానాల్లో బోట్లు తెప్పించారు. 7వేల మంది మున్సిపల్ కార్మికులు విజయవాడ వరదల్లో సహాయక చర్యల్లో పాల్గొన్నారు.ఎక్కడా అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.వైసీపీ నాయకులు దీక్షలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరనానరు.సిఎం చంద్రబాబు నాయుడు బుడమేరు వరదల్లో మోకాలి లోతు నీళ్లల్లో తిరిగారు.ప్రభుత్వాన్ని ప్రజలు మెచ్చుకోవడం ఓర్వలేక జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడు.వైసీపీ నాయకులు ఇలాగే చేస్తే వచ్చే ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాదు.వరద ఖర్చులకు సంబంధించిన అన్ని లెక ్కలు క్లియర్‌గా ఇచ్చామన్నారు.ఇంకా లెక్కలు కావాలంటే ఆర్‌టిఐ లో అప్లై చేస్తే మరింత వివరంగా ఇస్తామన్నారు.

# 'మహారథోత్సవాన్ని' విజయవంతం చేద్దాం

## - రథచక్రాల వద్దకు భక్తులను రానీయొద్దు
## - టిటిడి ఇఒ,అదనపు ఇఒ

**తిరుమల,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవారికి అత్యంత వైభవమైన వార్షిక బ్రహ్మోత్సవాలలో మరోప్రధానమైన మహారథోత్సవం టిటిడి,పోలీసు,టిటిడి విజిలెన్స్,ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆదేశించారు. శుక్రవారం ఉదయం 7గంటలకు రథోత్సవం జరగనుండటంతో తీసుకోవాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై గురువారం సాయంత్రం తిరుమలలోని బ్రహ్మోత్సవసెల్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ,అదనపు ఇఒ మాట్లాడుతూ రథోత్సవానికి విశేషసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశంవుందని, దీనిని దృష్టిలో వుంచుకుని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రద్దీకి తగ్గట్లు పటిష్టంగా ఏర్పాటుచేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, రథచక్రాలవద్దకు భక్తులు రానీయకుండా గట్టి భద్రత చేపట్టాలని అదికారులకు సూచనలుచేశారు. రథం తిరిగే క్రమంలో ఇంజనీరింగ్ అధికారులు అందుబాటులో వుండాలన్నారు. మాఢవీధుల్లో రథంకోసం వేసిన ఇసుకను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.



# భారతదేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది

## కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి

**కావలి,(నెల్లూరు) అక్టోబరు 10 ప్రభాతవార్త** ప్రపంచం మెచ్చిన వ్యాపారదిగ్గజం రతన్ టాటా లాంటి ఒక గొప్ప వ్యక్తిని మన దేశం కోల్పోయిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన గురువారం మాట్లాడారు. ఎన్నటికీ చెరగని తన ఇంటి పేరును మాత్రం ఈ దేశానికి వదిలేసి ఆయన తనువు చాలించారన్నారు. లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్రాన్ని విస్తరించి కొన్ని లక్షల కోట్ల మంది జీవితాలలో వెలుగులు నింపారన్నారు.

# రతన్ టాటా గొప్ప మానవతా వాది..

## - డిటిఎఫ్ రాష్ట్ర నాయకుడు గోట్ల చంద్రశేఖర్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 10 ప్రభాతవార్త** దేశంలోనే అత ంయత ప్రజాదరణ కలిగిన గొప్ప పారిశ్రామిక వేత్త, మహామనిషి రతన్ టాటా గొప్ప మానవతా వాది అని డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు గోట్ల చంద్రశేఖర్, రామన్న, ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, శంకర్, ఈరన్న, జగదీష్‌లు కొనియాడారు. భారతదేశం గర్వించదగ్గ వ్యాపార దిగ్గజం రతన్‌టాటా మృతి పట్ల వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. వ్యాపారంలో సైతం మానవత్వ కోణం చూసిన మానవతా వాది, మహామణిషి రతన్ టాటా అని అన్నారు. సుసంపన్న కుటుంబంలో పుట్టినప్పటికీ, అత్యంత సామాన్యుడిగా సామాన్య ప్రజలు నెరవేర్చేదిశగానే ఆయన ఎప్పుడు ఆలోచించడం రతన్ టాటాకే సాధ్యమైందని చెబుతూ అందుకు నిదర్శనం మధ్య తరగతి ప్రజలకు లక్ష రూపాయలకే టాటా నానోకారును అందుబాటులోకి త ఎచ్చి సగటు మిషి ఆశలను సైతం తీర్చారన్నారు. ఒకానొకదశలో కంపెనీ నష్టాల్లో ఉండి మూసివేయాలని సూచనలు వచ్చినప్పటికీ కంపెనీ మూసేస్తే వేలాది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని అది తనకు ఇష్టంలేదని నష్టాల్లో ఉన్నప్పుడు కూడా ఆత్మ విశ్వాసంతో కంపెనీని ముందుకు తీసుకెళ్లాలని వ్యక్తి రతన్ టాటా అన్నారు. ఇప్పటికే భారతదేశంలోనే అత్యున్నత పురస్కారాలను కూడా అందుకున్న రతన్ టాటా భారతరత్న బిరుదుకు అక్షరాలా అర్హుడన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్‌కు రూ.3.50 లక్షల విరాళం

## సిఎం చంద్రబాబుకు అందజేసిన మంత్రి సవిత


**విజయవాడ అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సాయం నిమిత్తం పెనుకొండ నియోజకవర్గ దాతలు అందజేసిన రూ.3.50 లక్షలను సీఎంఆర్‌ఎఫ్‌కు రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత అందజేశారు. ఈ మేరకు గురువారం మంత్రి మండలి సమావేశం అనంతరం సీఎం చంద్రబాబుకు మంత్రి చెక్ లను అందజేశారు.

# వరద బాధితులకు న్యాయం జరిగే వరకు మా దీక్ష ఆగదు: వైఎస్సార్సీ

**విజయవాడ అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాధితులకు తక్షణమే నష్ట పరిహారం ఇవ్వాలని వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా విజయవాడలో జరిగినదీక్షలో వైఎస్సార్సీపి నాయకులు దేవినేని అవినాష్ మల్లాది విష్ణు వెల్లంపల్లి శ్రీనివాస్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. వీరంతా మాట్లాడుతూ వరద బాధితులకు అన్ని విధాలుగా తోడుగా ఉండడానికి నిరాహారా దీక్షలు చేస్తున్నామన్నారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## యోగముద్రలో 'బద్రీనారాయణుడు'



**తిరుమల,అక్టోబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల్లో గురువారం ఉదయం చల్లటి వాతావరణంలో, చిరు జల్లులు కురుస్తుండగా యోగముద్రలో బద్రీనారాయణుడుగా మలయప్ప స్వామి భక్తులను కటాక్షించాడు. ఏడు కొండలపై కన్నులపండువగా జరుగుతున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు గురువారం ఉదయం మలయప్పస్వామిసూర్య ప్రభామధ్యస్థుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్ని చేస్తూ దర్శనమిచ్చాడు. సప్తఅశ్వవాహనంతో రూపొందించిన సూర్యప్రభవాహనంపై శ్రీమలయప్పస్వామి రావడంతో భక్తులు గోవిందనామస్మరణలతో పులకించారు. సూర్యుడు సకలరోగ నివారకుడు. ఆరోగ్యకారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత, ఔషధీపతిఅయిన చంద్రుడుకూడా సూర్యతేజంవల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ వున్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ. సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారయణుడే. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అర్చకులు పాల్గొన్నారు.

# ముగింపునకు మూడునామాలస్వామి బ్రహ్మోత్సవాలు రేపే 'చక్రస్నానమహోత్సవం'



**తిరుమల,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామివారికి జరుగుతున్న తొమ్మిదిరోజుల వార్షిక బ్రహ్మోత్సవ వైభవం శనివారం ఉదయంతో ముగింపుకు చేరుకుంటుంది. బ్రహ్మోత్స వాల్లో చివరి వాహనంగా అశ్వవాహనంకాగా, చివరి ఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయం పుష్కరిణిలో జరుగుతుంది. శనిరం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. యజ్ఞాంతంలో ఆచరింపబడే అవభృథస్నానమే చక్రస్నానమహోత్సవం. తొమ్మిదిరోజులు ఒక యజ్ఞంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు శ్రీమలయప్పస్వామివారికి ఉభయదేవేరులకు తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు,పెరుగు, నెయ్యి,తేనె కొబ్బరిజలం ఇత్యాది పవిత్రసుగంధద్రవ్యాలతో ఈ అభిషేకం చేస్తారు. శనివారం వేంకటేశ్వరస్వామికి ఎంతో ప్రీతికరమైన రోజు కావడం,అదేరోజు ముగింపుగా చక్రస్నాన పుణ్యస్నానాలాచరించేందుకు భక్తులు భారీగా తిరుమలలో ఉన్నారు. శనివారం రోజంతా పవిత్రస్నానాలాచరించవచ్చని టిటిడి అర్చకులు తెలిపారు. చక్రస్నానమహోత్సవం పుష్కరిణి వద్ద భద్రత ఏర్పాట్లు, భక్తుల నియంత్రణపై గురువారం సాయంత్రం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు పరిశీలించారు.

# చంద్రప్రభపై శేషాచలాధీశుడు



**తిరుమల,అక్టోబర్ 10 ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండలవాడికి వైభవంగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు గురువారం రాత్రి చంద్రప్రభవాహనంపై శేషాచలదీశుడు దర్శనమిచ్చాడు. శ్రీవారికి సూర్యచంద్రులు రెండునేత్రాలు. ఉదయం సూర్యప్రభలో ఊరేగిన శ్రీనివాసుడు రాత్రి నిశాకరుడైన చంద్రప్రభతో కూడిన వాహనంపై విహరించాడు. చంద్రుడు భగవంతుని మారురూపమే. చల్లనిదేవరప్రభతో శ్రీవేంకటేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చాడు. చంద్రప్రభవాహనంపై మలయప్పస్వామిని చూడగానే భక్తమానసంభోధులు ఉప్పొంగుతాయి. భక్తనేత్రోత్సవాలు వికసిస్తాయి.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా మలయప్ప ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం



**తిరుమల,అక్టోబర్ 10ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగంలో అత్యంత రమణీ యంగా, భక్తితో జరుగుతున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మో త్సవాలలో ఏడవరోజు గురువారం మధ్యాహ్నం మలయప్పస్వామి ఉత్స వర్లకు విశేష అభిషేకాదులు నిర్వ హించారు. మధ్యాహ్నం2గంటల నుండి 4గంటలవరకు కల్యాణోత్సవ మండ పంలో శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామివారికి విశేష స్నపనతిరు మంజనం జరిగింది. వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలతో ఈ స్నపనతిరుమంజనం నిర్వహించారు.నీరు,చందనం, కొబ్బరిజలం, పాలు, పెరుగు, తేనె, సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. ధూపదీపకర్పూర హారతులిచ్చారు. ఈ మండపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక బూటకమేనా? ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కాకాని




**నెల్లూరు రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త** ఎన్నికల ముందు ఉచిత ఇసుక అందిస్తామని హామీ ఇచ్చి, అసలు ఇసుకే లభ్యం కాకుండా చేయడం అన్యాయమని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక లభ్యం కాకపోవడంతో వినియోగదారులు, భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారన్న అన్నారు. గురువారం నెల్లూరు నగరం, కరెంట్ ఆఫీసర్ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికులకు సంఘీభావం తెలియజేస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో పేరుకే ఉచిత ఇసుక తప్ప, రేట్లు గతంలో కన్న మూడింతలు పెరిగాయని తెలిపారు. ప్రభుత్వ రేషన్ బియ్యం కెజీ రూ.1 కే అందుతున్నా, నెల్లూరు జిల్లాలో ఇసుక మాత్రం కేజీ రూ. 2 రూపాయిలు పలుకుతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇసుక దోపిడి అంటూ చంద్రబాబు విష ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక హామీని విశ్వసించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండిపడడంతో పాటు, ఇసుక రేటు మూడు రేట్లు పెరగడంతో తెలుగు తమ్ముళ్ల దోపిడి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇసుక డ్రెడ్జింగ్ విధానమంటూ, పెన్నా నదిలో ఇసుక కొల్లగొట్టడంతో, మేకపాటి గౌతమ్ రెడ్డి సంగం బ్యారేజికు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి అని తెలిపారు. ఇసుక బుకింగ్ చేసుకున్న తెలుగుదేశం నాయకులు బ్లాక్‌లో అమ్ముకుంటూ,

వినియోగదారుల నడ్డి విరుస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంఘీభావంగా చేపట్టిన ఉచిత ఇసుక నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులకు పాల్గొన్నారు.

# విడిది మండపాల నిర్మాణాలకు మోక్షమెప్పుడో?

## నాలుగు నెలలు అయినా పట్టించుకోని పాలకులు!

**శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున గతంలో తాము చేపట్టిన ధార్మిక,భక్తుల సౌకర్యార్థం చేపట్టిన పనులు నాలుగు నెలలు గడచినా ఆవగింజంత కూడా కదల్లేదని మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివమెత్తారు. గురువారం ఆయన కైలాసగిరుల్లో నిర్మించటానికి పునాదుల,పిల్లర్లు వేసిన నిర్మాణాలకు రాజకీయ గ్రహణం పట్టిందన్నారు.భక్తుల సౌకర్యాల కల్పనకు దూర దృష్టితో చూడాలి తప్ప రాజకీయంగా కాదన్నారు. తాము భక్తుల కోసం చేపట్టిన విడిది గృహాలు, మండపాలు, ఆలయాలను అభివృద్దిని కాంక్షించే తెలుగుదేశం నాయకుడు పరిశీలించి పూర్తి చేయాలని అంజూరు తారక శ్రీనివాసులుకోరారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన కైలాసగిరి పర్వత పంక్తుల్లో ఏడాదిలో రెండు సార్లు గిరి ప్రదిక్షణ నెలలో ఒక సారి పౌర్ణమి రోజు రాత్రి గిరి ప్రదక్షిణ జరుగుతుందన్నారు.ఈ నేపద్యంలో ఆధ్మాత్మిక చింతనతోనూ,టూరిజం అభివృద్ది కి తాము అధికారంలో ఉన్నపుడు 9 చోట్ల విడిది మండపాలతో పాటు పనస కోనలో పురాతన కాలం,పురాణ కాలం నాటి ఆలయ జీర్ణోద్ధారణను చేపట్టామన్నారు. మండపాల్లో స్వామి అమ్మవార్ల విడిదితో పాటు భక్తుల్లో పవిత్రతా భావాన్ని పెంపొందించుటకు చేపట్టిన మండపాలను పూర్తి చేయాలని కోరారు. ఇక్కడ దేవుని విడిదికి షామియానాలు వేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

NOTICE
BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -I: ANDHRA PRADESH: TRIVENI COMPLEX, 3rd FLOOR, ABIDS, HYDERABAD

O.A. No. 272 OF 2024

Between:
KARNATAKA BANK Ltd.,
6-3-1090/B/3, GI to G 4, Ground Floor
Munawar Chambers, Rajabhavan Road.
Samajiguda, Hyderabad.
...APPLICANT

AND
M/s. SUYATI IMPEX PRIVATE LIMITED AND OTHERS
...DEFENDANTS

To
Sri, DHAVALA MADHUSUDHANA RAO
S/o. Mr. Dhavala Rama Somayajulu,
aged about 58 years Occ: Business,
R/o. H.No.36-99-37/15, Kancharapalem,
Vishakhapatname-530 008,
Andhra Pradesh

Take notice that the Applicant herein filed the above suit for recovery of money of Rs. Rs.13,05,50,014-91ps against all of you and the said case stands posted on 04-11-2024 for your appearance.
Hence you are hereby directed to appear in person or through an Advocate before the above mentioned Hon'ble Tribunal on 04-11-2024 at 10-30 A.M. without fail. otherwise the matter will be decided against you as per law.

(BY ORDER THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL)
N.RAMA RAO, Advocate,
"Umamaheswara Nilayam" Flat No.104.
Gayatri Towers, H.No.2-2-1109/1/3,
Sharada Nagar Bagh Amberpet.
Hyderabad-500 013
COUNSEL FORAPPLICANT

నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
NFL A Navratna Company
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం, #3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నెం.040-29701389, మొబైల్: 7842287168

టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)
హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ల యొక్క నియామకం కొరకు

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL) అత్యంత ముఖ్యమైన CPSU, దిగువ పేర్కొన్న రేక్ పాయింట్స్ వద్ద 2 సంవత్సరాల కాలానికి NFL ఎరువుల రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ నియామకం ఉద్దేశిస్తోంది. ఒక్కొక్క రేక్ పాయింట్ కొరకు టెండర్ వివరాలు చూడవచ్చును మరియు వెబ్‌సైట్: www.nationalfertilizers.com మరియు URL: https://gem.gov.in/ నుండి డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్‌లు | చివరి తేది |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | కృష్ణా కెనాల్, గుడివాడ | 30.10.2024 |
| | ద్వారపూడి | 01.11.2024 |

ఇ-టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. టెండర్‌కు సవరణ / చేర్పు ఏవైనా పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రదర్శింపబడతాయి.
జోనల్ మేనేజర్

# క్రీడామైదానానికి సొంతంగా రూ.60 లక్షలు ఇచ్చిన పవన్


క్రీడామైదానానికి రిజిస్ట్రేషన్ పత్రాలను నిర్వాహకులకు అందిస్తున్న పవన్ కల్యాణ్

**విజయవాడ అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లాలోని మైసూరవారిపల్లి పాఠశాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సొంత నిధులతో క్రీడా మైదానాన్ని అందు బాటులోకి తీసుకొచ్చారు. ఇటీవల మైసూరవారిపల్లి గ్రామసభకు వెళ్లినప్పుడు అక్కడి పాఠశాలకు ఆటస్థనం లేదన్న విషయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. దసరాలోపు ఏర్పాటుచేస్తానని ఇచ్చిన మాట మేరకు తన సొంత ట్రస్టు నుంచి రూ. 60 లక్షలతో ఎకరం స్థలాన్ని కొనుగోలు చేసి గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను బుధవారం రాత్రి మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాన్ మాట్లాడుతూ రాజీకీయాల్లోకి రావడానికి ముందే ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంలో పవన్ కల్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్‌లెన్సు పేరిట ట్రస్టు మొదలుపెట్టాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీదర్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాజంపేట సబ్ కలెక్టర్ నిదియా దేవి, మైసూరవారిపల్లి సర్పంచి కారుమంచి సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

# కోనలో విజయలక్ష్మీ దేవిగా అమ్మవారు

**పెంచలకోన (నెల్లూరు),అక్టోబరు10ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టమహిషి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఎనిమదవ రోజైన గురువారం దుర్గాష్టమి సందర్భంగా ఆదిలక్ష్మీ అమ్మవారికి విజయలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి వస్త్ర సమర్పణ,పుష్పాలంకరణ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అమ్మవారికి పాలు,పెరుగు, తేనే.నెయ్యి,పంచదాలతో పాటు, పలు రకాలైన పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం), నిర్వహించారు. తదుపరి అమ్మవారికి విజయ లక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ నిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.

# నవరాత్రుల పూజలతో సందడిగా అమ్మవారి ఆలయాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 10 ప్రభాతవార్త** 'దుర్గాష్టమి. శనివారం. సాధారణంగానే దుర్గాష్టమి రోజు ఆలయాలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. గురువారం దుర్గాష్టమి రావటంతో శ్రీకాళహస్తీశ్వ రాలయంతో పాటు అనుబంధ ఆలయాలు శక్తి ఆలయాలు కిట కిట లాడాయి. ముఖ్యంగా మహిళా భక్తులు విశేషంగా హాజరై అమ్మవార్లకు మొక్కులు తీర్చుకొనుటకు ఆలయాలు కిట కిట లాడాయి. అమ్మవారికి నిర్వహించే అభిషేకాల్లో మహిళ భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా దేవస్థానం కనకాచలంపై వెలసిన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. కనకాచలంను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ తన సిబ్బందిని పరుగులు తీయించారు.ఈ ఏడాది భక్తుల సౌకర్యార్థం చక్కగా షెడ్డులను ఏర్పాటు చేసారు. అంతేకాక కొండపై వెలసిన దేవేరి దుర్గమ్మను దర్శించుకోలేని వారి కోసం కొండ దిగువ భాగాన కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. మహిళా భక్తులకు మొక్కులు తీర్చుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్ల నిర్వహించారు. ఎప్పటి కప్పుడు శుభ్రం చేయటానికి సదు పాయాలు కల్పించారు. ఇక్కడ మహిళా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం దశలవారి అభివృద్ధిని చేపట్టారు. ఒక నాడు కేవలం చిన్న గుడికి పరిమితమైన కనకాచలం నేడు దర్శనీయ స్థానాల్లో ఒకటిగా విరాలజిల్లుతుంది. ధార్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో దేవస్థానం తో పాటు అనుబంధ దేవాలయాలు చాలా ఉన్నాయి అన్ని చోట్ల దసరా పూజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవస్థా నంకు అనుబంధంగా ముత్యాలమ్మ, ఏడుగంగ మ్మలు నిలుచస్థలం, కొత్తపేటలోని శీతలాంబ ఆలయం, శీతలాంబ ఆలయం ఏర్పాట్లు నిర్వహించారు.

# పుంగనూరు మార్పునకు జనసేన శ్రీకారం

## వేణుగోపాల్‌రెడ్డిని కలిసిన టిడ్కో చైర్మెన్ అజయ్, జనసేన అధ్యక్షుడు పసుపులేటి



**పుంగనూరు అక్టోబరు 10 ప్రభాతవార్త** రాష్ట్రంలోనే కీలక నియోజక వర్గమైన పుంగనూరులో రాజకీయ సామాజిక రంగాలలో మార్పులు తీసుకు వచ్చేందుకు జనసేన అధినాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాన్ అభీష్టం మేరకు కార్యాచరణ రంగం సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు నిదర్శనంగా రాష్ట్ర టిడ్కో చైర్మెన్ వేములపాటి అజయ్‌కుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ గురువారం స్థానిక సంఘసంస్కర్త ఎన్.వేణుగోపాల్‌రెడ్డిని పుంగన వారు చదళ్లలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సంఘసంస్కర్తగా పేదల పక్షాననిలబడి వారి విద్యా వైద్య ఆరోగ్య ఆర్థిక సామాజిక అవసరాల కోసం ఒకటిన్నర దశాబ్దాంగా కృషి చేస్తున్న వేణుగోపాల్‌రెడ్డితో దాదాపు వారు మూడు గంటలకు పైగా పలు విషయాలపై చర్చించారు. ఈసందర్భంగా గ్రామంలో వేణుగోపాల్‌రెడ్డి పునర్‌నిర్మించిన శ్రీసప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరీదేవి ఆల యాన్ని సందర్శించారు. నవరాత్రి ఉత్సవాలలో ఉదయం జరిగిన శ్రీరాజరాజేశ్వరి మాత సేవలో పాల్గొన్నారు. వేదపండితులు వారిరువురిని ఆశీర్వదించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో అజయ్‌కుమార్ మాట్లాడుతూ సమాజానికి రాజకీయానికి ప్రజలకు రాష్ట్రానికి ఇప్పుడు వేణుగోపాల్‌రెడ్డి లాంటి సేవకుల అవ సరం ఎంతైనా ఉందన్నారు. అమ్మవారి దయవల్ల పుంగనూరు ప్రజలు త్వరలో సంతోషకరమైన వార్త వింటారని ఆయన చెప్పారు. పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇప్పుడు రాజకీయాలకు వారి అవసరం ఉందని జాయ్ ఆఫ్ గివింగ్ తెలిసిన వారికి సముచిత స్థానం కల్పించాలని తమ అధినాయకుడి అభీష్టమన్నారు. ప్రజల కోసం ప్రజల నేతగా ఎదిగే వారే నేటి రాజకీయాలకు అవసరమని ప్రజాధనం కొల్లగొట్టే వారి కాలయం పోయిందని ఆ రాజకీయాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. ఇప్పుడు జనసేనకు వేణుగోపాల్‌రెడ్డి లాంటి మాణిక్యం అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా వారి రువురిని జిల్లాజనసేన కార్యదర్శి పగడాల రమణలను ఎన్విఆర్‌ట్రస్టు ఆద్వర్యంలో వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి శివకుమార్‌రెడ్డిలు సబ్యులు సన్మానించారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తిచేయాలి : కలెక్టర్ విజయకృష్ణన్

**అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త** ఎస్ సి ఎస్ టి అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మోనటరింగు కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పెండింగు కేసులపై సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. కమిట ఈసమావేశంలో చర్చించిన అంశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ సి ఎస్ టి అట్రాసిటీ కేసులలో బాదితులకు నష్టపరిహారం పెండింగు బిల్లు చెల్లింపునకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్ ప ఇఎం దీపిక మాట్లాడుతూ కమిటీ సభ్యులు తెలియజేసిన విషయాలపై చర్యలు తీసుకుంటామని పౌర హక్కులు దినోత్సవాలకు కమిటీ సభ్యులకు సమాచారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో ముందుగా జిల్లా సాంఘిక సంక్షేమ , సాధికారత అధికారి కె రాజేశ్వరి జిల్లాలో పెండింగుకేసులు విరాలను తెలియజేసారు. గత సమావేశంలో చర్చించిన సమస్యలపై తీసుకున్న చర్యలను కేసులువారీగా తెలియజేశారు. విచారణలో 85కేసులు పిటి కేసులు 293 పెండింగు కలదన్నారు. కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు మాట్లాడుతూ కేసులపై తీసుకున్న చర్యలు రిపోర్టులను కమిటీ సభయలకు ముందుగా అందించాలని కోరారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వసతి గృహాలలో మౌళిక సదుపాయాలు కొరత తీవ్రంగా ఉందని ఎలక్ట్రికల్ షాక్ మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రహరీ గోడలు మరుగుదొడ్లు లేకపోవడం మూలంగా విద్యార్థినలు యిబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇతర సభ్యులు మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ కేసులకు అవసరమైన కులదృవపత్రాలను మంజూరు చేయాలన్నారు. కేసుల విషయమై పోలీసు స్టేషనుకు వెళ్లినప్పుడు కమిటీ సభ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాన్నారు. కళాశాలలో డ్రగ్ వినియోగం పెరుగుతుందని దానివలన విద్యార్థుల భవిష్యత్తు పాడవడమేకాకుండా ఆడపిల్లలు బడిమానివేసే పరిస్థితులు నెలకొంటున్నాయని వాటిపై పోలీసు వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

సమావేశంలో జాయంటు కలెక్టరు ఎం జాహ్నవి జిల్లా ఎస్ పి ఎం దీపిక, జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి రెవిన్యూ డివిజనల్ అధికార్లు వి వి రమణ, షేక్ ఆయిషా, డిఎస్‌పిలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమణమూర్తి డిఐపిఆర్ఒ కె ఇంద్రావతి, కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు, కె అప్పారావు, జి మరియమ్మ కె వెంకటరమణ, బి అప్పారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నాలుగు నెలల్లో వ్యవస్థలు నిర్వీర్యం :మాజీ సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ప్రణాళికలో అన్ని అంశాలను చిత్తశుద్ధితో అమలు చేసి,ప్రజల మధ్యకు తమ హాయంలోని ప్రభుత్వం మాత్రమే చేయగలిగిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.చంద్రబాబు మాదిరిగా అసత్యాలు తాము చెప్పలేదని, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులకు మించి సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని ప్రజలను పక్కద్రోవ పట్టించలేదన్నారు.అవాస్తవాలు చెప్పి ఉంటే మళ్ళీ అధికారం మనదేన్నారు.మన సీట్లు ఎక్కువ రాకపోవచ్చును,కానీ విడివిడిగా చూసుకుంటే కూటమి పక్షాలతో సమంగా ప్రజలు మనకు అండగా నిలిచారన్నారు.రెపల్లె నియోజకవర్గ కార్యకర్తలు.,నాయకులతో ఆయన పార్టీ పరిస్థితులపై మాట్లాడారు. ప్రజలకు ఈ నాలుగు నెలల్లోనే కూటమి ప్రభుత్వం భ్రమలో నిలిపిందన్నారు.ప్రచార,ఆర్భాటం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు.నాయకులకు వ్యక్తిగత భద్రతపై చంద్రబాబు,ఆయన అనుచర మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలు ఆశ్చర్యం వేస్తున్నాయన్నారు.తనకు మద్దతుగా నిలిచారనే కక్షతో ఎందరో పార్టీ నాయకులు,మాజీ ఎంపీలు,ప్రస్తుత ప్రజా ప్రతినిధులపై తప్పుడు కేసులు బనాయించారన్నారు.ఈ నాలుగు నెలల్లో రాష్ట్రంలో అధికార పార్టీ నేతల కక్ష సాధింపు చర్యలతో శాంతిభద్రతలకు భంగం కలిగిందన్నారు.రెపల్లె నియోజకవర్గంలో అనుకొని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి.అయితే ప్రజలు మనతో ఉన్నారు.పార్టీ అత్యంత బాధ్యతాయుతంగా కొందరు నాయకులకు ఎంతో చేసింది.పార్టీ నిర్ణయాలను గౌరవించలేని వారు వెళ్ళిపోయారు.పార్టీలో ఉండి ద్రోహం చేసే కన్నా వెళ్ళి పోవచ్చునన్నారు.అయిదేళ్ళ కాలంలో తలెత్తుకుని తిరిగాం.,మంచి పాలన ఇచ్చాం,పార్టీలకు అతీతంగా అందరికి లబ్ది అందించామన్నారు.పనులు చేసాం కాబట్టే ధైర్యంగా పలు కార్యక్రమాల నేపథ్యంలో ఇంటింటికి వెళ్ళాం.మేనిఫెస్టో అనేది చెత్తబుట్టలో వేసేది కాదనే విషయాన్ని తెలియజేసామన్నారు.ఎన్నికల ప్రణాళిక పవిత్ర గ్రంధమని మన పార్టీ మాత్రమే చెప్పింది..వెలుగు తరువాత చీకటి తప్పదు,ఆ తరువాత వెలుగు రాక తప్పదు.చంద్రబాబు మాటల్లో డొల్లతనం ప్రజలు గురిస్తున్నారన్నారు.ఎవ్వరికి భయపడకండి,మీతో నేనుంటాను,తనపై పార్టీ పెట్టిన దగ్గర నుంచి తప్పుడు కేసులు పెట్టడం,ఇబ్బందులు పెట్టడం వాళ్ళకు అలవాటై పోయింది.నేను దేనికి భయపడను,మీతోనే ఉంటానన్నారు.మన ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తోందన్నారు.దేవుడిని కుడా రాజకీయాల్లోకి లాగే నీచసంస్కృతి చంద్రబాబుదన్నారు.ప్రజలకు నిజాలు తెలుసునన్నారు.వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా గాదె మధుసూదనరెడ్డి,ఇంటూరి రాజగోపాల్‌ను నియమించినట్లు ఈ సమావేశంలో వెల్లడించారు.

**రతన్‌టాటా మృతికి వైఎస్ జగన్ సంతాపం** రతన్ టాటా మృతికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర సంతాపం వెల్లడించారు.దేశ పారిశ్రామిక రంగానికి ఆయన నిజమైన ఐకాన్ అన్నారు.ఆయన టాటా గ్రూప్స్ ద్వారా అందించిన సామాజిక సేవ కార్యక్రమాలు మరువలేని వన్నారు.ఆయన మృతి దేశానికి తీరని లోటన్నారు.

# మహిషాసుర మర్దనిగా దుర్గమ్మ


వేదపండితులను సత్కరిస్తున్న మంత్రి ఆనం రామనారాయణ, మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి శ్రీ దుర్గమ్మవారు గురువారం దుర్గాష్టమి సందర్భంగా తన నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. నిజరూపంలో దుర్గమ్మ ను దర్శించుకోటానికి భక్తుల రద్దీ పెరిగింది.

**- నేడు శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా దుర్గమ్మ:** శుక్రవారం నవమి సందర్భంగా దుర్గమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధనీ దేవిగా దర్శనమిస్తారు.

**- జగన్మాత చెంత చతుర్వేద పండిత సభ:** బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం చతుర్వేద పండిత సభ నిర్వహించి ఆ పండితులను ఘనంగా సత్కరించారు. జగన్మాత దుర్గమ్మవారిగా కొలువైన దుర్గాష్టమి రోజు దేశం నలుమూలల నుండి వచ్చిన వేదపండితుల మంత్రాభిషేకంతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. ఇంద్రకీలాద్రి ఆలయంలోని శ్రీ మల్లికార్జున మహామండపంలో నాలుగు వేదాలైన రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలతో వందలాది వేదపండితులు శ్రీ అమ్మవారిని ప్రస్తుతించారు. ఈ సందర్భంగా వేదపండితులకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఘనసత్కారంచేశారు. 130 మంది ఘనాపాఠీలకు రు.6వేలు, 262 మంది క్రమాపాఠీలకు రు.5వేలు, సభాధ్యక్షులకు రు.10వేలు అందించారు. కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఈఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. దుర్గమ్మవారిని గురువారం ప్రముఖ నిర్మాత ఏఎం రత న్ం, పంచాయితీరాజ్ కమీషనర్ కృష్ణతేజ, మంత్రి సత్యకుమార్ యాదవ్, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ , ఎమ్మెల్యే సుజనా చౌదరి తదితర విఐపిలు దర్శించుకున్నారు.

# త్వరలో అందుబాటులోకి శాప్ యాప్ : మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ, అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన క్రీడా సంఘాలతో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) భేటీ నిర్వహించారు. క్రీడా విధానం,భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. క్రీడారంగాన్ని నవీకరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలను మొదలయ్యా యని మంత్రి వెల్లడించారు. త్వరలోనే సిఎం చేతుల మీదుగా శాప్ యాప్ ప్రారంభి స్తామన్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో క్రీడా సంఘాలతో చాలాకాలం తర్వాత సమావేశం ఏర్పాటు చేసామని తెలిపారు.జ శాప్ చైర్మన్ రవినాయుడు తెలిపారు. శాప్ ఎండి గిరీష్,పలు క్రీడా సంఘాల ప్రతినిథులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

## - 17న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ఆదేశం


:వాల్మీకి జయంతిపై అధికారులతో మంత్రి సవిత సమీక్ష

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:**ఈ నెల 17న వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత ఆదేశించారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో నిర్వహించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురంలో వాల్మీకి జయంతిని నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేట్టాలని స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం లోని నాలుగో బ్లాక్‌లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్,ఆ శాఖాధికారులతో మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాల్మీకి జయంతిని రాష్ట్ర పండగగా,అధికారికంగా నిర్వహించాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. సిఎం ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో వాల్మీకి జయంతిని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా బాస్కర్‌ను మంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో వాల్మీకి జయంతిని అనంతపురంలో అదే రోఉ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు భారీ ఏర్పాట్లు చేయాలన్నారు.

# శ్రీ దుర్గాదేవి గా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి

**రాపూరు,(నెల్లూరు),అక్టోబరు10ప్రబాతవార్త** అర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి దుర్గాష్టమి సందర్బంగా శ్రీ ధనలక్ష్మీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. రాపూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో బాగంగా ఎనిమదవ రోజైన గురువారం అమ్మవారికి శ్రీ దుర్గాదేవి అలం కారం నిర్వహించారు.ఉదయం అమ్మ వారికి నిత్య కొలువు అనంతరం, సహస్ర నామార్చన, కుంకుమార్చన, మహా నివేధన సమర్పణ చేశారు. సాయత్రం అమ్మవారిని పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగా తీర్చిదిద్ది అమ్మవారికి దుర్గాదేవి అలంకారం నిర్వహిం చారు. వాసవీ మహిళా మండలి వారిచే లలితా సహస్ర నామ పారాయణం,భజనలు నిర్వహించారు.

# రాష్ట్రంలో స్విగ్గీ అమ్మకాల నిలిపివేత నిర్ణయంపై వెనక్కి తగ్గిన హోటళ్ల సంఘం

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్విగ్గీని బహిష్కరించాలని నిర్ణయించిన హోటళ్ళ యాజమాన్యాలు వెనక్కి తగ్గాయి. నగదు చెల్లింపులు చేయకుండా ఇబ్బందులు పెడుతున్న స్విగ్గీపై హెటల్, రెస్టారెంట్ యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేసాయి.ఈ క్రమంలో ఇటీవల ఈ నెల 15 నుంచి అమ్మకాలను నిలిపివేయాలని నిర్ణయించాయి. అయితే విజయవాడ స్విగ్వీ యాజమాన్య బృందం, హోటల్స్ అసోషియేషన్ ప్రతినిధులు మధ్య సుదీర్ఘ చర్చల అనంతరం నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి,విజయవాడలో హోటల్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆర్‌వి స్వామి, కన్వీనర్ రమణరావు తదితరులు కలిసి 12 అంశాలపై స్విగ్గీ బృందంతో చర్చించచరు.

అసోషియేషన్ డిమాండ్లకు స్విగ్వీ బృందం సానుకూల రీతిలో స్పందించింది.ఈ – మెయిల్ ద్వారా తమ నిర్ణయాలను వెల్లడిస్తామని స్విగ్వీ ప్రతినిధి బృందం వెల్లడించింది.ఈ చర్చల్లో స్విగ్వీతో చేసుకున్న ఒప్పందాలు నవంబరు 1 నుంచి అమలులోకి వస్తాయని విజయవాడ స్విగ్వీ యాజమాన్య బృందం, హోటల్స్ అసోషియేషన్ ప్రతినిధులు ప్రకటించారు.

# కేంద్ర పన్నుల్లో తెలంగాణ, ఎపి వాటా విడుదల

**విజయవాడ, అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఁంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు రావాల్సి న వాటాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తంగా రూ.1,78,173 కోట్ల పన్నువాటాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ముం దస్తు వాటా రూ.89,086.50 కోట్లతో కలిపి రూ.1,78,173 కోట్లు విడుదల చేసింది. ఇం దులో తెలంగాణాకు రూ.3.745కోట్లు, ఆంధ్ర ప్రదేశ్‌కు రూ.7,211కోట్లువిడుదల చేసింది.

# ఎపిఐఐసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మంతెన రామరాజు



**విజయవాడ, అక్టోబరు 10, ప్రభాతవార్త :** ఏపిఐఐసి చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మంతెన రామరాజును మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, నర్సాపురం డివిజన్ అధ్యక్షులు కె సత్తిబాబు, కొవ్వూరు డివిజన్ అధ్యక్షులు ఏజర్ల ప్రభాకర్ లు మర్యాదపూర్వకంగా గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు . తదుపరి సిసిఎల్ఏ కార్యాలయంలో విఆర్‌వోలకు సంబందించిన వివిధ సమస్యలను సిసిఎల్ఏ జి విజయలక్ష్మి దృష్టికి తీసుకెళ్ళగా సానుకూల స్పందన లభించింది.

# లలితా దేవికి 108 పిండి వంటలతో నివేదన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ప్రసిద్ధిగాంచిన దుర్గాడ శివాలయంలో శ్రీ లలితా దేవికి, గర్భాలయంలో సూర్యదేవునికి, ఉమాదేవి అమ్మవార్లకు, లక్ష్మీ నారాయణులకు, గణపతికి, శివునికి, ఏకకాలంలో అష్టోత్తర కలశాభిషేకం వైభవంగా జరిగిందది. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు దత్తు సోదరులు సౌభాగ్య స్త్రీలచే మహాగణపతి పూజ, పుణ్యాహవాచన, మహన్యాస పారాయణ గావించి.. 27 ద్రవ్యాలతో, 27 కలశాలతో.. అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి 108 రకాల పిండి వంటలతో ' మహాభోగ నివేదన' చేశారు. నీరాజన హారతి, మంత్ర పుష్పములు సమర్పించారు. అమ్మకి మహా భోగ నివేదన సమర్పించడంతో నివేదన పదార్థాలను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి బిసి జనార్ధన్ రెడ్డితో మంత్రినారాయణ భేటీ



**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** రవాణా,పెట్టుబడులు,మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆయన కార్యాలయంలో రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇరువురు మంత్రుల భేటి సందర్భంగా విజయవాడ నగర పరిధిలో గత నెలలో బుడమేరు వరదల కారణంగా పలు ప్రాంతాల్లో ఆర్ అండ్ బి రోడ్లు మునిగిపోయిన అంశం చర్చకు వచ్చింది. ముఖ్యంగా నాడు నూజివీడు వెళ్ళే రోడ్డును పలు చోట్ల తాత్కాలికంగా తొలగింఇ, వరద నీటిని బయటకు విడుదల చేయడంతో పెను ప్రమాదం తప్పింది.అనంతరం ఆ రోడ్డును పునర్నిర్మించడం జరిగిఇంది. అయితే భవిష్యత్తులో వరదల సమస్య పునరావృతం అయితే, వాటికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలనే ఆలోచనతో మంత్రులు బిసి జనార్ధన్‌రెడ్డి,పి.నారాయణ చర్చించడం జరిగింది. ముఖ్యంగా నాడు తాత్కాలికంగా తొలగించిన రోడ్ల స్థానంలో బాక్స్ కల్వర్టులు నిర్మించేందుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖతో,విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయం చేఉకొని ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రులు రోడ్లు,భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే,విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్రకు సూచించారు. కార్యక్రమంలో ఇరువురు మంత్రులతో పాటు ఎంఎల్ఏ ధూళిపాళ్ల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 11 అక్టోబరు, 2024




ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపి పొల్యూషన్ బోర్డు) చైర్మన్ క్రిష్ణయ్య యాదవ్ విజయవాడలో గురువారం మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ కలిశారు.
-విశాఖపట్నం, ప్రభాతవార్త

## హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా బత్తుల తాతయ్యబాబు ప్రమాణస్వీకారం



11లో



11లో

### కంపు కొడుతున్న వీధులు

# పేరుకుపోతున్న చెత్త

జీవీఎంసీ , 25వ వార్డు, సీతమ్మపేటలో పారిశుధ్య సమస్య
స్థానిక ప్రభుత్వ మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు శ్వాసకోస సమస్యలు
అంటువ్యాధులు ప్రబలే అవకాశం .. రహదారులపై పారుతున్న మురుగునీరు
తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నప్రజలు
జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ దృష్టి సారించాలి..



## మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కలిసిన ఎమ్మెల్యే విజయకుమార్

అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ విజయవాడ సచివాలయ నందు గురువారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ కలిశారు. ఈసందర్భంగా యలమంచిలి మున్సిపాలిటీ పరిదిలో రామారాముడు పాలెం బ్రిడ్జి గురించి మున్సిపాలిటీ పరిధిలో అమృత పథకం మిగతా 11లో

### ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులలో

# విచారణ త్వరితగతిన పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణణ్ తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మోనటరింగు కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులలో విచా రణ త్వరితగతిన పూర్తి చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పెండింగు కేసు లపై సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. కమిటీ ఈసమావేశంలో చర్చించిన అంశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులలో బాదితులకు నష్టపరిహా రం పెండింగు బిల్లు చెల్లింపునకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎం దీపిక మాట్లాడుతూ మిగతా 11లో




# ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

## ముఖ్యఅతిథిగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డా.అజిత్ వేజెండ్ల

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ప్రభుత్వ మానసిక ఆసుపత్రి విశాఖలో గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. విశాఖ మానసిక వైద్యుల సంఘం సంయక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్ర టమానికి ముఖ్యఅతిధిగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డా.అజిత్ వేజెండ్ల పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక రోగుల వైద్యానికి సంబంధించి ఆసుపత్రికి పోలీస్ విభాగం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మానసిక ఆసుపత్రి ప్రాంగణంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.అనంతరం గౌరవ అతిదిగా విచ్చేసిన జిల్లా న్యాయసేవ సాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా న్యామమూర్తి ఎంవి శేషమ్మ మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017ప్రాముఖ్యత గురించి వివరించారు. గౌరవ అతిధిగా అపోలో హాస్పిటల్స్ సీనియర్ మానసిక వైద్యులు సి.రాదాకాంత్ పాల్గొన్నారు. ఆయన పని ప్రదేశాలలో మానిసిక ఆరోగ్యం ప్రాముఖ్యత అనే ఈ సంవత్సరపు నినాదంపై ఉపన్యసించారు. జిల్లా మానసిక ఆరోగ్య సమీక్ష బోర్డు చైర్మన్ విశ్రాంత జిల్లా న్యాయమూర్తి మిగతా 11లో




### చింతూరు ఏఎస్పీ ఎదుట లొంగిపోయిన

# ఇద్దరు మావోయిస్టులు




10లో

## శ్రీమహాలక్ష్మి అలంకరణలో కన్యకాపరమేశ్వరి



11లో

6 కేజీల బంగారు ఆభరణాలు బిస్కెట్లు
-10 కేజీల వెండి వస్తువులు బిస్కెట్లు
-నాలుగు కోట్ల విలువైన భారతీయ కరెన్సీ నోట్లు అలంకరణతో

# ఫ్రీ హోల్డ్ భూములను పరిశీలించిన కలెక్టర్ హారేంధిర ప్రసాద్

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హారేంధిర ప్రసాద్ గురువారం సాయంత్రం భీమిలి మండలంలో పర్యటించారు. ఈక్రమంలో రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనించారు. ఫ్రీ హోల్డ్ భూములను పరిశీలించారు. మండల పరిధిలోని అన్నవరం గ్రామంలోని పరిస్థితిని సమీక్షించిన ఆయన అక్కడి రైతులతో మాట్లాడారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. రైతుల నుంచి పలు కోణాల్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక తహాశీల్దార్ రామారావు సర్వేయర్లు ఇతర అధికారులు ఉన్నారు.



# విశాఖ హానీ ట్రాప్ కేసు





విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

విశాఖ హానీ ట్రాప్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితురాలు జాయ్ జెమీమా పోలీసులకు ఝలక్ ఇచ్చినట్లు గుర్తించారు. 10నెలల కిందటే ఓ వ్యాపారవేత్తను హానీ ట్రాప్ చేసి కేసు పెట్టించింది జాయ్ జెమీమా ఆ టైమ్‌లో జెమీమా మోసాలను గుర్తించలేకపోయారు. పోలీసులు జెమీమా ఫిర్యాదుతో అనేకమంది అమాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లుగా పోలీసులు మిగతా 11లో

## వెలుగులోకి జాయ్ జెమీమా మోసాలు
## -తవ్వే కొద్దీ బయటపడుతున్న కొత్త విషయాలు

### గజలక్ష్మి అలంకరణలో

# శ్రీకనకమహాలక్ష్మి



11లో

## ఊరు నడి బొడ్డున ఉన్న వైన్ షాపును తొలగించాలి : వైసిపి



వి.ఆర్.పురం, అక్టోబర్, 10, ప్రభాతవార్త

ఊరు నడి బొడ్డున ఉన్న వైన్ షాపును తొలగించాలని, వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు చింతూరు ఐటిడిఎ పిఒ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఐటిడిఎ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. పాఠశాలలు, కళాశాలకు విద్యార్థులు వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కనే ఈ వైన్ షాపు ఉందని, వైన్ షాపు విద్యార్థుల పై చెడు ప్రభావం చూపే ప్రమాదం ఉందని,వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో చిన్నమట్టపల్లి, వి.ఆర్.పురం సర్పంచ్ లు పిట్టా.రామారావు, సోడి.నర్సమ్మ, వైసిపి నాయకులు సుమన్, కడుపు.పోషి విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

### సిపిఎం జిల్లా నేత సత్యనారాయణ

వి.ఆర్.పురం, అక్టోబర్, 10, ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ఆరోపించారు. గురువారం శ్రీరామగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని చక్కనపల్లి గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామయ్య ఏచూరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం సీనియర్ సభ్యులు తోడం గాలిదేవుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సత్యనారాయణ,సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబులు మాట్లాడారు. ముంపు గ్రామాల్లోని ప్రజలకు పోలవరం ప్రాజెక్ట్ పరిహారం, ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ పూర్తి స్థాయిలో చెల్లించకుండా, పునరావాసం కల్పించకుండా, గ్రామాల్లో రోడ్లు ఇతరత్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ప్రభుత్వాలు నరకం చూపిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తోటపల్లి వద్ద ఆర్.అండ్.బి రోడ్డు నుండి శ్రీరామగి మీదుగా, చొక్కనపల్లి వరకు 7.కిమీ రోడ్డు మంజూరు చేసి,నిర్మించాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పై దశలవారి పోరాటాలు చేయాలని,సభలో తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పులి.సంతోష్ కుమార్, పంకు.సత్తిబాబు, పోడియం.శ్రీరామ్మూర్తి, తొడం.రాజు, సోడి.మల్లయ్య, కమ్మచిచ్చు.సత్తిబాబు, నాళ్ళారపు.ప్రకాష్ రావు, సుబ్బారావు, గొంధి. దారయ్య, గుండిపూడి.లక్ష్మణ్ రావు, సున్నం సీతమ్మ, తోడం.చిన్న బూబమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



అనకాపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరు స్థానిక ఎన్ టి ఆర్ మార్కెట్ యార్డులో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా తో కలసి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛ హి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటిలోని చెత్తను రోడ్డుపై వేయకుండా తడి,పొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని, లేదా మునిసిపాలిటీ ఏర్పాటుచేసిన డస్ట్ బిన్ లలో వేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో నీరు నిల్వఉన్న పాత్రలను, వస్తువులను శుభ్రంచెసి డ్రైట్క డే పాటించి దోమల వృద్ధిని నివారించాలన్నారు. స్వచ్ఛ హి సేవా కార్యక్రమాలను చేపట్టిన ప్రాంతాల నిర్వహణలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛ హి సేవా కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జిల్లాలో ప్రతి వారం ఒక ప్రాంతంలో స్వచ్ఛ హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టరు నిర్ణయించారని, దానిలో భాగంగా ఈ రోజు ఎన్ టి ఆర్ మార్కెట్ యార్డులో పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, చేపట్టిన ప్రతి కార్యక్రమాలను పూర్తిచేయాలని సంకల్పించినట్లు తెలిపారు. ఎన్ టి ఆర్ మార్కెట్ యార్డులో జిల్లా కలెక్టరు వారి సహకారంతో వాకింగు ట్రాకు, రెండు ఓపెన్ జిమ్ లను 15 లక్షల రూపాయలతో ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిపారు. అన్నమయ్య పార్కు సుందరీకరణ పనులు అనంతరం శారదా బండ్ ఆనుకొని పార్కు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 7 వేల మంది మహిళలకు వాయినాలు

అనకాపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త



గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగ గురువారం శ్రీ దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాష్టమి సందర్భంగా ఆలయ శాశ్వత చైర్మన్ కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి, ప్రముఖ వ్యాపారవేత్త మళ్ల జగ్గప్పారావు మోహిని దేవి దంపతుల ఆర్థిక సహకారంతో సుమారు 7000 మంది ముత్తైదువులకు వాయినాలు (అమ్మవారి పసుపు కుంకుమ, గాజులు, జాకెట్ ముక్క, ప్రసాదం) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ



అనకాపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డు గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన పొట్నూరి రవికుమార్ కుటుంబానికి ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్, ఇతర నగదు మొత్తం రూ.4,10,695/- నగదు చెక్ లను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక మృతి చెందిన హెూమ్ గార్డ్ భార్య కనక మహాలక్ష్మీ కి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి ట్రాఫిక్ విభాగం లో పనిచేస్తూ అనారోగ్యం తో మరణించిన హెూంగార్డు పొట్నూరి రవికుమార్‌కు సంతాపాన్ని తెలియజేసి, ఆయన భార్య కనక మహాలక్ష్మీ ని ఓదార్చి భరోసా కల్పించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించినా లేదా పదవి విరమణ పొందినా వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా లలో పనిచేస్తున్న హెూంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్ ను ఆర్థిక సహాయంగా అందచేయడం అభినందనీయమని అన్నారు.

## శ్రీకామాక్షిదేవి ఆలయంలో కుంకుమ పూజలు

అనకాపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త



నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహెూత్సవాలం గురువారం అమ్మవారి శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శౌంత్యాణ సతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, కన్వీనర్ పండూరు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు రీస్ అప్పలాచారి, పెదపాటి శ్రీను, శౌంత్యాణ మల్లిబాబు, పొన్నాడ లక్ష్మణ్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అందరి భాగస్వామ్యంతోనే బాల్య వివాహాల నిషేధం సాధ్యం : సిడిపిఓ నీలిమ




దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 10, ప్రభాతవార్త

అందరి భాగసౌమ్యంతోనే భలే వివాహాలు నిషేధం సాధ్యపడుతుందని ఐసిడిఎస్ సిడిపిఒ నీలిమ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని కింజేరు, కూడా, అంజోడా అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన ఆమె రికార్డులు తనిఖీ చేసి బాల్య వివాహాలను అందరి భాగ్యాసముతోనే నిషేధించడం సాధ్యపడుతుందని ఆమె అన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో బాల్య వివాహాలు విడనాడాలని అవగాహన కల్పించాలని అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆమె చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

### పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో

## మాస్ క్లీన్‌నెస్ డ్రైవ్ కార్యక్రమం

### మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి..





ఎలమంచిలి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

పట్టణంలోని పురపాలక సంఘంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవ-2024 కొనసాగింపులో భాగంగా గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి కమిషనర్ ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు మాస్ క్లీన్ నెస్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ వారంలో ఒకరోజు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని మున్సిపాలిటీలో జరగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు, మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత కార్యక్రమం లో భాగంగా తుప్పలు చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో ప్రజా ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు

## మాకవరపాలెం తహసీల్దారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన రామారావు

మాకవరపాలెం అక్టోబర్, 10, ప్రభాతవార్త



మాకవరపాలెం మండల తహసీల్దారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన లోకారపు రామారావు. ఈ మేరకు గురువారం తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. నర్సీపట్నం తాసిల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రామారావు మాకవరపాలెం తాసిల్దారుగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించి సత్వర పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. కార్యాలయంలోని సిబ్బంది సహకారంతో రైతులకు సంబంధించిన భూ సమస్యలపై దృష్టి సారించినట్లు రామారావు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన తాసిల్దారును మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలోని పలు రెవిన్యూ సమస్యలు ఉన్నాయని నూతన తహసిల్దార్ దీనిపై దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దుబాసి వెంకటగిరి సిద్ధబత్తుల శ్రీను పోతల రాంబాబు లగుడు శ్రీనివాసరావు కోసూరు శ్రీను వేణు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..

ఎలమంచిలి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ విజయవాడ సచివాలయం నందు గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రామారాయుడుపాలెం బ్రిడ్జి గురించి మున్సిపాలిటీ పరిధిలో అమృత పథకం ద్వారా త్రాగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు యానాద్రి కాలువ, ముఖ్యమైన పనులపై సుదీర్ఘంగా చర్చించి నిధులు మంజూరు చేయాలని మంత్రి నీ కోరగా మంత్రి నారాయణ వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేసే ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు..

## మండల కేంద్రం మాకవరపాలెంలో స్వచ్ఛతహి సేవ

మాకవరపాలెం అక్టోబర్, 10, ప్రభాతవార్త




మండల కేంద్రం మాకవరపాలెంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా గురువారం మాకవరపాలెం మెయిన్ రోడ్ నుంచి అమరావతి స్కూల్ రోడ్లో పేరుకి పోయిన చెత్తాచెదారంను వివిధ శాఖల సిబ్బంది చెత్త చేదారం తొలగించారు. మాకవరపాలెం పంచాయతీ అధికారి సేవా బాలదొర ఆధ్వర్యంలో అంగన్వాడి ఆరోగ్య కార్యకర్తలు గృహనిర్మాణ శాఖ శాఖలకు చెందిన సిబ్బంది స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి సేవా బాల దొర మాట్లాడుతూ మేజర్ పంచాయతీ మాకవరపాలెంలో మెయిన్ రోడ్ నుంచి అమరావతి స్కూల్ కెళ్లే రోడ్డులో చెత్తాచెదారం రోడ్డుకు ఇరువైపులా పేరుకు పోయిందన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు వివిధ శాఖల సిబ్బందితో కలిసి స్వచ్ఛత సేవా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాకవరపాలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్తలు గృహ నిర్మాణ శాఖ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బోయపాడులో సామూహిక కుంకుమ పూజలు



నక్కపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

మండలంలోని బోయపాడు గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఈ గ్రామంలో వున్న దుర్గాభవానీ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహిం చారు. గురుభవానీ సిరిపిల్లి అప్పలరాజు, ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో ఇందుకోసం భవానీదీక్షా పరులు ఏర్పాట్లు చేపట్టారు. గ్రామంలో వున్న మహిళలంతా కుంకుమపూజలో పాల్గొన్నారు. ఉపమాకకు "చెందిన గురుభవానీ దవరసింగి రాంబాబు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సురేశ్, గోర్స అప్పలాచారి, తోట రాజబాబు పాల్గొన్నారు.

## బంగారమ్మపేటలో 108 కలశాలతో ఊరేగింపు





నక్కపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో దుర్గాభవానీ ఆలయం ధర్మకర్త గోసల శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం 108 కలశలతో ఊరేగింపు ఘనంగా జరిగింది. ఆలయ కవి టీ తరపున మహిళలందరికీ బోనాలు, జాకెట్ ముక్కలను అందజేశారు.ముందుగా ఆలయంలో వున్న అమ్మవారికి ఉపమాక గురుభవానీ దవరసింగి రాంబాబు శ్రీసూక్త విధానంలో అమ్మవారికి పూజలు చేశారు. కలశలతో పాటు అమ్మవారి ఘటాన్ని పురవీధుల్లో ఊరేగించారు.భవానీ శరణుఘో షే విశేషంగా అలరించింది.

## నేత్రపర్వంగా దుర్గమ్మ అంబలం పూజ





నక్కపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లిలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ నేతృత్వంలో బుధవారం రాత్రి దుర్గాదేవి అంబలం పూజ ఘ నంగా నిర్వహించారు. అరటి డొప్పలతో అందమైన మందిరాన్ని తయారు చేశారు. తదుపరి గురు భవానీలు దవరసింగి రాంబబు, పండుశర్మ, శ్రీపాద ప్రసాద్, కేవీఎస్ సత్యనారాయణ, బొడ్డా ప్రసా ద్, పెదిరెడ్డి రమేశ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.దవరసింగి రాంబాబు గురుభవానీ చెప్పిన అమ్మవారి శ రణుఘోష ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం అగ్ని గుండాన్ని ఏర్పాటు చేశారు. పలువురు భ క్తులు అగ్నిగుండంలో నడిచి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ సందర్భంగా వీసం

### చాపరాయిలో పార్కింగ్ నిర్వాహణకు

## టెండర్ ప్రక్రియకు చర్యలు

### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్





దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 10, ప్రభాతవార్త


పర్యటక కేంద్రం చాపరాయి జలవిహారిలో జాతీయ రహదారి పనులు పూర్తయితే పార్కింగ్ ప్రత్యేక స్థలం కేటాయించి పంచాయతీ కి ఆదాయం వచ్చే విధంగా పార్కింగ్ నిర్వాహణకు టెండర్ ప్రక్రియను చేపడతామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. గురువారం మండలంలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. మండల పరిషత్తు కార్యాలయంలోని జాతీయ ఉపాధి హామీ కార్యాలయంతోపాటు తహసీల్దార్ కార్యాలయంలో సందర్శించారు. చాపరాయి జలవిహారిలో సందర్శించిన ఆయన సౌకర్యాలపై నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. బట్టలు మార్చుకునే గదులు అదనంగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, స్పందించిన ఆయన త్వరలోనే ప్రతిపాదనాలు తయారు చేయించి నిర్మాణ పనులకు చర్యలు చేపడతామన్నారు. మహిళలకు, పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్లు, బట్టలు మార్చగదులు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. జలవిహారిని మరింత అభివృద్ధి చేసి పర్యటకులకు ఆహ్లాదం కలిగించేలా ప్రణాళికను రూపొందిస్తామన్నారు. పంచాయతీకి ఆదాయం వచ్చే విధంగా పార్కింగ్ టెండర్ ప్రక్రియను నిర్వహిస్తామన్నారు. థింసా కళాకారులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం సాగర పంచాయతీ బలియా గుడ గ్రామంలో సంజీవిని సంస్థ ఆధ్వర్యాన జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన గిరిజన రైతులు పండించిన గులిరాగులు, సామాలు, వరి పంటలతోపాటు ఆదాయాన్నిచ్చే కాఫీ పంట సాగును పరిశీలించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. సేంద్రియ పద్దతిలో పంటల సాగును చేపట్టి ఆదాయం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో డీపీఎం భాస్కరరావు, ఏడీవో నందు, తహసీల్దార్ నాగమ్మ, వ్యవసాయ అధికారిణి నీలవేణి, సంజీవిని సంస్థ ప్రతినిధులు పండన్న, రాంచందర్, ఆర్ ఐ హరి, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## నూతనంగా విధుల్లోకి చేరిన సచివాలయాల ఉద్యోగులు


రాజవొమ్మంగి అక్టోబర్, 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో నూతనంగా వివిధ జిల్లాల నుండి సచివాలయ ఉద్యోగులు బదిలీపై వచ్చి విధుల్లోకి చేరినట్లు యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. లోదొడ్డి సచివాలయానికి వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా మూలపర్తి శ్రీనివాసరావు గోకవరం మండలం నుండి బదిలీపై వచ్చారు. చికిలింత మహిళా పోలీస్ గా వేటమామిడి నుండి రాళ్లగడ్డ జోష్న వచ్చారు. రాజవొమ్మంగి .1 సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా బొండ్ల జాన్సీరాణి విధుల్లోకి చేరారని ఎంపీడీఓ తెలిపారు. అల్లవరం మండలం గొడిలంక నుండి జాన్సీరాణి రాజవొమ్మంగి.1 కు బదిలీపై వచ్చారన్నారు.

## వంచంగిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం



రాజవొమ్మంగి అక్టోబర్, 10, ప్రభాతవార్త



గురువారం వంచంగి గ్రామంలో. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరిగింది. జడ్డంగి పి.హెచ్.సి డా. నాగార్జున 36 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చారు. దోమతెరలను ప్రతీ ఒక్కరూ వినియోగించాలని, ప్రతీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండటం వల్ల దోమలు పెరగటానికి అవకాశం ఉండదని సూచించారు. జ్వరాలు పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, వెంటనే ప్రభుత్వ వైద్యసేవలను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, ఏ. ఎన్. ఎం. లు నూకరత్నం, రాజులమ్మ, హెల్త్ అసిస్టెంట్ కె.రాజుబాబు, 104 డి.ఇ ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కరుదేవపాలెంలో దసరా ఉత్సవాలు




రాజవొమ్మంగి అక్టోబర్, 10, ప్రభాతవార్త

చికిలింత పంచాయితీ కరుదేవపాలెం గ్రామంలో దసరా ఉత్సవాల ను గ్రామస్తులు ఐక్యంగా చేసుకొంటున్నారు. ప్రతీ రోజూ అమ్మవారి ఆరోజు అవతారాల్లో అలంకరించి పూజలను చేస్తున్నారు. భజనలు, కొలాటం లను నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో కొచ్చా రాంబాబు, కొంగర అనిల్ కుమార్, బచ్చల లోవరాజు, జనుమూరి శ్రీను, రెడ్డి శ్రీను, రాయి మంగిరెడ్డి, బచ్చల భాను, బచ్చల లోవకుమారి, కోసూరి వెంకటరమణ, బచ్చల చిన్నారావు, చెక్కా సత్తిబాబు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు

# మహాత్మాగాంధీ ఉపాధిహామీ
# పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు

రాజవొమ్మంగి అక్టోబర్, 10, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథక పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు ఈనెల 14 తేదీ నుండి 20 తేదీ వరకూ జరుగుతాయని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ప్రతీ రోజూ నూతనంగా ఉపాధిహామీ పథకంలో గుర్తించిన గోశాలలు, పారమ్ పాండ్స్, మట్టిరోడ్లు, సి.సి.రోడ్లు, అమృత సరోవర్, మేకల షెడ్లు, మినీ అమృత సరోవర్ పనులను ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఏ. పి.ఓ సురేష్ కుమార్ అన్నారు. 14 తేదీన ఉదయం వంచంగి, మారేడుబాక, మధ్యాహ్నం చికిలింత, 15న లబ్బర్తి, లాగరాయి, దూసరపాము, 16న కింద్ర, కిర్రాబు, 17న శరభవరం, కొండపల్లి, జడ్డంగి, చెరుకుంపాలెం, 18 తేదీన రాజవొమ్మంగి, బడదనాంపల్లి, 19న గడుఓకుర్తి, తంటికొండ, 20న అమినాబాద్, వాతంగి, లోదొడ్డి సచివాలయాలతో వారోత్సవాలు ముగుస్తాయని అన్నారు.

# 14న పల్లె పండుగకు కొత్త ఉపాధిహామీ పనులు
# సిద్ధం చేయండి...ఏ. పి.ఓ సురేష్ కుమార్

రాజవొమ్మంగి అక్టోబర్, 10, ప్రభాతవార్త



ఈనెల 14 తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న పల్లె పండుగ నూతన కార్యక్రమానికి నూతనంగా గుర్తించిన ఉపాధిహామీ పథక పనులను సిద్ధం చేయాలని ఏ. పి.ఓ సురేష్ కుమార్ ఉపాధిహామీ టి.ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ కు సూచించారు. గురువారం ఉపాధిహామీ కార్యాలయంలో వారాంతపు ఉపాధి హామీ పనులు ప్రగతిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏ. పి.ఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ కొత్త పనులను గుర్తించాలని అన్నారు. వేతనదారులు సంఖ్యను పెంచాలని తెలిపారు. సోషల్ ఆడిట్ రికవరీ, ఎన్. యం.యం.ఎస్ యాప్ , డి.మస్తరు పై చర్చించారు. ఈసమావేశంలో ఏ. పి..ఓ సురేష్ కుమార్, టి.ఏ. లు దుర్గా శ్రీను, తులసి తేజస్వని, రామ శ్రీను, వీర వరలక్ష్మి, లోవ కుమారి, రామలక్ష్మి, రాజబాబు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# దుర్గాదేవి అవతారంలో అమ్మవారికి పూజలు



రాజవొమ్మంగి అక్టోబర్, 10, ప్రభాతవార్త

దేవీశరన్నవ రాత్రులులో భాగంగా గురువారం దుర్గాదేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. దుర్గాదేవి ఆలయాల్లో సరస్వతీదేవి అవతారంలో విద్యార్థులు పెన్నులు, పుస్తకాలు అమ్మవారి వద్ద ఉంచి పూజలను చేశారు. మండలంలో శరభవరం, కిర్రాబు, లబ్బర్తి, రాజవొమ్మంగి, దూసరపాము, తంటికొండ, గింజర్తి, వట్టిగెడ్డ, జడ్డంగి, చెరుకుంపాలెం, వైకంతవరం, అమినాబాద్ కాలనీ, చికిలింత, కరుదేవపాలెం, పెదగర్రంగి పలుగ్రామాల్లో దసరా పూజలను చేస్తున్నారు.

# జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

అరకులోయ, అక్టోబర్, 10 ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈనెల 4,5,6 తేదీల్లో రాజమండ్రి (రాజమహేంద్రవరం )లో నిర్వహించిన పోటీల్లో శెట్టి లోకేష్, 200, 400 మీటర్ల పరుగు పందెంలో గెలిచి బంగారు పతకం సాధించిన విషయం అందరికి తెలిసిందే, గోపాలకృష్ణ లాంగ్ జంప్ మొదటి స్థానం గెలిచారు. ఈనెల 17,18,19 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీల్లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, పొట్స్ ఇన్చార్జి పి.నాగబాబు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అప్పారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పూర్వ విద్యార్థులతో సందడిగా మారిన రాజయ్యపేట తీరం





నక్కపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

నక్కపల్లి ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2000 2001 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు ఒకచోట కలిశారు. వీరు కలిసిన వేళ మండలంలోని రాజయ్యపేట తీరం సందడిగా మారింది. ఒరే అన్న అరే బావ ఏరా అరేయ్ ఒరే అంటూ ఒకరొకరు ఆప్యాయతగా పలకరించుకుంటూ సుఖసుఖాలు తెలుసుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ కలిసినవేళ సందర్భంగా గత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. 25 సంవత్సరాలు తర్వాత కలిసిన సందర్భంగా గత పరిస్థితులను కుటుంబ పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో పాఠశాలలో ఏ విధంగా గడిపారు అనేది ఒకరొకరు చెప్పుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వారితో చదువుకున్న ఉపమాక గ్రామానికి చెందిన బ్యాచ్ లో ఒక స్నేహితురాలుకు గత మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఇబ్బంది పడుతున్న భార్గవి కి అందరూ కలిపి 40000/-రూపాయలు సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఎవరికైనా కష్టం సుఖాలు తోడుగా ఉండి ఆదుకునేందుకు సిద్ధంగా ఉండాలని నిర్ణయించుకున్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పలరాజు, డీలర్స్ కొత్త సందీప్, కిరణ్ ,శివ, టిడిపి నాయకులు పిక్కి కొండదరావు, గోవిందు, పైడి య్య, జనసేన పార్టీ నాయకులు ఎలమంచిలి చంద్రరావు ,ఇంద్ర ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# జడ్డంగి సచివాలయంలో రెండో ఉపాధిహామీ గ్రామసభ

రాజవొమ్మంగి అక్టోబర్, 10, ప్రభాతవార్త



గురువారం.జడ్డంగి సచివాలయంలో ఉపాధిహామీ పథకం 2025.26 సం. పనులు గుర్తింపు గ్రామసభ సర్పంచ్. కె.మురళీకృష్ణ అధ్యక్షతన ప్రత్యేకాధికారి కె.వి.వి.సత్యనారాయణ దొర అధ్యక్షతన జరిగింది. టి.ఏ దుర్గ శ్రీను మాట్లాడుతూ కొత్త పనులు ఎక్కువగా ఉంటే బడ్జెట్ పెరుగుతుందని అన్నారు. నూతన పనుల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ కొప్పూరి మల్లేశ్వరరావు గ్రామసభలో వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కెమురళీకృష్ణ, ప్రత్యేకాధికారి కె.వి.వి సత్యనారాయణ దొర, పంచాయితీ కార్యదర్శి పావని, టి.ఏ ఉల్లి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కొప్పూరి మల్లేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, మేట్లు, ఉపాధి హామీ వేతనదారులు పాల్గొన్నారు

# మాతాశిశు మరణాలపై అప్రమత్తంగా ఉండాలి

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 10, ప్రభాతవార్త



మాతాశిశు మరణాలపై అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య సంరక్షణకు తోడ్పాటునిద్దామని జిల్లా డీపీహెచ్ఎన్ఆ భూలోకమ్మ అన్నారు. ఆశ కార్యకర్తలతో ఆమె మాట్లాడ్లారు. మతాశిశు మరణాలు జరగకుండా క్షేత్రస్థాయిలో చూడాలన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్య పరిరక్షణతోపాటు, ఆహార పరిశుభ్రతను పెంపొందించాలన్నారు. గర్భిణులు కిల్కారీ సేవలు పొందేలా ఆశ కార్యకర్తలు సమయత్తం కావాలన్నారు. అప్పుడే పుట్టిన శిశువుకు తల్లిపాలు పెట్టే విధానాన్ని అవగాహన పరచారని సూచించారు. ఆశ కార్యకర్తలు విధి నిర్వహణలో ఉంటూ ఆరోగ్య రక్షకులుగా ఎదగాలని ఆమె సూచించారు. వైద్యాధికారిణి అంభిక, ఎంపీహెచ్ఐవో శౌరి, ఎం పి హెచ్ ఓలు, సూపర్వైజర్లు, ఆరోగ్య సహాయకులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## కినపర్తి పంచాయతీ గ్రామ సభ ఏకగ్రీవ తీర్మానం



కొయ్యూరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త

ఏజెన్సీలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ మండలంలోని కినపర్తి పంచాయతీ గ్రామసభఏకగ్రీవంగా తీర్మానించింది. గురువారం కినపర్తి పంచాయతీలో సర్పంచ్ రీమెల శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని మౌలిక వసతుల కల్పనకు, పారిశుధ్య పనులకు, వాటర్ ట్యాంకుల మరమ్మతులకు, అలాగే రిట్టమానుపాలెం గ్రామానికి గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని తీర్మానించారు. అలాగే వలసంపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని మునగలమెట్ట గ్రామ సమీపంలో, సర్వే నెంబర్ -51-2లో గల య 4.94ట్లు ప్రభుత్వభూమిలో 32 సెంట్లు భూమి హైవే రోడ్డు నిర్మాణంలో పోగా, మిగతా య 4.62ట్లు భూమిలో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై స్థానిక ఇన్చార్జి విఆర్ఓకు చెప్పినా పట్టించుకోలేదని, కనీసం ఆ సైట్ లోనికి వచ్చి చూడలేదన్నారు. ఇక్కడ అక్రమ నిర్మాణాలు ఆపాలని ఈ విషయమై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు తీర్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమేశ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గౌతమి, వెల్ఫేర్ అసిస్టెంట్ రామలక్ష్మి, సర్వేయర్ సాయి పవన్, వెటర్నరీ అసిస్టెంట్ నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ చిన్నమ్ములు, పలువురు టిడిపి నేతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అల్లూరి. జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా

# బి.లవరాజు బాధ్యతల స్వీకరణ

పాడేరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త



జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా బి.లవరాజు భాధ్యతలను గురువారం స్వీకరించారు. శ్రీకాకుళం డ్వామా లో విజిలెన్స్ అధికారిగా పనిచేస్తూ, సాధారణ బదిలీలలో అల్లూరి సీతారామరాజు జిల్లా డి.జి.పి. ఓ గా బదిలీపై లవరాజు వచ్చారు.డీ.జి.పీ. ఓ ఇప్పటివరకు భాధ్యతలు నిర్వహిస్తున్న టి.కొండలరావు బదిలీ చేయడంతో అల్లూరి జిల్లా నూతన .డీ.జి.పీ.ఓ లవరాజు భాధ్యతలు చేపట్టారు.భాధ్యతలు చేపట్టిన పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పీ.ఎస్ .కుమార్ ఆయనకు పూల బొకెను అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి మీకోసం రద్దు -జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్

పాడేరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త

ఈనెల 11వ తేదీ శుక్రవారం జరగనున్న మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం దుర్గాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సెలవు దినం అయినందున మీ కోసం కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు వివరించారు. ఫిర్యాదుదారులు గమనించి మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మిరియాలు వలిచే యంత్రాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు



## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:

పాడేరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం స్పైసెస్ బోర్డు సహకారంతో గిరిజన రైతులకు రాయితీపై మిరియాలు వలిచే యంత్రాలు, శుభ్రపరిచే యంత్రాలు పంపిణీ చేయడానికి దరఖాస్తులు స్వీకరణ ఈనెల 20 వరకు గడువు పొడిగించామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మిరియాలువలవడానికి, ఎండబెట్టిన తరువాత శుభ్రం చేయడానికి ఉపయోగ పడే యంత్రాలను గిరిజన రైతులకు 75 శాతం రాయితీపై అందిస్తామన్నారు. యంత్రాలు, విద్యుత్తు, డీజిల్, పెట్రోల్ సహాయంతో పనిచేస్తాయన్నారు. అదే విధంగా అల్లం, పసుపు పాలిష్ చేసే యంత్రాలను 75 శాతం రాయితీపై మంజూరు చేస్తామన్నారు. రైతులు ముందుగా యంత్రాలకు పూర్తిగా చెల్లింపు చేయాలని పేర్కొన్నారు. అనంతరం రైతు ఖాతాకు 75శాతం రాయితీ జమ చేస్తామన్నారు. మిరియాలు, అల్లం, పసుపు సాగు చేస్తున్న గిరిజన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 90 శాతం రాయితీపై అందిస్తామన్నారు. ఐటిడిఏ కార్యాలయంలో స్పైసెస్ బోర్డు కార్యాలయం లో ఉన్న ఉద్యాన వన విభాగం లో విభాగం లేదా సెరీకల్చర్ లో అక్టోబరు 20 వ తేదీలోగా దరఖాస్తులను అందజేయాలని కోరారు. దరఖాస్తులకు ఆధార్ కార్డు, కులదృవీ కరణ పత్రం, బ్యాంకు పాసు పుస్తకం మొదటి పేజీ, పోడు పట్టా లేదా భూమి పట్టా జెరాక్స్ కాపీలను (కనీసం 1 ఎకరం భూమి) మొబైల్ ఫోన్ నంబరు, పాస్ పోర్టు సైజులను దరఖాస్తులకు జత చేయాలని పేర్కొన్నారు.

# మెడికల్ కళాశాల పనులు వేగవంతం చేయండి

## -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:

పాడేరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త



మెడికల్ కళాశాల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఐతే నాణ్యతా లోపాలు లేకుండా నిర్మాణాలు సాగించాలని, నాణ్యతా లోపాలు సహించ బోనని హెచ్చరించారు. గురువారం మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్ నిర్మాణాల పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. మెడికల్ కళాశాల భవనంలో పూర్తి కానున్న తరగతి గదులు, అనాటమీ, బయో కెమిస్ట్రీ, హిస్టాలజి ల్యాబ్స్, ఆఫీస్ గదులు, మ్యూజియం, డైనింగ్, వసతి గృహాలు తదితర నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచిన కలెక్టర్ త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి క్లాసుల నిర్వహణకు అప్పగించాలని ఆదేశించారు. ఇటీవల నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఈ ఏడాది నుండే ఎంబిబిఎస్ తరగతులకు అనుమతించిన నేపథ్యంలో కలెక్టర్ మెడికల్ కళాశాల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వేగావంతానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ పరిశీలనలో కళాశాల ప్రిన్సిపాల్ డా. హేమలత, ఎపిఎస్ఎంఐడిసి కార్యనిర్వాహక ఇంజనీర్ అచ్చెం నాయుడు, డిఇఇ వర్మ, ఎఇఇ సురేష్, డిజిఎం మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో పదివేల దోమతెరలు పంపిణీ

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

జిల్లాలో ఉచితంగా పంపిణీ చేసిన దోమతెరలను సక్రమంగా వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి దోమతెరల పంపిణీ పై ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద వివిధ కంపెనీలు అందజేసిన పదివేల దోమతెరలను పి.వి.టి.జి. గ్రామాలలో 2390, గిరిజన గ్రామాలలో 4287, ఇతరులకు 1168, వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలకు 1443 చొప్పున పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పంపిణీ చేసిన దోమతెరలను సక్రమంగా వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్క విద్యార్థి దోమతెరలను వినియోగించుకొనేలా వార్డెన్లు పర్యవేక్షించాలన్నారు. గ్రామాలలో ప్రజలకు అందజేసిన దోమతెరలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకొనేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాలలో నిల్వనీటి కుంటలలో దోమలు వృద్ధిచెందకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 30 వేల దోమతెరల పంపిణీకై వివిధ పరిశ్రమల యాజమాన్యాలను కోరడం జరిగిందన్నారు. అందులో భాగంగా 10 వేల దోమ తెరలను బీసీ/ ఎస్సీ/ఎస్ టి/ హాస్టల్స్ లో విద్యనభ్యసించే విద్యార్థులకు, గిరిజన మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. పారిశ్రామికవేత్తలు సహకారంతో త్వరలో మరిన్ని దోమతెరలు పంపిణీ చేయడానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగలక్ష్మి, డిఐపిఆర్ఓ కె.ఇంద్రావతి పాల్గొన్నారు.

# సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అదనపు ఆదాయం

## -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త



సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయ భూములకు నీరందించి రైతులు అదనపు ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచ్గించారు. గురువారం హుకుంపేట మండలం, పెదగరువు గ్రామం, దుంబ్రిగుడ మండలం, బలియగూడ గ్రామాలలో కలెక్టర్ పర్యటించారు. పెదగరువు గ్రామంలో వాసన్ సంస్థ ఏర్పాటు చేసిన సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రోజెక్టు , మోటరైజడ్ బేబీ పల్పర్లు, జీవామృతం తయారీ యూనిట్, A% వనం, నాటుకోళ్ల ఉత్పత్తి కేంద్రం, పలు పంటల నమూనాలను సందర్శించారు. సోలార్ తో పనిచేసే పల్పింగ్ యంత్రాలు డిజైన్ చేయాలని కలెక్టర్ సూచించారు. గిరిజన ప్రాంత రైతులకు వివిద పనిముట్లు యంత్రాలు అందించి వారికి జీవనోపాధి కల్పించాలని సూచించారు. వాసన్ సంస్థ అందిస్తున్న జలమిత్ర శిక్షణ, యంత్రాల మరమ్మత్తుల శిక్షణ బాగుందని, శిక్షణ పొందిన యువత ద్వారా ఐటీడీఏ ఇచ్చిన 121 మినీ సోలార్ పల్పింగ్ యంత్రాలను మరమ్మత్తు చేయించాలని సూచించారు.అనంతరం దుంబ్రిగుడ మండలంలో పర్యటించిన కలెక్టర్ అక్కడ తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలను సందర్శించి హాజరు, ఇతర రికార్డులను పరిశీలించారు. బలియగూడ గ్రామాన్ని సందర్శించి స్టెప్ కల్టివేషన్, కాఫీ, కూరగాయల నమూనాలను పరిశీలించారు. ఐటిడిఎ ప్రాంతంలో వర్షాధార వ్యవసాయం, పశు సంపద, జీవనోపాదులపై పని చేస్తోందని ఆ సంస్థ డిపిఓ నాయుడు కలెక్టర్ కు తెలిపారు. ఈ పర్యటనలో ఆర్ వై ఎస్ ఎస్ సంస్థ డిపిఎం బాష్కర్, వాసన్ సంస్థ డిపిఎం లు నాయుడు, నరసింహ రావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్బిఎస్ నంద్, ఎస్ఎంఐ డిఇఇ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదో షెడ్యూల్‌ని నిర్వీర్యం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## భారత్ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజుబాబు ఆరోపణ



కొయ్యూరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త

ఐదవ షెడ్యూల్ ప్రాంతాన్ని నిర్వీర్యం చేయడమే ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి విశాఖపట్నం ,విజయనగరం,( శీకాకుళం, తూర్పుగోదావరి పరిధిలో ఉన్న షెడ్యూల్డ్ ప్రాంతంతో పాటు కొంత నాన్ షెడ్యూల్ ప్రాంతాన్ని కలిపి దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ లలో రెండవదిగా అరకు పార్లమెంటరీ నియోజకవర్గం గా ఏర్పాటు చేశారు.గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న 25 పార్లమెంట్ స్థానాలను ఒక్కో పార్లమెంట్ ని ఒక్కో జిల్లాగా చేస్తూ దేశంలోనే రెండవ పెద్దదైన అరుకు పార్లమెంటుని పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు పేర్లతో రెండు జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగింది,దాంతో రాష్ట్రంలో ఉన్న 25 పార్లమెంట్ స్థానాలను 26 జిల్లాలుగా చేయడం జరిగింది. మన్యం పార్వతీపురం జిల్లాలో షెడ్యూల్ ప్రాంతం 60 నుండి 70 శాతం వరకు ఉండగా మిగతాది నాన్ షెడ్యూల్ ఏరియాగా ఉంది, కానీ అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనంతగిరి మండలంలో ఐదు పంచాయతీలు తప్ప మిగతా ప్రాంతమంతా పూర్తిగా షెడ్యూల్ ఏరియా అంటే సుమారు 99.99 శాతం ప్రాంతం షెడ్యూల్ ఏరియా.ఈ ఐదవ షెడ్యూల్ ఏరియా పూర్తిగా ఆదివాసి ప్రాంతం.ఈ ప్రాంతానికి గాం గంటదొర లేదా మల్లుదొర లేదా ఈ ప్రాంతానికి చెందిన ఆదివాసి స్వతంత్ర సమరయోధుల పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం మీద క్షత్రియుల ఒత్తిడి మేరకు ఈ జిల్లాని అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేశారు.ఏ పేరుతో నామకరణం చేసినప్పటికీ షెడ్యూల్ ప్రాంతం అంతా ఒక జిల్లా ఉండటం సంతోషకరం, అయితే జిల్లాల పునర్విభజన సమయంలో జిల్లా కేంద్రంగా అరకు ఉండాలని ఆ ప్రాంతవాసులు,అలాగే చింతపల్లి కేంద్రంగా ఉండాలని ఈ ప్రాంత వాసులు డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం పాడేరుని జిల్లా కేంద్రంగా ప్రకటించింది.కొద్ది నెలల క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం 26 జిల్లాలని 30 జిల్లా లుగా ఏర్పాటు చేస్తారని ప్రచారం జరుగుతుంది.దీనిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంగా నర్సీపట్నం అని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రస్తుత కేంద్రముగా ఉన్న పాడేరు లోనే జిల్లా కేంద్రం ఉంచాలని లేదనుకుంటే విశాలమైన ప్రభుత్వ భూములు ఉన్న చింతపల్లిలో కానీ లేదా పర్యాటక కేంద్రం అరకులో కానీ, లేదా జిల్లాలో మరో రెవెన్యూ డివిజన్ రంపచోడవరంలో కానీ చింతూరులో కానీ జిల్లా కేంద్రం పెట్టడానికి అవకాశం ఉంది,కానీ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాన్ని నిర్వీర్యం చేయాలన్న ఉద్దేశంతోనే నాన్ షెడ్యూల్ ప్రాంతమైన నర్సీపట్నం జిల్లా కేంద్రం చేయాలని చూస్తున్నారు,దీనిని ఆదివాసీలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఆదివాసీల మనోభావాలను దెబ్బతీయకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే.లేదంటే మరొక్కసారి ఈ ప్రాంతం భగ్గుమంటుంది.కూటమి నాయకులు దాగుడు మూతలాడకుండా ఐదవ షెడ్యూల్డ్ న్ని కాపాడకోవడానికి ప్రయత్నం చేయాలి.లేదంటే కూటమి నాయకులను గ్రామాల్లోకి రానివ్వరు.కూటమిలో ఉన్న తెదేపా,బిజెపి,జనసేన నాయకులే కాకుండా జిల్లాలో ఉన్న వైయస్సార్ సిపి ఎంపీ,ఎమ్మెల్యేలు,మిగతా ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

# ఈనెల 14 నుండి 20 వరకు పల్లె పండుగ

## కొయ్యూరు ఎంపీడీవో మేరీ రోజ్ వెల్లడి



మండల పరిషత్ అభివృద్ధి అధికారి

కొయ్యూరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త

ఈనెల 14 నుండి 20వ తారీఖు వరకు మండలంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీడీవో మేరీ రోజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అటుపై 21వ తేది నుండి గ్రామాల్లో ముందుగా తీర్మానించిన అభివృద్ధి పనులు ప్రారంభించాలన్నారు. జనవరి నాటికి పూర్తి చెయ్యాలన్నారు. ఈ ఏడాది ఆగస్టు 23న మండలంలోని ఈ దగ్గర గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభల్లో చేసిన తీర్మానములు బట్టి పల్లె పండుగ కార్యక్రమం లో పనులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వివరించారు.

# ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తిచేయాలి




## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మోనటరింగు కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పెండింగు కేసులపై సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో బాధితులకు నష్టపరిహారం పెండింగు బిల్లు చెల్లింపునకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్.పి. ఎం. దీపిక మాట్లాడుతూ కమిటీ సభ్యులు తెలియజేసిన విషయాలపై చర్యలు తీసుకుంటామని, పౌర హక్కులు దినోత్సవాలకు కమిటీ సభ్యులకు సమాచారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో ముందుగా జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి కె. రాజేశ్వరి జిల్లా లో పెండింగుకేసులు వివరాలను తెలియజేసారు. గత సమావేశంలో చర్చించిన సమస్యలపై తీసుకున్న చర్యలను కేసులవారీగా తెలియజేసారు. విచారణలో 85కేసులు, పిటి కేసులు 293 పెండింగు ఉన్నాయని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో బాధితులకు చెల్లించవలసిన పరిహారం 16 మందికి 21 లక్షలు రూపాయలు పెండింగుకలదన్నారు. కమిటీ సభ్యులు ఎం. అప్పలరాజు మాట్లాడుతూ కేసులపై తీసుకున్న చర్యలు రిపోర్టులను కమిటీ సభ్యులకు ముందుగా అందించాలని కోరారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వసతి గృహాలలో మౌళిక సదుపాయాలు కొరత తీవ్రంగా ఉందని, ఎలక్ట్రికల్ షాక్ మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు లేకపోవడం మూలంగా విద్యార్థినులు యిబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇతర సభ్యులు మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులకు అవసరమైన కులదృవపత్రాలనుమంజూరుచేయాలన్నారు. కేసుల విషయమై పోలీసు స్టేషనుకు వెళ్లినపుడు కమిటీ సభ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. కళాశాలలలో డ్రగ్స్ వినియోగం పెరుగుతుందని, దానివలన విద్యార్థుల భవిష్యత్తు పాడవడమేకాకుండా, ఆడపిల్లలు బడిమానివేసే పరిస్థితులు నెలకొంటున్నాయని వాటిపై పోలీసు వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా ఎస్.పి. ఎం. దీపిక, జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, రెవిన్యూ డివిజినల్ అధికార్లు వి వి రమణ, షేక్ ఆయిషా, డి.ఎస్.పి.లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమణమూర్తి, డిఐపిఆర్ఓ. కె.ఇంద్రావతి, కమిటీ సభ్యులు ఎం. అప్పలరాజు, కె. అప్పారావు, జి. మరియమ్మ, కె.వెంకటరమణ, బి. అప్పారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 'పిఎం జన్ మాన్' ఇళ్ల నిర్మాణాలు వేగవంతం.!

## కొయ్యూరు హౌసింగ్ ఏఈ గోవింద్

కొయ్యూరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ఆదివాసీల గ్రామాల్లో మంజూరు చేసిన జన మన్ గృహనిర్మాణ పనులను ఆయా గ్రామాల్లో పీవీటిజీ లబ్ధిదారులు వేగవంతం చేసినట్టు మండల గృహనిర్మాణశాఖ ఏఈ గోవింద్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని రాజేంద్రపాలెం పంచాయతీ శివారు జోగింపేట లో పిఎం జన మన్ పథకం ద్వారా మంజూరైన 15 ఇళ్లలో 13 ఇళ్లను ప్రారంభి పునాదులు పూర్తి చేసినట్టు ఏఈ తెలిపారు. ఈ పథకం కింద ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం రూ. 2.39 లక్షలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. గురువారం జోగుంపేట లో నిర్మాణాలు జరుగుతున్న గృహాలను ఏఈ గోవింద్, డిజిటల్ అసిస్టెంట్ దినేష్ లు పరిశీలించి రెండు నెలల్లో ఇల్లు పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. మండలంలో గత ఐదేళ్లుగా అసంపూర్తితో నిర్మించి వదిలేసిన ఎన్టిఆర్ పథకంలో ఉన్న 753 ఇళ్ల పై చేపట్టిన ఇంటింటా సర్వే లో 600ఇళ్ల ను గుర్తించినట్టు తెలిపారు. జన మన్ గృహాల నిర్మాణాలకై చేసిన పనులకు వారం రోజుల్లో బిల్లులు అందిస్తున్నామని, పీవీటిజీ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని ఏఈ గోవింద్ సూచించారు. కార్యక్రమంలో పలువురు హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన దాతలకు ఘన సత్కారం





నక్కపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నక్కపల్లి హెట్రో సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపం లో జరుగుతున్న దేవి పూజా కార్యక్రమంలో భాగంగా భిక్ష అన్న ప్రసాద కార్యక్రమం గురువారం తొమ్మిదవ రోజుకు చేరుకుంది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భవానీ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భిక్ష ఏర్పాటు చేసిన నక్కపల్లి కి చెందిన సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు శ్రీపాద ప్రణవ్, నవర నూకరాజు శర్మ లను, రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, గురు భవానీల సంఘం జాతీయ నాయకులు డి. రాంబాబు, గొడుగుల బంగార్రాజు ,పోలినాటి వీరబాబు, వీసం సురేష్, చందనాడ ప్రసాద్ తదితరులు ఘనంగా సత్కరించారు.

## దుర్గాదేవి అవతారంలో అమ్మవారు..!

### మహిళల బతుకమ్మ బోనాల పండుగ

కొయ్యూరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త



దేవి నవరాత్రులు సందర్భంగా కొయ్యూరులో వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ఎనిమిదవ రోజు గురువారం దుర్గాదేవి అవతారం చూసి భక్తులు తరించిపోయారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు చే బతుకమ్మ బోనాలు కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మికంగా నిర్వహించారు. అలాగే గురువారం గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్లో పడిపూజ కార్యక్రమాన్ని మేడిపోయిన చిన్న, సత్య దంపతులచే ఎంతో భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, ఈ కార్యక్రమానికి ఎం వి.వి ప్రసాద్, అనిశెట్టి చిరంజీవి, మాకాడ బాలరాజు, మొట్టడం రాజశేఖర్, మగాడు రాజశేఖర్, గాలి దేవుడు, వీరయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

### ఉద్దండ పురంలో స్వచ్ఛతహి సేవ



నక్కపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు గురువారం ఉద్దండపురం సచివాలయం పరిధిలో స్వచ్ఛతే హి సేవా కార్యక్రమం భాగంగా కార్యదర్శి నాగరాజు ఆద్వర్యం లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు, ఈ కార్యక్రమం లో టీడిపి గ్రామ అధ్యక్షులు తుమ్మల వెంకట రమణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, మండల యువత అధ్యక్షులు పొడగట్ల వీర నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## అన్న సమారాధన ప్రారంభించిన విల్లూరి

అనకాపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త



స్థానిక రామచంద్ర థియేటర్ అండర్ బ్రిడ్జి దగ్గర శ్రీశ్రీశ్రీ నవ దుర్గ అమ్మవారి నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు ప్రారంభించారు. ఉగ్గిన శ్రీనివాసరావు ఆలయ కమిటీ చైర్మన్ రాజనాల శ్రీకాంత్ అల్లు రమణ కమిటీ నిర్వాహకులు పైడారావు ను ఘనంగా సత్కరించారు. కమిటీ నిర్వాహణలో జరుగుతున్న అన్న సమారాధన మంచి కార్యక్రమం అని విల్లూరి పైడారావు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విల్లూరి త్రినాథ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శుభ్రత పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన.. నక్కపల్లి పట్టణంలో స్వచ్ఛత ఈ– సేవ లో అధికారులు... (నక్కపల్లి, ప్రభాతవార్త) జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ ప్రత్యేక అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధికారి దెందుకూరు సీతారామరాజు, ఇన్చార్జి ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీనివాసరావు ,ఏపీఓ భాగ్యవతి తోపాటు పలువురు మండల స్థాయి అధికారుల సారధ్యంలో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో గురువారం నిమగ్నమయ్యారు. స్వచ్ఛత ఈ సేవ పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం నుంచి సిహెచ్ సి ప్రాంతం సంత ఉపమాక రహదారి ప్రాంతం వరకు రోడ్డు ఇరువైపులా చెత్త కుప్పలు తొలగించడంతోపాటు రహదారంతా శుభ్రం చేశారు. జాతీయ రహదారిని అనుకున్న హొటల్స్ లో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ,ప్రత్యేక అధికారి ప్రభాకర్ యజమానులకు పలు సూచనలు చేశారు. చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని ఎప్పటికప్పుడు ఆ బుట్టలో చెత్తను దూరంగా పారివేయాలని శుభ్రత పాటించాలని అలా పాటించకపోతే చర్యలు తప్పు అని హెచ్చరించారు. శుభ్రత పరిశుభ్రత పై వారికి అవగాహన కల్పించారు. వీరితోపాటు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఉపసర్పంచ్ వీసం రాజు, నక్కపల్లి పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, వెలుగు రాజు తోపాటు ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది, వీఆర్పీ రమణ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

### మానసిక ఆరోగ్య వారోత్సవాలు ముగింపు



అనకాపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

ఈనెల 4వ తేదీ నుంచి ప్రారంభం అయిన మానసిక ఆరోగ్య వారోత్సవాలు గురువారం తో ముగిసాయి. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారిని విమల గిరి మాట్లాడుతూ 2017 లో కేంద్ర ప్రభుత్వం మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం తీసుకువచ్చిందని, ప్రతి ఏటా అక్టోబర్ 10వ తేదీన ఈ చట్టం పై అవగాహన సదస్సులు, ర్యాలీ లు నిర్వహిస్తూ అవగాహన పెంపొందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్ డీవో మంజుల వాణి, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, ఎంపీడీవో ప్రసాదరావు, జనసేన మండల అధ్యక్షుడు పరశురామ్, పీహెచ్ సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పట్టుబడిన బియ్యంపై విచారణ చేస్తున్నాం: తాసిల్దార్ "నరసింహమూర్తి"

నక్కపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త



నక్కపల్లి జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న బియ్యం పైన పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నామని తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి స్థానిక విలేకరులకు తెలిపారు. మండలంలోని వెదుళ్ళ పాలెం సెంటర్ వద్ద 25వేల కేజీలు బియ్యం మండలంలోని గుళ్ళపాడు ప్రాంతం నుంచి తరలిస్తుండగా పట్టుబడిన విషయం పాఠకులకు తెలిసినదే.! ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో ఆ బియ్యం పిడిఎఫ్ బియ్యమా లేక రైతులకు సంబంధించిన బియ్యమా అనేది సి ఎస్ డి టి నాయుడు, నక్కపల్లి సిఐ కె. కుమార్ స్వామి, సివిల్ సప్లై సిబ్బంది పరిశీలిస్తున్నారని, పరిశీలించిన మేరకు నిర్ధారణలు చేసిన అనంతరం కేసు నమోదు చేసి ఈ బియ్యాన్ని భద్రపరచడం జరుగుతుందని చెప్పారు . జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని తాసిల్దార్ చెప్పారు.



### కాగిత అమ్మవారు ఆలయంలో ప్రత్యేక పూజలు

నక్కపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కాగిత దుర్గమ్మ ఆలయంలో గురువారం దుర్గాదేవి అ వ తా ర ం లో భక్తులకు దర్శన మి చ్చారు. దీనిలో భాగంగా సాయంత్రం గ్రామానికి చెందిన పలువురు భక్తులు దైవ వేషధారణలతో అలరించారు. అమ్మవారిని పుష్పాలతో దుర్గాదేవి అలంకరణ చేసి తీన్మార్, మేలతాళాలు, భారీ మందు గుండు తో గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగించారు.

### అనకాపల్లి జిల్లాలోనే ఇప్పటివరకు మద్యం షాపులకు

## అప్లికేషన్లు ఎలమంచిలిలో ఎక్కువ దరఖాస్తులు..

ఎలమంచిలి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

:ప్రోహిబిషన్ ఎక్సైంజ్ స్టేషన్ ఎలమంచిలి పరిధికి సంబంధించిన మూడు మండలాలకు గాను ఎలమంచిలి మున్సిపాలిటీ పట్టణములో4 షాపులకు,ఎలమంచిలి రూరల్ ప్రాంతంలో 3 షాపులకు రాంబిల్లి 4 షాపులకు,అచ్చుతాపురం లో 9 షాపులకు, ప్రభుత్వం ప్రకటించిన 20 మద్యం షాపులకు గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు 453 దరఖాస్తులు రావడం జరిగిందని నేడు శుక్రవారం సాయంత్రం ఏడు గంటల వరకు మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకొనుటకు సమయం ఉన్నందున ప్రజల సద్వినియోగం చేసుకుంటారని కోరుతున్నట్లు సీఐ పి తేజు వెంకట కుమార్ తెలిపారు. మద్యం షాపులన్నిటికీ 14వ తారీఖున డ్రా ద్వారా సత్యలక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్ నూకాలమ్మ గుడి రోడ్డు దగ్గర గవరపాలెం అనకాపల్లి దగ్గర డ్రా ద్వారా మద్యం షాపులు కేటాయించబడినని తెలిపారు..

## పట్టుబడిన పిడిఎఫ్ రైస్- లారీ సీజ్.. కేసు నమోదు..

నక్కపల్లి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

అక్రమంగా జాతీయ రహదారిపై లారీలో తరలించకపోతున్న పిడిఎఫ్ బియ్యాన్ని నక్కపల్లి సీఐ కే కుమార్ స్వామి బుధవారం సాయంత్రం పట్టుకున్నారు. నక్కపల్లి ఇన్స్పెక్టర్ కె కుమార స్వామి కి మండలంలోని గుల్లిపాడు నుంచి ఈ అక్రమ పిడిఎఫ్ బియ్యం తో లారీ వెళుతున్నట్లు సమాచారం రావడంతో మండలంలోని వెదుళ్ళ పాలెం వద్ద ఎస్. రాయవరం ఎస్ఐ విభూషణరావు తనిఖీలు నిర్వహించగా పిడిఎఫ్ బియ్యం గా గుర్తించారు. మధ్యవర్తుల సమక్షంలో సరఫరా చేస్తున్న ఏపీ 39 వి 7286 లారీ లో వున్నా 25000 కేజీ ల బియ్యం స్వాధీన పరుచుకుని లారీ సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నక్కపల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ కుమార స్వామి తెలిపారు. విచారణ అనంతరం తాసిల్దార్ కు అప్పచెప్పమని సిఐ తెలిపారు.

### ఉమ్మడివరం కనకదుర్గమ్మ ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం



వి.ఆర్.పురం, అక్టోబర్, 10, ప్రభాతవార్త

మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో, దేవి నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిష్టించిన కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులు అమ్మవారికి రక రకాల పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, నిర్వాహక కమిటీ సభ్యులు బీరక సూర్యప్రకాష్ రావు, సవలం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన ఐటీడీఏ పీఓ

చింతూరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త



చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ , DFO బాబిత మరియు నేషనల్ హైవే ఏఈ చక్రవర్తితో కలిసి నిమ్మలగూడెంలోని కలప డిపో నుండి వెళ్తున్న నేషనల్ హైవే 326 పనులను పరిశీలించడం జరిగింది. కుయుగురూ రోడ్డు పక్కన ఉన్న మిర్చి పంట పొలాలను పరిశీలిస్తుండగా, రైతులు తమకు డీజిల్ ఇంజిన్లు కావాలని అడగగా, వెంటనే నాలుగు మండలాల్లో డీజిల్ ఇంజన్ కావాల్సిన రైతుల వివరాలు సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎర్రగొండ పాకలలో తస్సార్ సిల్క్ పంటను పరిశీలించి అక్కడ రైతులతో మాట్లాడడం జరిగింది. పంట నుండి టసర్ సిల్క్ ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళిక తయారు చేయాలని అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ని ఆదేశించారు. తులసి పాక ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు.అక్కడ అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు స్వయంగా రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.తులసి పాక వైద్యాధికారి ఆస్పత్రి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కోసం అడగగా సంబంధిత అధికారులను వెంటనే ప్రహరీ గోడకు అయ్యే ఖర్చును ఎస్టిమేషన్ వేయవలసిందిగా ఆదేశించడం అయినది.

### ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద ఘనంగా విజయ దశమి నవరాత్రి మహోత్సవాలు



పాడేరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త

విజయ దశమి నవరాత్రి మహొత్సవాలు పాడేరు మెయిన్ రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్సు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పాడేరు మెయిన్ రోడ్డులో గురువారం రాత్రి పచ్చా బుజ్జి దంపతులు ఆద్వర్యంలో సహస్ర దీపార్చన కార్యక్రమం నిర్వహించారు.మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని సహస్ర దీపార్చన లో భాగంగా ప్రత్యేక ఆకర్షణీయంగా దీపాలను వెలిగించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వెయ్యాకుల సత్యనారాయణ,ప్రధాన కార్య దర్శి యాదగిరి శ్రీనివాసరావు,గౌరవ సభ్యులు పచ్చ బుజ్జి ఉత్సవ ప్రతినిధులు పాల్గొన్నారు.

### అతీతమైన ఆలోచనతోనే మానసిక ఒత్తిడి

గొలుగొండ అక్టోబర్, 10 ప్రభాతవార్త



ప్రతి మనిషి తన నిత్యజీవితంలో అతిగా ఆలోచన చేసి మానసిక ఒత్తిడికి గురవుతున్నాడని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ అన్నారు. జాతీయ మానసిక ఒత్తిడి దినోత్సవం సందర్భంగా స్థానిక పీహెచ్ సి లో మానసిక ఒత్తిడి జయించడం ఎలా అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతీతమైన ఆలోచన విధానాన్ని వయసుతో సంబంధం లేకుండా అలవర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దీంతో నిత్యజీవితంలో పని ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. వీటి నుండి ప్రతి ఒక్కరు బయటకు రావాలని చేసే పని, నడవడిక విధానం లో పరిమితమైన ఆలోచన ఉంటే మానసిక ఒత్తిడి దూరం అవుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు తోటి వ్యక్తులతో సంతోషకరమైన విషయాలు పంచుకోవాలని దీంతో మనిషిపై ఉన్న అతీతమైన భారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఇంచార్జ్ ఈ ఓ పి ఆర్ డి అప్పారావు, టీవీ రమణ,రమణమ్మ, కిరణ్, తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

### క్షేత్రస్థాయిలో వరి పంటల పరిశీలన



గొలుగొండ అక్టోబర్, 10 ప్రభాతవార్త

పాతమల్లంపేట పంచాయతీ లో పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి కె సుధారాణి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వరి పంటలను పరిశీలించి ప్రస్తుతం పంటలను ఆశిస్తున్న చీడపీడలను ఏ విధంగా నివారించలో వివరించారు. ఇందుకు తగిన పురుగుమందులను పిచికారి చేస్తే పంట దిగుబడుకు దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గెడ్డం నానాజీ రైతులు రైతు సేవా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

### నర్సీపట్నం డంపింగ్ యార్డు చెత్త తరలింపు

నర్సీపట్నం అక్టోబర్, 10 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీలోని డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను అత్యవసరంగా విశాఖపట్నం కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లోని జిందాల్ పవర్ ప్లాంట్కు తరలించాల్సిందిగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర తెలిపారు. స్పీకర్ అయ్యన్న ఆదేశాలతో చెత్తను తరలించే కార్యక్రమం మొదలైనట్లు తెలిపారు. 35 టిప్పర్ల ద్వారా చెత్తను తరలించడం జరిగిందని, ఈ కార్యక్రమం ఇంకా కొనసాగుతుందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద టిప్పర్ల తరలింపును ఏఈ రవి, వార్డు కౌన్సిలర్ రామరాజు, కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, పైల గోవింద్, శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

### టాటా మృతి యావత్ దేశానికి తీరని లోటు: స్పీకర్ అయ్యన్న



నర్సీపట్నం అక్టోబర్, 10 ప్రభాతవార్త

ప్రముఖ వ్యాపారవేత్త, మానవతావాది రతన్ టాటా మృతి పట్ల అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి దేశానికి తీరని లోటన్నారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమన్నారు. నేడు దేశం ఓ గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. ఎన్నో పరిశ్రమలు నెలకొని ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా టాటా చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

### పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలి

నర్సీపట్నం అక్టోబర్, 10 ప్రభాతవార్త



పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలని నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలో గురువారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ నిత్యవసర వస్తువులతో పాటు ఉల్లిపాయ, టమాటా, పప్పు దినుసులు, వంట నూనె ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే డీజిల్, పెట్రోల్ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. ఎంఆర్పీ కన్నా ఎక్కువ రేట్లు అమ్ముతున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలు తగ్గించకపోతే ఆందోళన తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

## రతన్ టాటా మృతి దేశానికి తీరనిలోటు

### మంప మాజీ ఎంపీటీసీ బి.శివరామరాజు



కొయ్యూరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త

గొప్ప మానవతావధి సంస్థ కి వచ్చిన లాభాలలో 60శాతం ప్రజలకు పంచిన మహనీయులు రతన్ టాటా మృతి దేశానికే తీరని లోటని మండలంలోని మంప మాజీ ఎంపీటీసీ బి.శివరామరాజు విచారం వ్యక్తం చేశారు. కరోనా విపత్తు సమయంలో దేశానికి రూ.1500కోట్లు విరాళం ఇచ్చిన గొప్పదాత రతన్ టాటా అని కొనియాడారు. సూది నుండి విమానం వరకు తయారు చేసిన టాటా గ్రూప్స్ అధినేత రతన్ టాటా మృతి తనను తీవ్రంగా కలచి వేస్తుందని మాజీ ఎంపీటీసీ శివరామరాజు సంతాపం వ్యక్తం చేశారు.

## యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దు..

### సి.ఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి అక్టోబర్, 10, ప్రభాతవార్త



యువత సారా, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లి ఉజ్వలమైన భవిష్యత్తును పాడు జేసుకోవద్దని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు సూచించారు. గురువారం కొమరాపురం గ్రామంలో పోలీస్ జనమైత్రి కార్యక్రమం జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, ప్రోత్సాహించడం కూడా నేరమని అన్నారు. గంజాయి తో పట్టుబడితే జైలుకు వెళ్ళడం జరుగుతుందని వివరించారు. తాత్కాలికం కోసం జీవితాంతం జైలు, కోర్టులు చుట్టూ తిరగటంతో ప్రశాంత లేని జీవితాన్ని గడపాల్సి వస్తాదని వెల్లడించారు. గంజాయి సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9381123100 కు ఫోన్ చేసి తెలుపవచ్చునని అన్నారు. సమాచారాన్ని తెలిపే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. సారా, గంజాయి నియంత్రణకు ప్రజలు సహకారం అవసరమని అన్నారు. ఈకార్యక్రమంలో సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ చిన్న బాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హోంగార్డు అర్జున్, స్థానికులు పాల్గొన్నారు.

## ఆర్అండ్బి రోడ్డుకు ఇరుప్రక్కల తుప్పలు తొలగించరూ.

### ప్రమాదాలకు నివారణ చర్యలను చేపట్టండి



రాజవొమ్మంగి అక్టోబర్, 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం జడ్డంగి నుండి కొమరాపురం మీదుగా గొంటువానిపాలెం సమీప ఫారెస్ట్ చెక్ పోస్టు వరకూ 30 కి మీ .ఆర్.అండ్.బి రోడ్డు విస్తరించి ఉంది. రోడ్డుకు ఇరుప్రక్కల దట్టంగా తుప్పలు ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించలేని పరిస్థితి ఉంది. ఈ నెల 8 తేదీన అమినాబాద్ సమీపంలో వ్యాన్..మోటార్ బైక్ ఢీకొని విద్యుత్ లైన్ మెన్ ప్రమాదానికి ఇదే ప్రధాన కారణమని స్థానికులు అన్నారు. జడ్డంగి..గొంటువానిపాలెం ఆర్ అండ్ బి రహదారిపై జడ్డంగి, అమినాబాద్, వాతంగి, లోదొడ్డి, చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయతీ లకు చెందిన 27 గ్రామాలకు చెందినవారు రాకపోకలను సాగిస్తుంటారు. వంచంగి పంచాయితీ రత్నాలపేట సమీపంలో రహదారి కొద్దిగా కన్పించేలా ఉంది. అత్యవసర వైద్యసేవలకు ఏలేశ్వరం, కాకినాడ, రాజమండ్రి వెళ్ళడానికి ఈ ఆర్ అండ్ బి రహదారిని వినియోగిస్తారు. గతంలో ఆర్.అండ్.బి రోడ్డుకు ఇరుప్రక్కల తుప్పలను తొలగించించి, గ్రామాల దూరాన్ని తెలిపే కిలోమీటర్లు తెలిపే రాళ్లు చుట్టూ. కూడా శుభ్రం చేసి పెయింటింగ్ వేయడం జరిగేది. సిబ్బంది లేకపోవడంతో టెండర్ ద్వారా చేసే పనుల్లో కేవలం గోతులు మాత్రమే పూడ్చి చేతులు దులుపుకొంటున్నారు. రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు కనీసం హాజరు కావడం లేదు. చెరుకుంపాలెం పంచాయితీ బోర్నగూడెం గ్రామ సమీపంలో గత నెల 8 తేదీన ఆర్.టి.సి బస్సు లోయలో పడిపోయి ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఇక్కడ రోడ్డుకు చేరి ఉన్న ఇనుప వంతెన పూర్తిగా పడిపోయింది. ప్రమాదకర మలుపు వద్ద హెచ్చరికల బోర్డులు కూడా లేవు. జడ్డంగి పోలీసులు ప్రమాదాల నివారణకు తాత్కాలికంగా రిబ్బన్లను ఏర్పాటు చేసారు. ఆర్.అండ్ బి.శాఖ వారు నేటికీ చర్యలను చేపట్టలేదు. అనకాపల్లి, అల్లూరిజిల్లాల నుండి కాకినాడ, రాజమండ్రి, కోనసీమ , ఇతర పట్టణాలకు వెళ్ళడానికి ఇదే రహదారిపై నిత్యం రాకపోకలను సాగిస్తుంటారు. సమస్యలను పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు..

### ఎటువంటి అనుమతులు లేకుండా పట్టణాల్లో దర్శనమిస్తున్న గ్రావెల్...

ఎలమంచిలి, అక్టోబర్, 10, ప్రభాతవార్త



అనధికారికంగా గ్రావెల్ తలిస్తే కఠిన చర్యలు తీసుకోమని అధికారులకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశించిన అధికారులు మాత్రం అనధికారిక గ్రావెల్ తరలింపు పై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు పట్టణంలో కొద్దిరోజుల క్రితమే స్వయంగా ఎమ్మెల్యే అధికారులకు అనధికారిక గ్రావెల్ ఇసుక తరలింపు పై కఠిన చర్యలు తీసుకోమని అధికారులకు ఆదేశించారు ఆదేశించిన కొద్ది రోజులకే ఎలమంచిలి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న గృహ సముదాయాలు వద్ద గ్రావెల్ దర్శనమిస్తుంది ఇది అంతా రాత్రి సమయంలోనే గ్రావెల్ను అనధికారికంగా తరలిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది కానీ అధికారులు చర్యలు తీసుకోవడానికి మాత్రం వెనుకడుగు వేస్తున్నారు .



### హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌కు అభినందనలు వెల్లువ...

ఎలమంచిలి, అక్టోబర్, 10, ప్రభాతవార్త

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా గురువారం విజయవాడలో బాధ్యతలు స్వీకరించిన భక్తుల తాతయ్య బాబుకు టిడిపి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, మున్సిపల్ కౌన్సిలర్ మజ్జిరామకృష్ణ,కరణం రవికుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు

### చింతూరు ఏఎస్పీ ఎదుట లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు

చింతూరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త

ప్రభాత వార్త,సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మావోయిస్టులు గురువారం చింతూరు ఎఎస్ పి పంకజ్ కుమార్ మీనా ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ సభ్యుడు ముచ్చిక ఐత మరియు మావోయిస్టు పార్టీ సభ్యురాలు మడకం హింగే సిపిఐ (మావోయిస్టు) పార్టీ కిష్టారం ఏరియా కమిటి, 8 ప్లటూన్, పార్టీ సభ్యుడు పనిచేస్తున్నాడని, చత్తీస్ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా, బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధి, దంతెస్పురం గ్రామస్తుడు అని,మరియు కుంట ఏరియా కమిటీ, కొంటా %ూఉూ% పార్టీ సభ్యురాలు అయిన మడకం సాంగే, ఛత్తీస్ఘడ్ రాష్ట్రం, సుక్మా జిల్లా, బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధి, కింద్రెల్పాడ్ గ్రామస్తురాలు అని తెలిపారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పరి వర్తన కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తున్నాయని, లొంగిపోయిన ఇద్దరు పాల్గొన్న నేర ఘటనలను వివరించారు. సరెండర్ రిహాబిలిటేషన్ పాలసీల ప్రకారం, లొంగిపోయిన తర్వాత ప్రశాంతమైన జీవితాన్ని గడపటానికి మడకం హింగే లకు మొత్తం ఒక్కొకరికి 1 లక్ష చొప్పున రివార్డ్ మరియు అర్హత ఉన్న అన్ని ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామని,అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని అదే విధంగా తమ కుటుంబ సభ్యులను అభివృద్ధి పథంలో నడిచే విధంగా తోడ్పాడాలని మావోయిస్టులకు పిలుపిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మావోయిస్టు పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలి అనుకొనేవారు స్వచ్ఛందంగాని, బంధుమిత్రుల ద్వార గాని తమ దగ్గర లోని పోలీసు సంప్రదించవచ్చు అని కోరారు .ఈ కార్యక్రమంలో సి ఐ టీ. దుర్గా ప్రసాద్, చింతూరు ఎస్. ఐ.పి. రమేష్, శ కె. ఎస్. మాథ్యు, ఇన్ స్పెక్టర్, సి కంపెనీ,42 బి. ఎన్ %జ్రాఖీ% మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

### పాడేరు శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారి ఆలయంలో భవానీ స్వాములతో ప్రత్యేక భజన కార్యక్రమం

పాడేరు, అక్టోబర్, 10, ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం ఆద్వర్యంలో పాడేరు పట్టణంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారి మాలధారణ చేసిన భవానీలతో గురువారం రాత్రి ప్రత్యేక పూజా భక్తి భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమం అనంతరం భవానీ స్వాములకు చద్ది అల్పాహారం ఏర్పాటు చేసారు.ఈ భజన కార్యక్రమానికి పట్టణంలో ఉన్న సుమారు నాలుగు వందలమంది వరకూ పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కొట్టగుల్లి రామారావు,ఉప్పల వెంకట రత్నం,శివ,ధర్మారావు, ప్రభాకర్ కాత్యాయని దంపతులు,పోతురాజు, సిద్ధనాతి కొండలరావు,మోహన్ ప్రసాద్ భాగ్యలక్ష్మి,దాసరి నాగు,బాబూరావు మరియు ఆధ్యాత్మిక బృందం సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా అంతర్జాతీయ బాలికల దినోత్సవ అవగాహన సదస్సులు




మధురవాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ హరీంధ్రర్ ప్రసాద్ ముఖ్య అతిదిగా బిల్ జంక్షన్ సమావేశ మందిరం నందు సమావేశం నిర్వహించారు. విశాఖ జిల్లాలో ప్రతీ వేయి మంది బాలురకు 942బాలికలు కలరని ఈ నిస్పత్తి సమానంగా ఉండేలా చూడాలని ఆరోగ్య సిబ్బందిని ఐసిడిఎస్, డిఈఓ కార్యాలయం మహిళా పోలీస్ సహకారంతో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిసి పిఎన్‌డిటి యాక్ట్ ప్రకారం ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రములన్ని కూడా లింగనిర్ధారణ పరీక్షలు చేయరాదని నిబంధనలు అతిక్రమించినచో కటినమైన చర్యలు తీసుకోనబడునని బాలికలు అన్ని రంగాలలోను ముందున్నారని కొనియాడారు. అక్టోబర్ 11, 2012 నుంచి ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈఏడాది గర్ల్స్ విజన్ ఫర్ ది ఫ్యూచర్ అనే థీమ్‌తో అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకొంటున్నాం ఆడపిల్లల పట్ల వివక్షతకు తావు లేకుండా ప్రతీ ఒక్కరూ కృషిచేసినప్పుడే ఆడా మగ వ్యత్యాసాలు తొలగిపోతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం జిల్లాలో గల ప్రభుత్వ పాఠశాల పిల్లలకు సేవ్ గర్ల్ చైల్డ్ ఆంశంపై వ్యాసరచన వ్యక్తత్వ పోటీలు పెయింటింగ్ పోటీలు మొదలగు వాటిపై నిర్వహించి జిల్లా విద్యాధికారి ఎల చంద్రకళ వారి సమక్షంలో విజేతల జాబితా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి నివేదించారు. దీని ప్రకారం వ్యాసరచన పోటీలో విద్యార్థులుకు నగదు బహుమతులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేసారు. తదుపరి ఐసిడిఎస్ పిడి డా.గొంప జయదేవి మాట్లాడుతూ అనాధ బాల బాలికలు ఎవరైన తమవద్దకు తీసుకు వచ్చినట్లయితే వారి సంరక్షణ తీసుకువచ్చినట్లయితే వారి సంరక్షణ బాధ్యతలు తీసుకుని శిశు గృహ కేంద్రాలలో వారిని చేర్పిస్తామని తెలియజేశారు.

## గజలక్ష్మీ అలంకరణలో శ్రీకనకమహాలక్ష్మీ

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

నగరంలోని బురుజుపేటలో వేంచేసిన శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారు శరన్నవరాత్రి మహోత్సవములుభాగంగా గురువారం శ్రీ అమ్మవారు గజలక్ష్మి అలంకారంలో గాజులపూజ నిర్వహించారు. నేటి అలంకరణకుగాను విజయవాడ వ్యాస్తవ్యులు ఆహ్వాన్ కన్వెన్షన్ వారు పవర్ పైయనీర్స్ అధినేత ఎ.రామిరెడ్డి 1,25,000లు చెల్లించి గాజులపూజలో పాల్గొనుట జరిగింది. శ్రీ గజలక్ష్మి అలంకరణకు అలరించిన పట్టుచీరలు లక్కి షాపింగ్ మాల్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ విశాఖ సమర్పించి యున్నారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్ని దర్శించి తరించియున్నారు. శుక్రవారం గజలక్ష్మి అలంకరణ లో గల గాజులపూజలో సమర్పించిన గాజులు భక్తులకు పంపిణీ చేయుట జరుగును. శుక్రవారం శ్రీఅమ్మవారు శ్రీ మహాలక్ష్మి అలంకారములో గల అమ్మవారికి శాఖాంభరిపూజ జరపడును. ఈకార్యక్రమంలో ఆలయ ఉపకమీషనర్ కార్యనిర్వహణాధికారి కెశోభారాణి, కార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్‌వి రమణ, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, వేదపండితులు అర్చకులు పాల్గొన్నారు.

## కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్‌లో దసరా సంబరాలు

### అమ్మవారి వేషధారణలతో అలరించిన చిన్నారులు -చెడుపై మంచి విజయం సాదించడమే దసరా : స్కూల్ ప్రిన్సిపాల్ డా.బి.సాయిలక్ష్మీ

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



కిడ్‌స గార్డెన్ పబ్లిక్ స్కూల్‌లో దసరా సంబరాలు ఘనంగా జరిగాయి. ఎంవిపి కాలనీ ఉషోదయ జంక్షన్ వద్ద గల స్కూల్ ఈసందర్భంగా పాఠశాల చిన్నారులు దుర్గాదేవి సరస్వతీదేవి కాళికాదేవి దేవతల వస్త్రాలంకరణలతో సంప్రదాయకంగా విచ్చేసి అందరినీ అబ్బుర పరిచారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సాయలక్ష్మీ మాట్లాడుతూ విజయదశమి మందరికి విజయాన్ని శుభాలను అదించాలని ముందు తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను అందించాలని తెలియజేశారు. దసరా అంటే విజయదశమి రోజును అసత్యంపై సత్యం పాపంపై పుణ్యం సాదించిన విజయంగా జరుపుకుంటారని అన్నారు. దసరాల పండుగ వర్షాకాలం ముగింపు అని అలాగే శరదృతువు ప్రారంభానికి గుర్తుగా పరిగణించబడుతుందన్నారు. విజయదశమి రోజున నీలకంఠుడు అనే పక్షిని చూడటం శుభప్రధంగా బావిస్తారని పేర్కొన్నారు. స్కూల్ ఆధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

## ప్రపంచ దంత వైద్యుల దినోత్సవం

### ఏఐ ఆధారిత పర్సనలైజ్ వీడియోలతో వేడుక చేసుకుంటున్న సెన్సోడైన్

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

హౌస్ ఆఫ్ హేలియన్ గ్లాక్సో స్మిత్‌క్లైన్ కన్స్యూమర్ హెల్త్‌కేర్‌గా వ్యవహరించేవారు కు చెందిన ఓరల్ కేర్ బ్రాండ్ సెన్సోడైన్ ఏఐ శక్తిని ఉపయోగించి దేశవ్యాప్తంగా దంత వైద్యుల పర్సనలైజ్ వీడియోలను రూపొందించేందుకు ఒక వినూత్న డిజిటల్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈఏఐ చొరవలో దంత వైద్యులను డాక్టర్స్ ఆఫ్ జామ్‌గా నిలిపే లక్ష్యంతో దంతవైద్యులతో 3800 పర్సనలైజ్ వీడియోలను రూపొందించనున్నారు. ఈఆలోచనాత్మక చర్య యూట్యూబ్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ లను ఉపయోగించి ప్రచారం చేయనున్నారు. మెట్రోలు చిన్న నగరాలు పట్టణాలలో లక్ష్యంగా దాదాపు 38మిలియన్ల వ్యూస్ ఎక్కువ మందిని చేరుకునేందుకు 800కి పిన్‌కోడ్‌లలో వ్యూహాత్మకంగా పంపిణీ చేయనున్నారు. ప్రజలు ఆరోగ్యకరమైన సంతోషకరమైన జీవితాలను గడపడంలో దంతవైద్యులు పోషించే కీలక పాత్రను సెన్సోడైన్ అర్థం చేసుకున్నామని. ప్రతి దంతవైద్యునికి సహకారాన్ని అందిస్తూ పర్సనలైజ్ వీడియో నివాళి లతోపాటు సెన్సోడైన్ నాలుగు లఘు చిత్రాలను కూడా విడుదల చేసింది. పర్సనలైజ్ వీయియోలను సృష్టించడం ద్వారా మేము ప్రతి దంతవైద్యునికి సహకరిస్తాం అని అందించింది.

## యూత్ ఫ్యాషన్లకు నిలయం స్ట్రాచ్ షోరూం



### హీరో ఉపేంద్ర చేతులమీదుగా ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం మద్దిలపాలెం జాతీయ రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్ట్రాచ్ షో రూం వస్త్ర దుకాణాన్ని హీరో కంచర్ల ఉపేంద్ర గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ యువత అభిరుచులకు పెట్టింది పేరు స్ట్రాచ్ షో రూం అని కొనియాడారు. ఇక్కడి వస్త్రాలు చాలా బాగున్నాయి అన్ని వెరైటీల దుస్తులు ఇక్కడ అందుబాటులో వున్నాయి అని పేర్కొన్నారు. విశాఖలో మరిన్ని దుకాణాలు ఏర్పాటు చేయాలి అని ఆకాంక్ష వ్యక్తం చేశారు. షోరూం యజమాని దీపక్ వసిష్ట్ మాట్లాడుతూ విశాఖలో తమకు ఇది మూడవ బ్రాంచ్ అని తెలిపారు. పురుషులకు అన్ని రకాల దుస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆఫర్లు ప్రకటించడం జరిగింది అన్నారు. వినియోగదారులు పర్యాటకులు ఈ ఆఫర్ల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పురుషులకు అవసరమైన దుస్తుల అందుబాటులో ధరల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. యువత అభిరుచికి అర్థం పట్టేలా పలు రకాల ఫ్యాషన్ దుస్తులు విక్రయిస్తున్నాం. ఈకార్యక్రమంలో ఏపీ మా అధ్యక్షుడు బయ్యా శ్రీనివాస్, షోరూం సిబ్బంది , వినియోగదారులు పాల్గొన్నారు.

### జెఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ నూతన శాఖ ప్రారంభం

అల్లిపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

జెఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరులో తన కొత్త శాఖను ప్రారంభించి నట్లు వెల్లడించింది పవర్‌పేటలో ప్రాంతంలో ఉన్న ఈ శాఖ, జెఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ కు ఏపీలో 10వ శాఖ కాగా భారతదేశంలో 126వ శాఖ ఈ వ్యూహాత్మక విస్తరణ దక్షిణ భారతదేశంలో కంపెనీ కార్యకలాపాలను మరింత బలపరుస్తుంది ఇది సరసమైన గృహ రుణాలను విస్తృత శ్రేణి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలనే దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది సీనియర్ అధికారుల సమక్షంలో జెం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ ఎండి మనీష్ షేత్ ఈ కొత్త శాఖను ప్రారంభించారు.

### జీ తెలుగు కుటుంబం అవార్డ్స్

ఆరిలోవ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఎదురులేని ప్రయాణంలో ఛానల్ ఉన్నతికి తమవంతు కృషి చేస్తున్న ప్రతిభావంతులైన నటీనటులు, కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు.. అందరినీ గౌరవిస్తూ అందించే సత్కారమే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ అని ప్రతిష్ఠాత్మ జీ తెలుగు కుటుంబం అవార్డులను అందుకుని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహించారని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ ఏడాది మరింత వైభవంగా జరిగిందని, జీ తెలుగు తారలు, టాలీవుడ్ ప్రముఖులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం ఈ నెల 12వ తేదీన సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు.

### హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బత్తుల తాతయ్యబాబు ప్రమాణస్వీకారం

విశాఖపట్నం అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ (హౌసింగ్ కార్పొరేషన్) చైర్మన్‌గా గురువారం విజయవాడ నిర్మాణ భవన్ లో ప్రమాణస్వీకారం చేసిన అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబుని ఆయన ఛాంబర్‌లో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కలిసిన ఎమ్మెల్యే విజయకుమార్

7వ పేజీ తరువాయి..

ద్వారా ట్రాగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు యూనాధ్రి కాలువ, ముఖ్యమైన పనులపై సుదీర్ఘంగా చర్చించి నిధులు మంజూరు చేసే ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## హరేకృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో రావణవధ ఘట్టం



ఆనందపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠ మందిర ప్రాంగణంలో దసరా ఉత్సవాలలో భాగంగా 12న సాయంత్రం రావణ వధ ఘట్టాన్ని నిర్వహించను న్నామని హరేకృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధి శ్యామ మాధవ దాస తెలిపారు. గురువారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వివరాలను వెల్లడించారు. మొదటిసారిగా విజయ దశమి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పేలుడు బాణాసంచితో తయారు చేసిన 20 అడుగుల ఎత్తుగల రావణ వధ ఘట్టాన్ని నిర్వహించనున్నమని తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ మాధవదాస మాట్లాడుతూ త్రేతాయుగంలో విజయదశమి నాడు ఆ దశానన రావణునిపై శ్రీరామచంద్రుడు సాధించిన విజయానికి సంకేతంగా ఉత్తరాది రాష్ట్రాలలో ఈ ఉత్సవమును అత్యంత వైభవంగా జరుపుకుంటారనీ వివరించారు. రామ అష్టోత్తర హెూమము, సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీరామలీలా ప్రవచనం, మహ మంగళ హారతి, తీర్థ ప్రసాదాల వితరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని శ్యామ మాధవ దాస కోరారు.

## దుర్గతులను రూపు మాపే శక్తిస్వరూపిణి కనక దుర్గమ్మగా భక్తులకు దర్శనం

### ఆలయ ధర్మ కర్త సనపల కీర్తి ఆధ్వర్యంలో మహా అన్నదానం -అమ్మవారి ప్రసాదం కొరకు వేలాదిగా తరలివచ్చిన భక్తజన సంద్రోహం

మాధవధార, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మాధవధార, సీతాన్నాగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనక మహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం కనక దుర్గమ్మ దేవిగా భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో పెద్ద ఎత్తున్న భక్తులు చేరుకొని పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ ధర్మకర్త, 39వ వార్డు మాజీ కార్పొరేటర్ కుమారుడు సనపల కీర్తి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున్న అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ అన్నసమారాధన కార్యక్రమంనకు శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, వెస్ట్ డివిజన్ ఏసీపీ అన్నెపు నరసింహ మూర్తి, ఎయిర్‌పోర్ట్ సీఐ చక్రధర్, కళా హాస్పిటల్ అధినేత డా.పైడి వెంకటరమణ, పూర్వ విద్యార్థుల కమిటీ చైర్మన్ సనపల బంగార్రాజు, పలువురు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్నసమారాధన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా సనపల కీర్తి ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున్న ఉత్సవాలు నిర్వహించి, అన్నసమారాధన ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మ కర్త సనపల కీర్తి మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడ పెద్ద ఎత్తున్న ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని, దుర్గతులను రూపు మాపే శక్తిస్వరూపిణి కనక దుర్గమ్మగా అని, ఈరోజు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారని, శరన్నవరాత్రుల్లో ప్రజలు అత్యంత భక్తి నిష్టలతో దుర్గామాతను పూజిస్తారని రోజుకో అలంకరణతో అమ్మవారికి ఇష్టమైన పుష్పాలతో పూజించడం జరుగుతుందని, ఈరోజు అమ్మవారిని భక్తి శ్రద్దలతో పూజించిన వారు శత్రువులపై విజయం సాధిస్తారు అని అన్నారు. ఈ సందర్భంగా సుమారు 3000మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున్న అన్నదానం చేయడం జరిగిందని ఆలయంనకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని సనపల కీర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొని పూజలు నిర్వహించారు.



## పలు గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు

ఆనందపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వెంకటాపురం, ఆనందపురం ఎస్సీ, బీసీ కాలనీల్లో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలకు వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలు నిర్వాహణకు పదివేల రూపాయలు చొప్పున రూ.20 వేలను విరాళంగా అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెంకటాపురంలో స్థానిక యువత సుంకరి శివ, దొంతల కనకరాజు, ఇల్లాపు వెంకట్, ముడసల శ్రీను ఆనందపురం ఎస్సీ బీసీ కాలనీలో ఫ్రెండ్స్ ఎవెర్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బాల్యం విద్యాభ్యాసంలో అధ్యాపకులు వినూత్న బోధన చేపట్టాలి


### జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గల బాల్యం విద్యా కేంద్రాల్లో బాల్యం విద్యార్థినీ విద్యార్థులను ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేసేలా వినూత్నమైన పద్ధతిలో సృజనాత్మకత కలిగేలా బాల్యం అధ్యాపకులు విద్యా బోధన చేపట్టాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన రేసపువానిపాలెం జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రంలో బాల్యం విద్యా బోధన అభ్యాస సామాగ్రి తయారిపై అక్టోబర్ 9, 10 తేదీల్లో రెండు రోజులు బాల్యం అధ్యాపకుల కొరకు నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ 2024 - 2025 ఆర్థిక సంవత్సరంనకు గాను బాల్యం విద్యా కేంద్రాలలో నమోదు అయిన 3 నుంచి 5సం.ల వయస్సు ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలు, పాటలతో కూడిన విద్యా భోదన అందించేందుకు గాను బోధనా అభ్యాస సామాగ్రి తయారు చేసేందుకు గాను ప్రణాళిక సదస్సు అక్టోబర్ 9, 10 తేదిలలో రేసపువాని పాలెం జి.వి.ఎం.సి బాల్యం విద్యా కేంద్రాలలో 37 బాల్యం విద్యా కేంద్రాల నుంచి బాల్యం అధ్యాపకులతో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం తక్కువ ఖర్చుతో విద్యార్థులకు ఉత్తమమైన, ఆకర్షితమైన పూర్వ ప్రాథమిక విద్యను అందిచే బోధనా సామాగ్రి తయారు చేసి అందిచటం, తయారు చేసిన సదరు టీచర్ లెర్నింగ్ మెటీరియల్ ఒక కేంద్రం నుంచి వేరే కేంద్రమునకు మార్పిడి పద్దతిలో తీసుకొని 3 నుంచి 5సం.ల వయస్సు ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వినూత్నమైన పద్దతిలో బోధన అందించి ప్రాథమిక విద్యకు సంసిద్ధం చెయ్యడం ఈ కార్యక్రమంలో వివరించడం జరిగిందన్నారు. బాల్యం విద్య కేంద్రాలలో విద్యార్థిని, విద్యార్థులకు భోదనా పరంగా ఈ కార్యక్రమం చాలా సహాయ పడుతుందని ఆయన తెలిపారు. ఇదే కాకుండా చిన్న పిల్లలు మొబైల్ ఫోన్, టీవీలకు ఆకర్షితులు కాకుండా వారిలో పూర్వ ప్రాథమిక విద్యపై సృజనాత్మకత పెరిగే విధంగా విద్యా బోధన చేపట్టాలని బాల్యం అధ్యాపకులకు తెలియపరుస్తూ, బాల్యం విద్యార్థినీ, విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యను బోధించాలని అదనపు కమిషనర్ వారికి ఆదేశించారు. అనంతరం బాల్య అధ్యాపకులు తయారుచేసిన టీచర్స్ లెర్నింగ్ మెటీరియల్ను తిలకించి పరిశీలిస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ బాల్యం విద్యా పథకం సహాయకులు ఆవుపాటి మోహన్ కుమార్, పలువురు బాల్యం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వేళ ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు.. 8బస్సులు సీజు



మాధవధార, అక్టోబర్ 10, ప్రభాతవార్త

దసరా పండుగ సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసి 8 బస్సులను సీజు చేయడం జరిగిందని ఉపరవాణా కమీషనర్ ఆదినారాయణ తెలిపారు. బుధవారం, గురువారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేటు బస్సులపై ఎన్ఏడి జంక్షన్, గంభీరం, అగనంపూడి ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి 8 బస్సులను సీజు చేయడం జరిగిందని ఈ తనిఖీలు కొనసాగుతాయని అన్నారు. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు బుచ్చి రాజు, గణేష్ రెడ్డి, మాధవి, రాజారావు, రంగరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహాలక్ష్మి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

విశాఖపట్నం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఓల్డ్ టౌన్‌లో కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల 147 ఏళ్ళ పురాతన కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం అమ్మవారిని శ్రీమహాలక్ష్మి రూపంలో అలంకరణ చేసి భక్తులకు దదర్శనం కలిగించినట్లు దేవస్థాన సంఘ అధ్యక్షులు అరిశెట్టి దినకర్, కార్యదర్శి పెనుగొండ కామరాజు తెలిపారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున అమ్మవారి మూలవిరాట్ కు పాలు, పెరుగు, గంధం, తేనే వంటి 108 రకాల ద్రవ్యములు వివిధ రకాల పండ్లు రూపంలతో ప్రత్యేక అభిషేకం చేసి అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా శ్రీమహాలక్ష్మి రూపంలో అలంకరించి స్వర్ణవస్త్ర సహిత సకలాభరణములు, 108 స్వర్ణపుష్పములతో నివేదన గావించారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో సుమారు ఆరు కేజీల, స్వర్ణభరణముల, బంగారు చీర, బంగారు కిరీటం, బంగారు బిస్కెట్లు, పది కేజిల వెండి వస్తువులు వెండి బిస్కెట్లు తో పాటు నాలుగు కోట్లు విలువ చేసే భారతీయ కరెన్సీ ఒక రూపాయి,రెండు రూపాయలు, ఐదు రూపాయలు, పది రూపాయలు, 20 రూపాయలు, 50 రూపాయలు, వంద రూపాయలు, కరెన్సీ నోట్లు తో చేసిన అలంకరణ చూసి భక్తులు తన్మయత్వం చెందారు. గర్భగుడి మొత్తం ధనాగారం గా మార్చివేసిన వైనం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శరన్నవరాత్రుల ఉత్సవ కమిటి చైర్మన్ లు కడిమిశెట్టి వెంకటరమణ, వెదుళ్ళపల్లి శ్రీనివాసరావు, పూసర్ల సంజీవి మాట్లాడుతూ గత 22 ఏళ్ళ నుంచి శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో అమ్మవారికి మహాలక్ష్మి అవతార రూపంలో కరెన్సీ నోట్లు ,బంగారు ,వెండి ఆభరణాలతో అలంకరణ చేయడం జరుగుతుందని చెప్పారు. భక్తులు స్వయంగా అందజేసిన సోమ్ముతో ఈ అలంకరణ చేసినట్లు ఒక రోజు తరువాత ఆ సోమ్ము భక్తులకు వాపసు చేస్తామని చెప్పారు. ఆ విధంగా తమ సోమ్ము అమ్మవారి అలంకరణలో ఉంచినట్లయితే వ్యాపాయులకు తమ వ్యాపార అభివృద్ధి ,సామాన్య ప్రజానీకానికి ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని తెలిపారు. అనంతరం దేవస్థాన ఆస్థాన మండపంలో మహిళా విభాగం సభ్యులు దేవీ భాగవతం, బాల త్రిపుర సుందరి దేవి జపం, లలితా సహస్రనామ పారాయణం చేసారు.

## విశాఖ హనీ ట్రాప్ కేసు

7వ పేజీ తరువాయి

గుర్తించారు. వరుసగా ఫిర్యాదులు రావడంతో జెమీమా మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.

### జాయ్ జెమిమ హనీ ట్రాప్ కేసులో వెలుగు చూస్తున్న కొత్త కోణాలు..

జాయ్ జెమిమ హనీ ట్రాప్ కేసులో తవ్వే కొద్ది కొత్త విషయాలు బయటపడుతున్నాయి. హనీ ట్రాప్ కేసు గుట్టు రట్టు అవ్వడంతో ఒక్కొక్కరిగా బాధితులు. పోలీస్ స్టేషన్‌కు క్యూలు కడుతున్నారు. తాజాగా మరో కొత్త విషయం బయటకు వచ్చింది. పది నెలల క్రితమే కాఫీ షాప్‌కు సంబంధించిన ఒక వ్యాపారవేత్తను ట్రాప్ చేసింది. అతడి కాఫీ షాప్‌కి వెళ్లిన జెమీమా.. తనను తాను డిజిటల్ క్రియేటర్‌గా పరిచయం చేసుకుంది. కాఫీ షాప్‌కు డిజిటల్ మార్కెటింగ్ చేస్తామంటూ అతడితో పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ప్రేమగా ఉంటున్నట్లు నటించింది. ఆ తర్వాత అతడిని బెదిరించి డబ్బులు వసూలు చేయడంతో పాటు అతడిని వేధించడం మొదలు పెట్టింది.తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసింది. అందుకు ఆయన నిరాకరించడంతో తన దగ్గరున్న ఫొటోలతో చూపి అతడిని బెదిరించింది. అంతేకాదు అతడిపై కేసు కూడా నమోదు చేయించింది. పోలీసులు విచారణ చేస్తున్నా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదంటూ పోలీసులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చింది. కమిషనర్ ను కూడా సంప్రదించింది. అతడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే తాను ఆత్మహత్య చేసుకుంటానంటూ పోలీసులకు సైతం ఝలక్ ఇచ్చింది.ఈ నేపథ్యంలో హనీ ట్రాప్ కేసులో విచారణను పోలీసులు ముమ్మరం చేశారు. పెళ్లైన యువకులనే కాకుండా అనేకమంది వ్యాపారవేత్తలను సైతం జెమీమా మోసగించినట్లు పోలీసులు గుర్తించారు.

### తాజాగా విశాఖలో వెలుగులోకి మరో ఘటన

జాయ్ జెమిమ హనీ ట్రాప్ కేసులో తాజాగా విశాఖలో మరో ఘటన వెలుగు చూసింది. మురళీనగర్ ఎన్జీవోస్ కాలనీకి చెందిన ఓ యువతి ఇన్స్టాగ్రామ్‌ద్వారా ఎస్ఆర్ఎస్ఐ యువకుడితో పరిచయం పెంచుకుంది. ప్రేమిస్తున్నట్టు మాయమాటలు చెప్పి నిలువునా ముంచేసింది. ఆమె నుంచి తప్పించుకున్న యువకుడు భీమిలి పోలీసులను ఆశ్రయించాడు. తీగ లాగితే అసలు డొంకలు కదిలాయి. షీలానగర్‌కు చెందిన ఓ కుటుంబం కొంతకాలంగా అమెరికాలో ఉంటోంది. ఇన్స్టా ద్వారా వారి కుమారుడితో మురళీ నగర్ ఎన్జీవోస్ కాలనీకి చెందిన కొరుప్రోలు జాయ్ జెమీమా పరిచయం పెంచుకుంది.బాధిత యువకుడి ద్వారా షీలానగర్ లోని వారి చిరునామా తెలుసుకుంది. అతని తల్లిదండ్రులు షీలానగర్లో ఉన్నప్పుడు వారి ఇంటికి వెళ్లి కొన్ని రోజుల పాటు తమ అబ్బాయి స్నేహితురాలినని మంచి అమ్మాయిగా నటించింది. పెళ్లి చేసుకుంటానని అడగ్గా అతని తల్లిదండ్రులు నిరాకరించారు. ఇక, ఆ తర్వాత కాలంలో అమెరికాలో తల్లిదండ్రుల వద్ద ఉంటున్న బాధిత యువకుడిని మాయ మాటలు చెప్పి విశాఖకు రప్పించింది. ఎయిర్‌పోర్ట్ నుంచే యువకుడిని మురళీనగర్‌లోని తన ఇంటికి తీసుకువెళ్లి బంధించింది. మత్తు పదార్థాలు కలిపిన జ్యూస్లు.. ఇతర డ్రింక్స్ ఇచ్చి పెర్ఫ్యూమ్ స్ప్రే చేస్తూ మైకంలో ఉన్నప్పుడు దగ్గరగా ఉన్నట్లు ఫొటోలను తీయించింది. వాటితో ఆ యవకుడిని బ్లాక్మెయిల్ చేసింది. యువకుడు తన తల్లిదండ్రులకు చెప్పిపెళ్లికి ఒప్పిస్తానన్నా వినిపించుకోకుండా జెమీమా.. తన సహచరులతో కలిసి తరచూ బెదిరించేది. ఈ క్రమంలో ఇటీవల భీమిలిలోని ఒక హెూటల్లో బలవంతంగా నిశ్చితార్థం చేసుకుని.. యువకుడితో రూ.5 లక్షల వరకు ఖర్చు చేయించింది. యువకుడి ఫోన్ బ్లాక్ చేసి, నిశ్చితార్థం, వారు దగ్గరగా ఉన్న ఉన్న ఫొటోలు చూపించి.. మురళీనగర్‌లోని తన ఇంట్లో మళ్లీ నిర్బంధించింది. తనను పెళ్లి చేసుకోకపోతే ఈ ఫొటోలతో పోలీస్ కేసులు పెట్టించి అమెరికా వెళ్లకుండా చేస్తానని అతని వద్ద డబ్బులు కాజేసింది. ఆమె ఇంటి నుంచి అతను ఒకసారి పారిపోయేందుకు ప్రయత్నించగా సహచరులతో కలిసి కత్తితో చంపడానికి ప్రయత్నించింది. ఆమె సహచరులు కూడా జెమీమాను పెళ్లి చేసుకోకపోతే చంపేస్తామని బెదిరింపులకు దిగేవారు. ఎట్టకేలకు ఈ నెల 4వ తేదీన బాధిత యువకుడు ఆమె నుంచి తప్పించుకుని భీమిలి పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు మురళీనగర్ లో జెమీమాను అదుపులోకి తీసుకుని ఆమె నుంచి ల్యాప్టాప్, ట్యాబ్,మూడు ఫోన్లు, కారు సీజ్ చేశారు. శనివారం అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. గతంలో కూడా జెమీమా, ఆమె స్నేహితులు ధనవంతుల అబ్బాయిలను ప్రేమ పేరుతో ట్రాప్ చేసి భారీగా డబ్బులు వసూలు చేసినట్టు బాధిత యువకుడు పోలీసులకు తెలిపాడు. జెమీమా స్నేహితులపై కూడా చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## కంపు కొడుతున్న వీధులు.. పేరుకుపోతున్న చెత్త

(విశాఖపట్నం - ప్రభాత వార్త)

స్మార్ట్ విశాఖలో స్వచ్ఛతే కరువైంది. మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో వీధులు కంపు కొడుతున్నాయి. ఇంటింటి నుంచి సేకరించి డంపింగ్ యార్డుకు చేరాల్సిన చెత్త వీధుల్లో, కూడళ్లలో కుప్పలుగా పేరుకుపోతోంది. ఎటు చూస్తే అటు పేరుకుపోయిన చెత్త కుప్పలు. ముక్కుపుటాలు అదిరి పోయే దుర్గంధం, చెత్త కుండీలు నిండిపోయి రోడ్డుపై చెల్లా చెదురుగా పడి ఉన్న చెతను పందులు, వీధి కుక్కలు మరింత చిందరవందర చేస్తుండడంతో ఆ దారిలో వెళ్లాలంటేనే భయమేస్తోంది. పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. ఇక్కడ ప్రతి రోజు చెత్తకుప్పలే దర్శనమిస్తుంటాయి. జీవీఎంసీ శానిటేషన్ విభాగం నిర్లక్ష్యం కారణంగా రోజుల తరబడి చెత్త పెద్దఎత్తున తిష్ఠ వేయడంతో భరించరాని దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెత్త కుప్పల వద్దకు కుక్కలు, పందులు, పశువులు చేరి చెల్లాచెదురు చేస్తుండడంతో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయి. చెత్తంతా రహదారుల పైకి చేరడంతో రాక పోకలు సాగించేందుకు పాదచారులు, వాహనదారులు ముక్కులు మూసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. చెత్త మూలంగా దోమలు, ఈగలు వృద్ధి చెంది ఇళ్లలోకి ప్రవేశిస్తుండడంతో ఎక్కడ అంటు వ్యాధులు, జ్వరాలు ప్రబలుతాయోనని ప్రజలు భీతిల్లుతున్నారు. అందరికన్నా ప్రభుత్వ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు చెత్త ద్వారా వచ్చే దుర్గంధం వలన ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా శ్వాస కోస సమస్యలకు గురవుతున్నారని చిన్నారులు పేర్కొంటున్నారు. ఇలాగే కొనసాగితే అంటు వ్యాధులు విజృంభించి విశాఖ రోగ నగరంగా మారే ప్రమాదముందని, ఇది విపత్కర పరిణామాలకు దారి తీసే ప్రమాదముందని ప్రజారోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ, 25వ వార్డు, సీతమ్మపేట, రాజేంద్ర నగర్, దుర్గా గణపతి ఆలయం వెనుక, ప్రభుత్వ మున్సిపల్ పాఠశాల ఎదురుగా చెత్తకుండీలను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన జీవీఎంసీ శానిటేషన్ సిబ్బంది వారాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడంతో దోమలు, క్రిమికీటకాలు వ్యాపంచి స్థానికుకులు రోగాల బారిన పడుతుండడం ఆందోళన కలిగించే విషయం. ఈ సమస్యపై జివియంసి శానిటేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకో వడంలేదంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై చెత్తాచెదారం పెరుకు పోవడంతో నడవలేని పరిస్థితి గోచరిస్తుంది, అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్ పారిశుధ్య సమస్యపై దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకొంటున్నారు.

## తమ 6వ యువి స్పేస్ స్టేషన్‌ను ప్రారంభించిన అల్ట్రావయొలెట్




విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

విశాఖలోని తమ సరికొత్త యువి స్పేస్ స్టేషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను ప్రారంభించడం ద్వారా ఏపీలో అల్ట్రావయొలెట్ తమ కార్యకలాపాలను ప్రారంభించిది ఈ సౌకర్యం అల్ట్రావయొటెల్ విస్తరణ ప్రయాణంలో 6వ ప్రధాన కేంద్రంగా నిలుస్తుందని అల్ట్రావయొలెట్ వ్యవస్థాపకుడు నారాయణ్ సుబ్రమణ్యం చెప్పారు. బెంగళూరులోని ఫ్లాగ్‌షిప్ సెంటర్‌తో ఇది చేరడంతో పాటుగా పూణే అహ్మదాబాద్ కొచ్చి హైదరాబాద్‌లలో ఇటీవల ప్రారంభమైన అల్ట్రావయొలెట్ కార్యకలాపాలను ప్రారంబించనుందన్నారు. విశాఖలో నికొత్త యువి స్పేస్ స్టేషన్ అధిక పనితీరు గల ఎఫ్ 77మాఖ్ 2 ఎలక్ట్రిక్ మోటర్ సైకిల్‌ను విస్తృత శ్రేణిలోని పరిచయం చేస్తుందన్నారు. పూర్తి 3ఎస్ కేంద్రంగా పనిచేస్తుందని విక్రయాలు సేవలు విడిభాగాలను ఇది అందించనుందన్నారు. బెంగళూరులోని అల్ట్రావయొలెట్ ప్రధాన కార్యాలయం నుంచి ఆధునాతన డిజిటల్ డయోగ్నోస్టిక్ ప్రత్యక్ష సాంకేతిక మద్దతును సైతం కలిగి ఉందన్నారు.

## ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులలో..

7వ పేజీ తరువాయి..

కమిటీ సభ్యులు తెలియజేసిన విషయాలపై చర్యలు తీసుకుంటామని పౌర హక్కులు దినోత్సవాలకు కమిటీ సభ్యులకు సమాచారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో ముందుగా జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి కె.రాజేశ్వరి జిల్లాలో పెండింగుకేసులు విరాలను తెలియజేసారు. గత సమావేశంలో చర్చించిన సమస్యలపై తీసుకున్న చర్యలను కేసులువారీగా తెలియజేశారు. విచారణలో 85కేసులు పిటి కేసులు 293 పెండింగు కలదన్నారు. కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ కేసులపై తీసుకున్న చర్యలు రిపోర్టులను కమిటీ సభయలకు ముందుగా అందించాలని కోరారు. ప్రభు త్వం కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వసతి గృహాలలో మౌళిక సదుపాయాలు కొరత తీవ్రంగా ఉందని ఎలక్ట్రికల్ షాక్ మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రహరీ గోడలు మరుగుదొడ్లు లేకపోవడం మూలంగా విద్యార్థినలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇతర సభ్యులు మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులకు అపసరమైన కులధృవపత్రాలను మంజూరు చేయాలన్నారు. కేసుల విషయమై పోలీసు స్టేషనుకు వెళ్లినప్పుడు కమిటీ సభ్యులకు తగిన ప్రాధాన్యత కల్పిం చాన్నారు. కళాశాలలో డ్రగ్ వినియోగం పెరుగుతుందని దానివలన విద్యార్థుల భవిష్యత్తు పాడవడమే కాకుండా ఆడపిల్లలు బడిమానివేసే పరిస్థి తులు నెలకొంటున్నాయని వాటిపై పోలీసు వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జాయంటు కలెక్టరు ఎం.జాహ్నవి జిల్లా ఎస్‌పి ఎం.దీపిక, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి రెవిన్యూ డివిజనల్ అధికార్లు వివి రమణ, షేక్ ఆయిషా, డిఎస్‌పిలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమణమూర్తి డిఐపిఆర్ఒ కెజఇంద్రావతి, కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు, కె.అప్పారావు, జి.మరియమ్మ కెజవెంకట రమణ, బి.అప్పారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

7వ పేజీ తరువాయి..

బి.రామారావు మానసిక రోగుల హక్కులు, వాటిని కాపాడడంలో సంబందిత శాఖల బాధ్యతలు వివరించారు. అక్టోబర్ 4వ తేదీ నుంచి జరుగుతున్న మానసిక ఆరోగ్య వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. వీటిలో భాగంగా పలు అవగాహన కార ్యక్రమాలు వైద్యవిద్యార్థులు నర్సింగ్ విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర వైద్య కళాశాల మానిసిక ఆరోగ్య విభాగం అధిపతి డా.డి విజయలక్ష్మి ప్రభుత్వ మానసిక ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా.కెవి రామి రెడ్డి, విశాఖ మానసిక వైద్యుల సంఘం అధ్యక్షురాలు డా.ఎం.విజయలక్ష్మీ కార్యదర్శి డా.ఎన్ ప్రసన్నకుమార్, ఆసుపత్రి వైద్యులు నర్సింగ్ సిబ్బంది, పలు కళాశాలల నర్సింగ్ విద్యార్థులు రోగులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెరగాలి

## - డిసిసిబి మాజీ చైర్మన్ చనమల్లు



నెల్లిమర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెరగాలని జనసేన పార్టీ నాయకుడు, డిసిసిబి మాజీ వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ అన్నారు. స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో జరుగుతున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్స వాల్లో ఆయన గురువారం పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తన స్వంత సొమ్మును వెచ్చించి పూజా కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు ఉచితంగా పుస్తకాలను, పెన్నులను, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చనమల్లు మాట్లాడుతూ చిన్నారుల్లో ఈ వయసులోనే భక్తి భావం పెరిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. దైవ భక్తి ఉన్న వ్యక్తుల జీవితం సాఫీగా, ఆనందంగా వెళ్తుందని అన్నారు. ఆధ్యాత్మిక చింతన వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. దేవీ నవరాత్రి ఉత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్న కమిటి ప్రతినిధులను చనమల్లు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ,జనసేన పార్టీల నాయకులు లెంక అప్పలనాయుడు, జనా ప్రసాద్, సంచాన శ్రీనివాసరావు, అప్పికొండ రవికుమార్, పలిశెట్టి దొరబాబు, కొండేటి రమేష్, బయిరెడ్డి కళ్యాణ్‌చక్రవర్తి, తివనాని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు తమంతట తాను నిర్ణయాలు తీసుకునే దిశగా పొలంబడి



పాచిపెంట, అక్టోబర్ 10 ప్రభాతవార్త : వివిధ పంటల యాజమాన్య పద్దతులపై అవగాహన కల్పించి రైతు తమంతట తానుగా నిర్ణయాలు తీసుకునే దిశగా చేయడమే పొలంబడి లక్ష్యమని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో ఏజెన్సీ గిరిజన పంచా యతీ లైను పెద్ద కందూరు రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులను ముందుగా ఎఫ్‌పిఓతో రిజిస్ట్రేషన్ చేయించి తరువాత ఏపీ ఎస్ఒపిసిఎతో రిజిస్ట్రేషన్ చేయించి ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా ఎలాంటి పురుగు మందులు అవశేషాలు లేని పంటలకు అధిక ధర కల్పించడమే అంతిమంగా పొలంబడి లక్ష్యమని దీనికోసం రైతులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఏజెన్సీ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించి రైతుల నమోదు నువ్వు పూర్తి చేసి వారి ఉత్పత్తులను పరీక్షలు చేసి అనంతరం ఎలాంటి పురుగు ముందుల అవశేషాలు లేనట్లయితే ఆయా రైతులకు సర్టిఫికేట్లు ఇవ్వబడతాయని తెలిపారు. అలాగే అధిక రసాయన ఎరువుల వల్ల వానపాములు ఎలా చనిపోతాయో చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు భారతి కిరణ్ ప్రకృతి సేద్య సిబ్బంది సురేష్, విజయ్, శతాబి సర్పంచ్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలి



కొత్తవలస, అక్టోబర్ 10 ప్రభాతవార్త : దివ్యాంగుల సేవలో సమాజంలో ప్రతీ ఒక్కరూ ముందుండాలని దివ్యాంగులకు సేవల పాల్గొనే అవకాశం కొంతమందికి ఉంటుందని మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి డాక్టర ఎస్.విజయచందర్ అన్నారు. గురువారం స్థానిక ఆంజనేయపేటలో ఉన్న చైతన్య మానసిక వికలాంగుల ఆశ్రమంలో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ మానసిక వికలాంగుల ఆరోగ్య దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి దివ్యాంగుల పిల్లలకు సేవ చేయడం చాలా అదృష్టమని ఆ అవకాశం కొంతమందికి దక్కుతుందన్నారు. ప్రత్యేకంగా ఇటువంటి పిల్లలకు సేవలు చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు బొజంకి సన్యాసిరావు, న్యాయవాదులు డి.శ్రీనివాస్, జి.ఎస్.నాయుడు, జి.వెంకట రమణ, గవర కృష్ణ, ఎస్.శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.


# గ్రామ సందర్శన కార్యక్రమం



చీపురుపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : గ్రామాలలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే గ్రామ సందర్శన సభల ముఖ్య ఉద్దేశ్యమని చీపురుపల్లి మండల ప్రత్యేక అధికారి జిల్లా విపత్తుల నిర్వహణ డిప్యూటీ కలెక్టర ఎం.రాజేశ్వరి అన్నారు. గురువారం గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇటకర్లపల్లి గ్రామంలో అధికారులతో గ్రామ సందర్శన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో శాఖలవారీగా అధికారులను ప్రగతిపైన ప్రశ్నించారు. అదేవిధంగా గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కరించుటకు ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. గ్రామానికి సంబందించిన తాగునీరు మురికి కాలువలు రోడ్లు తదితర సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని, అదేవిధంగా రైతులకు సంబందించి ఏమైనా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఈవోపిఆర్‌డి సురేష్, వివిధ శాఖాధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పండగ పూట ఆకాశాన్ని అందుతున్న ధరలు

గరివిడి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : దసరా పండుగ ముందు నిత్యావసర ధరల అవకాశాన్ని అంటాయి. పండక్కిఅవసరమైన సరుకులు కొంటామంటే ధరలు మండి పోతుండ టంతో సామాన్యులు పరిస్థితి దయనీయమైంది బియ్యం, చింతపండు, పప్పుల, నూనెన మిర్చి ధరలు కొండెక్కాయి. మరో వైపు కూరగాయల ధరలు సైతం పెరగడంతో ప్రజానీకం దిగులు చెంది పరిస్థితి ఉత్పన్నమైంది. ధరలు నియంత్రణకు ధరలపై చర్యలు చేపట్టకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజానీకం ఆవేదన చెందుతున్నారు. పామాయిల్ 125కి పెరిగింది, 112 ఉండే రిఫండాయిల్ 138కి 150 ఉండే కంది పప్పు కిలో 190కి 200 ఉండే కిలో ఎండు మిర్చి 340కి వంద ఉండే చింతపండు 140కి పెరిగింది. అలాగే బియ్యం, శనగపప్పు, టీపోడి ధరలు విపరీతంగా పెరిగాయి. కూరగాయాలు ధరలు సైతం పెరగడంతో పేద, సామాన్య ప్రజానీకం వేదకు లోనవుతున్నారు. ప్రభుత్వం నిత్యావసర, కూరగాయలు ధరలు నియంత్రణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# సూర్యపీఠంలో చండీ హోమం

పార్వతీపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త : శ్రీ సూర్యపీఠంలో మహాష్టమి సందర్భంగా చండీ హోమం, అదిత్య పంచాయతన క్షీరాభిషేకం, సౌర అరుణ పారాయణాలు, నవదుర్గా పూజ నిర్వహించారు. విశ్వశాంతి మంత్ర హోమం లోక కల్యాణార్థం, సకల వర్ష ప్రాప్తికి ప్రజల ఆరోగ్య సిద్ధికి ప్రపంచం నందు నేడు నెలకొని ఉన్న యుద్ధ బీతి నివారణకైఔ, ప్రజల శాంతిమయ జీవనానికై పై కార్యక్రమం నిర్వహించామని, ఆశేష మునినిధి వేమకోటి నరహరిశాస్త్రి తెలిపారు. యాగ పూర్ణాహుతి అనంతరం నారాయణ సేవ చేశారు. ఈ కార్యక్రమంలో వేముకోటి వివేకానంద్, టి.ఆర్.కృష్ణ శర్మ తదితరులు వైదిక సహకారం అందించారు.

# జరజాపుపేటలో పోస్టల్ ఆధార్ శిబిరానికి విశేష స్పందన



నెల్లిమర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త : తపాలా శాఖ వారోత్స వాలను పురస్కరించుకుని ఆ శాఖ ఇనస్పెక్టర్ కుమిలి సత్యనారాయణ ఆద్వర్యంలో గురువారం నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఆధార్ కార్డుల సవరణ, మార్పుల శిబిరం జరిగింది. ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని గ్రామానికి చెందిన నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు గ్రామ పెద్దలు పరిశీలించి తపాలా శాఖ సిబ్బందిని అభినందించారు. ఈ శిబిరం వద్ద సముద్రపు రామారావు మాట్లాడుతూ తపాలా శాఖ వారోత్స వాల్లో భాగంగా ఆధార్ శిబిరం నిర్వహణకు జరజాపుపేట గ్రామాన్ని ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. ఈశిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం తచేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఇనస్పెక్టర్ సత్యనారాయణను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అవనాపు సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు, కాళ్ల రాజశేఖర్, నల్లి బంగారు చంద్రశేఖర్, తుమ్ము వెంకటరమణ, కిల్లంపల్లి రామారావు, సుంకర దుర్గారావు ,నామాల తిరుపతిరావు, బ్రాంచి పోస్టుమాస్టర్ పసుమర్తి శ్రీనివాసరావు, పోస్టల్ శాఖ సిబ్బంది పి.సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు రావాల్సిందిగా సీఎంకి ఆహ్వానం





విజయనగరం, అక్టోబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి : విజయనగరం ఉత్స వాలకు రావాల్సిందిగా సీఎం చంద్రబాబుతో పాటు క్యాబినెట్ మంత్రులందరినీ ఆహ్వానించినట్లు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 14,15 తేదీల్లో విజయనగరంలో జరిగే పైడితలి అమ్మవారి ఉత్స వాలకు ఆహ్వానించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైడితల్లి అమ్మవారి ఉత్స వాలను రాష్ట్ర పండుగా గుర్తించిన నేపథ్యంలో అధికారికంగా మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్స వంగా జరుపుతున్న ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని క్యాబినెట్ సహచరులందరినీ రావాల్సిందిగా కోరామన్నారు. ఈమేరకు గురువారం స్థానిక ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే విజయలక్ష్మి గజపతిరాజులతో కలిసి మంత్రులందరికీ ఆహ్వానం అందజేశారు. ఉత్తరాంధ్రలో అతిపెద్ద పండుగైన పైడితల్లి అమ్మవారి ఉత్స వాలలో పాల్గొని ఆ అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారందరికీ విజ్ఞప్తి చేశారు.

# భూ పట్టాలు ఇవ్వాలని ఎమ్మార్వోకు వినతి




సాలూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త : సాలూరు మండలం గంజాయిభద్ర పంచా యతీలో గతంలో సర్వే చేసిన భూమి పట్టాలు పూర్తిస్థాయిలో గిరిజనులకు ఇవ్వలేదని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనులు నిరసన చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో ఎస్.వి.రమణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీదరపు అప్పారావు మాట్లాడుతూ గంజాయి భద్ర రగామంలో యాభై మంది పైగా లబ్దిదారులు పట్టాలు లేకుండా ఉననరని దీనివల్ల ప్రభుత్వం ఇచ్చే రాయితీలు నష్టపరిహారం కోల్పోతున్నార న్నారు. అలాగే గతంలో జట్టేడవలస ఇంకా బుర్రపనుకు వలస, గిరిజనులు భూ పట్టాల కోసం పరాటం చేసినప్పుడు సర్వే చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు నెరవేరలేదని విమర్శించారు. ఇప్పటికైనా భూ పట్టాలు లేని గిరిజనులకు న్యాయం చేయాలని లేదంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గెమ్మల జానకిరావు, సుందరరావు, గేమ్మిల జిత్తు, పూలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో పోటీలకు కొట్టక్కి విద్యార్థిని ఎంపిక



రామభద్రపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త : జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కొట్టక్కిలో పదోతరగతి చదువుతునన రొంగలి మౌనిక ఎస్‌జిఎఫ్ అండర్ 19 సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బొత్స రత్న కిశోర్ తెలిపారు. స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల ఏలూరు జిల్లా పెదవేగిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో విజయనగరం జిల్లా తరపున పాల్గొన్న తొంగలి మౌనిక సాఫ్ట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టులో చోటు సంపాదించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మౌనికకు ప్రాధానోపాధ్యాలు డాక్టర్ రావాడ బాస్కరరావు, గ్రామ పెద్దలు అభినందించారు.

# రతన్ టాటా మరణం పారిశ్రామిక రంగానికి తీరని లోటు



దత్తిరాజేరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త : రతన్‌టాటా మరణం దేశానికి పారిశ్రామిక రంగానికి తీరని లోటని మానవ హక్కువ జిల్లా ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ స్థాయి పారిశ్రామిక దిగ్గజంగా ఎదిగినా సామాన్య సీవనం సాగించిన మహోన్నత వ్యక్తి అని ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సి న అవసరం ఎంతో ఉందని దేశ విపత్తుల సమయంలో నేనున్నాని ముందుకు వచ్చిన మంహనీయుడన్నారు. అనాధ బాలలకు క్యాన్స ర్ ఎయిడ్స్ బాధితులకు అండగా నిలిచారని భారత ప్రభుత్వం ఆయన పేరు మీద ఒక అవార్డు అందించారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు.

# మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేంగా కృషి : ఎంపిపి



గుర్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు కల్పన ధ్యేయంగా చేస్తున్నట్లు ఎంపిపి పొట్నూరు ప్రమీల అన్నారు. మండలంలో గురువారం పాలవలస గ్రామంలో ఉపాధి హామీ, మండల పరిషత్ నిధులతో సుమారు రూ. 8 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతీ వీధిలో సిసి కాలువలు, సిసి రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లూరు రాము, వైకాపా సీనియర్ నాయకులు బూర్లె శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పెద్ద అచ్చంనాయుడు, తదతరులు పాల్గొన్నారు.

# గ్రామ సందర్శనతో సమస్యలు పరిష్కారం



గజపతినగరం, అక్టోబరు 10 ప్రభాతవార్త : గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి గ్రామ సందర్శన కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంపీడీఓ బి.కళ్యాణి అన్నారు. గురువారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారుల బృందం గ్రామంలోని అన్ని వీధుల్లో తిరిగి ఇంకా పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అందరు మండల స్థాయి అధికారులు ఒకే చోట అందుబాటులో ఉండడం వల్ల ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు నివేదించే అవకాశం లభిస్తుందని అన్నారు. అలాగే అధికారుల బృందం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను, వెల్‌నెస్ సెంటర్‌ను, గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి సిహెచ్, సుగుణాకరరావు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇద్దరు రాగి వైరు దొంగలు అరెస్టు





రామభద్రపురం అక్టోబర్ 10, ప్రభాత వార్త : ఇద్దరు రాగి వైరు దొంగలను గురువారం అరెస్ట్ చేసామని బొబ్బిలి డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆరికతోట, కొట్టక్కి, నాయుడు వలస ప్రాంతాలలో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్లను 2023 సంవత్సరం 24 సంవత్సరంలో దొంగతనాలకు పాల్పడ్డారు. వాహనాలు తనిఖీల్లో భాగంగా గురువారం ఎస్సై వెలమల ప్రసాదు, హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర కుమార్, హెడ్ కానిస్టేబుల్ రమణలు, స్పందించి రోడ్డుపై అరిగితోటి జంక్షన్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న బొలోర వ్యాన్ ను తనిఖీ చేశారు. వ్యానులు ట్రాన్స్ఫార్మర్లకు సంబంధించిన రాగి వైర్లు బస్తాలలో పట్టుబడ్డాయి. నిందితులు జున్ని రామ్ సింగ్, హరదీప్ సింగ్ లను ప్రశ్నించగా ఈ మూడు ప్రాంతాలలో వైర్లు దొంగతనం చేశామని తెలిపారన్నారు. వీరిపై జిల్లాలో గజపతినగరం, నెలిమర్ల, పూసపాటిరేగ, డెంకాడ, ఎస్.కోట, ఆనందపురం తదితర పోలీస్ స్టేషన్లో గతంలో 14 కేసులలో ముద్దాయిలుగా ఉన్నారన్నారు. హరదీప్ సింగ్‌పై విజయనగరంలో ఒక హత్య కేసు, రౌడీ సీటు ఇతనుపై ఉందన్నారు. వీరి వద్ద నుంచి 70 కేజీల రాగి వైరు, దొంగిలించడానికి ఉపయోగించిన వస్తువులను, అలాగే రవాణా చేయుటకు వినియోగించిన బొలోర వ్యాను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇద్దరు నిందితులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఎస్సై ప్రసాదు, హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర కుమార్, హెడ్ కానిస్టేబుల్ రమణను డిఎస్పి అభినందించారు. ఇటీవల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# మధ్యాహ్నం మూడు గంటలకే సిరిమానోత్సవం



విజయనగరం, అక్టోబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి : శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్స వాన్ని 15వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర.అంబేద్కర్ చెప్పారు. అధికారులంతా తమకు అప్పగించిన బాద్యతలు ఖచ్చితంగా నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో అమ్మవారి సిరిమా నోత్స వం, విజయనగరం ఉత్స వాలు సాగు నీటి సంఘా ఎన్నికలు, నీటి తీరువా వసూలు, రేషన్ డీటర్లు రేషనలైజేషన్, పౌర సరఫరాలు, స్వీప్ కార్యక్రమం దాన్యం సేకరణ, ఈ క్రాష్ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మావన్‌తో కలిసి కలెక్టర సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఒ ఎస్.డి అనిత, ఎస్‌డిపిలు ప్రమీల, మురళీకృష్ణ, జోసెఫ్, సుధారాణి, ఆర్డీఒలు డి.కీర్తి, బి.వెంకట సత్యవాణి, విఎస్ఎస్ రామ్మోహన్, జెడిఎ వి.టి రామారావు, ఇరిగేషన్ ఇఇ వెంకటరమణ, తహశీల్దార్ డిటిలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు



చీపురుపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : దసరా ఉత్స వాల సందర్భంగా చీపురుపల్లి పట్టణంలో ప్రధాన రహదారిలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని గురువారం సాయంత్రం చీపురుపల్లి ఎస్.ఐ దామోదర్ సారధ్యంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా ప్రదాన రహదారికి ఇరువైపులా దుకాణదారుల వద్ద నిలుచున్న వాహనాలను క్లియర్ చేస్తూ అక్రమ పార్కింగ్ చేసి వారిపైన కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా దుకాణదారులు పైన కూడా పెట్టి కేసులు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. విజయదశమి సందర్భంగా రానున్న మూడు రోజుల పాటు చీపురుపల్లిలో ప్రదాన రహదారికి ఆనుకుని ఇటువంటి వాహనాలను అక్రమ పార్కింగ్ చేయకూదని, అక్రమ పార్కింగ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేస్తామని, ఈ సందర్భంగా ఎస్.ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.సి రమణ పోలీస్ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరించాలి



గరుగుబిల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు సహకరించాలని గురువారం స్థానిక ఎంపడివో కార్యాలయంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లుకు శిక్షణ ఇచ్చారు. వీరికి బుధవారం, గురువారం రెండు రోజులు రెండు బ్యాచ్‌లుగా శిక్షణ ఇవ్వబడుతుందని ఈవోపిఆర్‌డి ఎల్.గోపాలరావు తెలిపారు. గురువారం గొట్టివలస, గరుగుబిల్లి, రావుపల్లి, కొత్తపల్లి, కొత్తూరు పెద్దూరు తదితర గ్రామాల్లో పలు అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎండిడివో జి.పైడితల్లి మాట్లాడుతూ రెండో బ్యాచ్‌లో రెండు రోజులు 9,10 తేదీల్లో శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారిగా ప్రశాంత్ బాధ్యతలు స్వీకరణ



రామభద్రపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త : స్థానిక మండల ప్రత్యేకాధికారిగా జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖాధికారి జి.ప్రశాంత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన కె.గోవిందరావు అనకాపల్లి జిల్లా నైపుణ్య అభివృద్ధి శాఖాధికారిగా బదిలీ కావడంతో అల్లూరి జిల్లా నుంచి విజయనగరం జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖాధికారిగా వచ్చిన ప్రశాంతికుమార్‌ను జిల్లా కలెక్టర్ స్థానిక మండల ప్రత్యేకాధిఆకరి నియామకం చేయడంతో మంగళవారం ఆయన స్థాని ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.రంగారావును కలిశారు. ప్రతీ గురువారం జరుగుతున్న గ్రామ సందర్భన క్యాకమంలో పాల్గొని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్య ఇస్తూ మండల అభివృద్ధికి తనవతు కృషి చేస్తానని అన్నారు. బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్‌కు ఎమ్మెల్యే తహశీల్దార్, ఎంపిడిఒ, అధికారులు అభినందనలు తెలిపారు.

# గడ్డి మందు తాగి బాలిక మృతి

కురుపాం, అక్టోబర్ 10 ప్రభాతవార్త : చదువు విషయంలో వెనుక పడుతుందని తల్లిదండ్రులు మందలించడంతో బాలిక మనస్థాపనం చెంది గడ్డి మందు తాగి మృతి చెందిన సంఘటన ఇది. కురుపాం ఎస్.ఐ పి.నారాయణ అందజేసిన వివరాలు ప్రకారం సెప్టెంబర్ 20వ తేదీన కురుపాం గ్రామానికి చెందిన ముంజేటి పూర్ణాదేవి ఇంటర్మీడియట్ చదువుతుంది. చదువు విషయంలో వెనుకపడిందని పూర్ణాదేవి ఇంటర్ చదువుతుంది. ఇది తెలుసుకున్న తల్లిదండ్రులు ఈ విషయమై తెలుసుకుని కురుపాం ఆసుపత్రికి తరలించగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం తరలించారు. అయితే ఆమె 9వ తేదీన కేజిహెచ్‌లో మృతి చెందినట్లు ఎస్.ఐ నారాయణ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




గజపతినగరం, అక్టోబరు 10 ప్రభాతవార్త : మండలంలోని గంగచోల్లపెంట గ్రామంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి లక్షణాలను, వ్యాధి సోకకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే వ్యాధి సోకిన వారిపట్ల వివక్ష చూపరాదని అన్నారు ఈ కార్యక్రమంలో విజయ నెట్ వర్క్ ఆఫ్ పోజిటివ్ పీపుల్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కనకల పైడన్న, కనకల మురళి, హెల్త్‌సూపర్‌వైజర్ ఎం.పైడన్న, ఎఎన్ఎం ఐ.ధనలక్ష్మి, ఆశ వర్కర్లు పి.సంతోషి, పైడిరాజు, చిట్టిలక్ష్మి, హేమలత, అప్పలకొండ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.హరినాధరావు పాల్గొన్నారు.

# విరేష్‌దేవ్‌ను కలిసిన ఎంపిడిఓ



కురుపాం, అక్టోబర్ 10 ప్రభాతవార్త : కురుపాం కోటలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరరేష్‌చంద్రదేవ్‌ను మర్యాద పూర్వకంగా ఎంపిడివో ఉమామహేశ్వరి గురువారం కలిశారు. పాలకొండ నుంచి కురుపాం మండలం బదిలీపై ఉమామహేశ్వరి వచ్చారు. మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు.

## సీతయ్య ఫౌండేషన్‌కి విరాళం



**కంచిలి, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** కంచిలి మండలం మండపల్లి గ్రామం వద్దగల సీతయ్య ఫౌండేషన్కు సోంపేట మండలం మాకన్నపురం గ్రామస్తులు ఊలాల హరికృష్ణ జ్యోతి దంపతులు 50 వేల రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో సోంపేట మండల టిడిపి అధ్యక్షులు మద్దెల నాగేశ్వరరావు చేతుల మీదుగా సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుల్ల రమేష్ కుఅందజేశారు. ఈ సందర్భంగా సీతయ్య ఫౌండేషన్ సభ్యులు హరికృష్ణ జ్యోతి దంపతులకు అభినందనలు తెలిపారు.

## సురవరం గ్రామంలో గ్రామ సందర్శన



**సంతకటి, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** మండలం ప్రభాతవార్త మండలంలో గురువారం సురవరం గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో హేమ సుందర్ రావు చీపురుపల్లి నుండి రావడం జరిగింది గ్రామ సందర్శన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తు లను సేకరించడం జరిగింది గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించడం జరిగింది గ్రామంలో ఏ సమస్య వచ్చినా అధికారులు కు సూచించాలని చెప్పడం జరిగింది అలాగే సచివాలయాన్ని అంగన్వాడీ సెంటర్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ కుమార్ డిఎల్‌డివో హేమ సుందర్ రావు రఘునాథ ఆచారి గారు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## మఠం భూమికి హద్దులు తొలగించిన దుండగులు



**ఆముదాల వలస, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** ఆముదాలవలస మండలం మాసాహెబ్ పేట మధుర తోటాడ రెవెన్యూ పరిధిలో ఉన్న బావాజి మఠం భూములను ఆక్రమించుకునేం దుకు అక్రమార్కులు భూ హద్దులను బుధవారం రాత్రి తొలగించారు. గతంలో ఈ భూమిని కొందరు అక్రమార్కులు రాజకీయ నాయకులు అండతో దౌర్జన్యంగా జెసిబి సహాయంతో ఆక్రమించుకోవడానికి చేసిన ప్రయత్నాలను బాబాజీ మఠం కు చెందిన పీఠాధిపతి మహంతి లక్ష్మీధరదాస్ బావాజీ ఆయన శిష్యులతో కలిసి అడ్డుకున్నారు. ఆక్రమణదారులు మఠం కేంద్రంగా అక్కడ ఉన్న వారిపై దాడులకు తెగబడ్డారు. దీంతో జిల్లా ఉన్నతాధికారులకు పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ రాజకీయ నాయకులు అప్పట్లో కేసు నమోదు లో తాత్సారం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలోనే భూమిని కాపాడుకునేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చి యధాస్థితి కొనసాగించాలని ఆదేశించింది. ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినట్లు తెలుసుకున్న ఆక్రమణదారులు బుధవారం రాత్రి జెసిబి లతో సరిహద్దు రాళ్ళను తొలగించి ఆక్రమించుకొని ప్రయత్నం చేశారు. స్థానికుల సమాచారంతో గురువారం బాబాజీ మఠం సిబ్బంది తో కలిసి ఆ స్థలానికి చేరుకున్నారు. అప్పటికే సరిహద్దు రాళ్ల ఉన్న తొలగించి భూమిని చదును చేసే ప్రయత్నాలు చేశారని బావాజీ మఠం పీఠాధిపతి లక్ష్మీధరదాసు పేర్కొన్నారు.తోటాడ సర్వేనెంబర్ 121 లో బావాజీ మఠానికి మిగిలి ఉన్న 3.5 ఎకరాల భూమి ద్వారా వచ్చే ఫల సాయం బావాజీ మఠం లో ఉన్న దేవతామూర్తుల ధూప దీప నైవేద్యాలకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొంత భూమి అన్యాక్రాంతమైందని మిగిలిన ఈ భూమిని కూడా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వారి నుంచి కొన్నేళ్లుగా కాపాడుకుంటూ వస్తున్నామని అయినప్పటికీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఈ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారే సరిహద్దురాలు తొలగించి ఉంటారని బావాజీ అనుమానం వ్యక్తం చేశారు. గత మూడేళ్లుగా భూమిని సొంతం చేసుకునేందుకు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి కబ్జా చేయాలని రాజకీయ పలుకుబడి గల వారు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడు సోదరులు



**కోటబొమ్మాళి, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** స్థానిక శ్రీ కొత్తమ్మతల్లిని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోదరులు మాజీ పీఏసీఎస్ అద్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, విశ్రాంతి అడిషనల్ ఎస్పీ కింజరాపు ప్రబాకర్‌లతో పాటు నిమ్మాడ సర్పంచ్ కింజరాపు సురేష్‌లు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ ఆలయ సాంప్రదాయం ప్రకారం వారికి స్వాగతం పలకగా ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాధం అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు బోయిన గోవిందరాజులు, టెక్కలి మండల పార్టీ అద్యక్షుడు బగాది శేషు తదితరులు పాల్గొన్నారు.

## 25 కిలోల గంజాయితో ఇద్దరు మహారాష్ట్ర యువకులు అరెస్ట్



**ఇచ్చాపురం, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** ఒడిశా మోహన జిల్లా నుండి ముంబై నకు గంజాయి తరలిస్తున్న ఇద్దరు మహారాష్ట్ర కు చెందిన యువకులు ను అరెస్ట్ చేసినట్లు సి ఐ ఎం.చిన్నం నాయుడు చెప్పారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ మహారాష్ట్ర నకు చెందిన సోమన్ రఫీ షేక్ మరియు సాగర్ మహేష్ కండి లను 25 కిలోల గంజాయి తో రత్తకన్న రైల్వే ఎల్ సి గేటు వద్ద రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి సెల్ ఫోన్‌లు కూడా సీజ్ చేసి కోర్టులో హాజరు పరచునున్నట్లు చెప్పారు.

## కొత్తూరులో రతన్ టాటాకు ట్రస్ట్ సభ్యుల ఘన నివాళులు



**కొత్తూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మానవతావాది రతన్ టాటా మృతి దేశ పారిశ్రామిక రంగానికే కాకుండా సమాజ సంక్షేమానికి, దేశ ప్రగతిని కాంక్షించే ప్రతి ఒక్కరికీ తీరని లోటని శ్రీ భగత్ సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన కొత్తూరు గోగుల కాంప్లెక్స్ లో సంస్మరణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రతన్ టాటాకి సభ్యులంతా కలిసి కొంత సమయం మౌనం పాటిస్తూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపల్ ఎద్దు గోపాల్ దాస్ నాయుడు మాట్లాడుతూ ఆర్థిక ప్రగతికి మానవత్వాన్ని అద్దిన అరుదైన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని కొనియాడారు.సమాజ హితుడుగా వారి తాత్వికత, దార్శనిక కార్యాచరణ ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు బానోజీరావు మాస్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతికి మానవీయ కోణాన్ని అద్దిన మానవతావాది, దార్శనికుడు అని ఆయన రతన్ టాటా సేవలను కొనియాడారు. సంస్మరణ సభలో ట్రస్ట్ సభ్యుడు సంతోష్ కుమార్ శాంత్రో మాట్లాడుతూ రతన్ టాటా విజన్ గురించి వినడానికి చాలా స్ఫూర్తిదాయకంగా ఉందని, ఆయన అసాధారణమైన వ్యాపారం, దాతృత్వ వారసత్వాన్ని విడిచిపెట్టారు.భారత్‌లో ఆధునిక వ్యాపార నాయకత్వాన్ని మార్గదర్శకత్వం చేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అంతకంటే ముందు రతన్ టాటా చిత్రపటానికి పుల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## దుర్గా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత



**కంచిలి, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** స్థానిక రైల్వే స్టేషన్ వద్ద కంచమ్మ తల్లి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం భక్తులకు దుర్గా అవతారంలో దర్శన భాగ్యం కలిగింది. ప్రతిరోజు జరిగే పూజా కార్యక్రమంలో భాగంగా ఘనంగా కొల్లి ఈశ్వరరావు, తేజావతి దంపతులకు పూజ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వందనాలు మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం తొలగించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు వందలాదిమంది ధరలు వచ్చారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదం ఏర్పాటు చేశారు.

## పుట్టిన నుండే చిన్నారుల కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### వైద్యాధికారి బి.సుధీర్




**సంతబొమ్మాళి, అక్టోబర్ 10,ప్రభాత వార్త :** పుట్టిన నుండే చిన్నారుల కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని వైద్యాధి కారి డాక్టర్ బి. సుదీర్ అన్నారు. "ప్రపంచ దృష్టి దినం" సందర్భంగా జాతీయ అంధత్వ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దండుగోపాల పురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో కంటి ఆరోగ్య సంరక్షణ పై అవగాహన సదస్సు జరిగింది. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ శ్రీకాకుళం వారి సౌజన్యంతో గురువారం జరిగిన ఈ సదస్సు లో డాక్టర్ సుదీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భిణి పౌష్టికాహారం తీసుకుంటూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకుంటూ వైద్యుల సూచనలు సలహాలు పాటిస్తూ ఉండాలన్నారు. దీని వల్ల ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వడం జరుగుతుందన్నారు. పుట్టిన బిడ్డకు తల్లి మొదటి స్తన్యాన్ని తప్పకుండా ఇవ్వాలని నిరంతరం వారి కళ్ళ కదలికలను కదలికను పరిశీలిస్తూ ఉండాలి అని, బాల్యం నుంచి పిల్లల కంటి ఆరోగ్యం కాపాడవలసిన బాధ్యత తల్లి తండ్రులదేనని అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ముని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి చూపుని జీవితాంతం కాపాడుకోవాలని, ప్రపంచవ్యాప్తంగా రోటరీ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో పోలియో నివారణ కొరకు అలాగే ఆంధత్వ నివారణ కొరకు కృషి చేస్తున్నారు అన్నారు. ఆప్తాలమిక్ అధికారి ఎం ఆర్ కే దాస్ "కంటి ఆరోగ్యం సంరక్షణ"పై అవగాహన కల్పించారు. అనంతరం 25 మంది గర్భిణీ స్త్రీలకు రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో పౌష్టికాహారం పంపిణీ చేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి దూసి సంతోష్ , ఆరోగ్య విస్తరణాధికారి వి వి ఎస్ ఎస్ వి నాగేశ్వరరావు, ఫార్మసిస్ట్ ఆర్ సుబ్రహ్మణ్యం ,ఎమ్ ఎల్ హెచ్ పి ఎ లక్ష్మి ,స్టాఫ్ నర్స్ బి లత ,ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, రోటరీ ప్రతినిధులు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గుడియా కులస్తుల కుటుంబానికి న్యాయం జరగాలి



**కంచిలి, అక్టోబర్10, ప్రభాత వార్త :** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం తిమడం గ్రామంలో నివాసముం టున్న గుడియా కులం రమణమ్మ, బాబురావులకు చెందిన ఇంటిన, వారు ఇంట్లో లేకపోయినా సమయంలో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కూల్చేయడం సరైన చర్య కాదని కంచిలి మండల గుడియా కులస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామంలో ఈ నిరుపేద కుటుంబం 90 సంవత్సరాల నుండి కులవృత్తి చేసుకుంటూ నివసిస్తుందని, కొంతమంది గ్రామానికి చెందిన వ్యక్తులు కక్ష కట్టి ఇటువంటి దుశ్చర్యకు పాల్పడడం సరైనది కాదని ఖండించారు. ప్రభుత్వం, అధికారులు,ప్రజా ప్రతినిధులు వెంటనే కల్పించుకొని వారికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.


## వలసల నివారణకు ఉపాధి పనులు గుర్తింపు

### సర్పంచ్ రామ చంద్రరావు



**ఆమదాలవలస, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** వ్యవసాయరంగానికి ఉపయోకరంగా ఉండే ఉపాధి పనులను గుర్తించాలని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపాధిహామీ గ్రామసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వలసల నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులను జరుపుతుందని అన్నారు. గ్రామాల్లో జాబ్‌కార్డులు లేని వారిని గుర్తించి వెంటనే కార్డులను మంజూరు చేయాలని తెలిపారు. వ్యవసాయరంగానికి ఉపయోకరంగా ఉండే చెరువులు, పిల్ల కాలువల పనులను త్వరితగతిన గుర్తిస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవచ్చునని గ్రామసభలో సూచించారు. అందరి ఆమోదంతో పనులను గుర్తించడం వలన గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి సంతోష్, వేతనదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూ.9 లక్షలు విలువ చేసే ఇత్తడి వాటర్ ట్యాపులు చోరి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** రూ.9లక్షలు విలువచేసే ఇత్తడి వాటర్ ట్యాప్‌లు చోరికి గురికాబడ్డాయని స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ గురువారం వెల్లడిరచారు. వివరాల్లోకి వెళితే మండలం చీపుర్లపాడు గ్రామంలో కొద్ది రోజులుగా అద్దెకు ఉంటున్న తెలంగాణ రాష్ట్రం హనుమకొండకు చెందిన కొంతమంది ఎన్ఏఆర్ ఇన్‌ఫ్రా కంపెనీలె కూలీలుగా పని చేస్తున్నారు. వీరంతా నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, పోలాకి మండలాల్లో వాటర్ పెంపులు నిర్మాణం చేసే కార్యక్రమంలో కూలీలుగా పని చేస్తున్నారు. అయితే కంపెనీ నుంచి వచ్చిన సామాగ్రి ఎక్కడ భద్రపరుచుతారో వాటి విలువ ఎంతో ఈ కూలీలకు అవగాహన ఉన్నందున వారు పని చేస్తున్న సమయంలో పాడ్కెన పనికి రాని పైపులు, ట్యాపులు వంటి సామాగ్రిన్ని స్థానికంగా ఉన్న ఒక క్రాప్ దుఖానం యజమాని అయిన సత్రాపు సింహాచలం వద్ద అమ్ముకొనే వారు. అయితే గత మూడు నెలలుగా కంపెనీలో ఏ పని లేకపోవడం, జీతారం రాకపోవడంతో కంపెనీ నుంచి వచ్చిన ఇత్తడి ట్యాంపులను అమ్మి, అక్రమంగా డబ్బులు సంపాదించట పనిగా పెట్టుకున్నారు. దొంగతనం చేసిన వస్తువులను రవాణ చేయుటకు వారితో గతంలో కూలిగా పని చేసిన కోటబొమ్మాళి మండలం వరహాలమ్మపేట గ్రామానికి చెందిన చెన్నంశెట్టి అప్పన్న సహాయం చేయగా అతను తన గ్రామానికి చెందిన చదును రాముకు చెందిన వాహనం వినియోగించేందుకు తీసుకున్నారు. అయితే వీరు ఈ మొత్తం సరుకును విశాఖపట్నంలో అమ్మేందుకు తీసుకు వెలుతుండగా కోటబొమ్మాళి సమీపంలో తాము పట్టుకొని నింధుతులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ సత్యన్నారాయణ తెలిపారు. ఈ మేరకు కంది సంపత్, బొందాపు, రమేష్, చింతల మహేష్, వల్లపు మాదగిరిలను అదేపులోకి తీసుకొని ధర్యాప్తు చేస్లున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం నిధులతను ఎస్పీ ముందు హజరు పరిచామని ఆయన తెలిపారు.

## స్నేహితుని వైద్యానికి ఆర్థిక సాయం



**సంతబొమ్మాళి, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** తమ తో చదుకొని ప్రస్తుతం అనారోగ్యం బారిన పడిన స్నేహితుడు( బ్యాచ్ మీట్ ) కింతల గోపి వైద్యానికి పలువురు ఆర్థిక సాయం అందించి ఉదారత చాటుకున్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామానికి చెందిన గోపి కొంత కాలంగా చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు దొరికిన దగ్గర అప్పు చేసి వైద్యం అందించారు. ప్రస్తుతం నెల నెల మందులు కూడా పెట్టు కోలేని పరిస్థితి ఆ కుటుంబానిది. ఈ విషయం తెలుసుకున్న 1999 సంవత్సరం లో తనతో చదువు కున్న టెన్త్ క్లాస్ బ్యాచ్ తన స్నేహితుని ఆర్థికంగా ఆడుకోవాలని ముందుకొచ్చారు. ఈ మేరకు పలువురు బ్యాచ్ మీట్ లు ద్వారా రూ 25వేల రూపాయలు సేకరించి స్నేహితుని వైద్యానికి అందించారు. ఇంకా వైద్యానికి, మందులకు అవసరం ఉంటే అందిస్తామని ఆ స్నేహితుని కుటుంబానికి వారు భరోసా ఇచ్చారు.

## 15 నుండి 'సంతోషకరమైన జీవితం' కార్యక్రమం



**మెలియాపుట్టి, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** చాపర ఓం శాంతి మందిరంలో సంతోష కరమైన జీవితం అను కార్యక్రమం అక్టోబర్ 15 నుండి అక్టోబర్ 27 తేదీ వరకు వర్తమాన సమయంలో మానవునికి సకల సౌకర్యములు అభివృద్ధిగా ఉన్నప్పటికీ సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ మనశ్శాంతి సుఖము కరువై ప్రతి మనిషి మానసిక దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. మరి ఇలాంటి సమయంలో మానవుని సంతోషంగా ఆనందంగా జీవించే విధానాన్ని తెలియజేయుటకు బెంగళూరు నుండి రాజయోగి డీకే మంజునాథ్ అన్నయ్య విచ్చేసి ఉన్నారు. కనుక ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అన్నయ్య చెప్పిన జ్ఞానమైన వాక్యాలను విని ప్రజలు సంతోషంగా మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు ప్రతి ఒక్కరు హాజరవుతారని మీ ద్వారా మరికొందరు మానసిక ప్రశాంతత సంతోషం కల్పిస్తారని కోరుకుంటూ ఈ కార్యక్రమాలు ఎల్.ఎన్.పేట కొత్తూరు పాతపట్నం మెలియాపుట్టి మండలాలలో ఓంశాంతి సెంటర్లలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో రాజయోగి బికే మంజునాథ్ అన్నయ్య బికే సుధా అక్కయ్య బికే వనజ అక్కయ్య బికే భాగ్యవతి అక్కయ్య పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## 9 లక్షల విలువ గల కేసు సొత్తు రికవరీ

**9 వేల ఇత్తడి వాటర్ ట్యాప్లు స్వాదీనం**

**జల్ జీవన్ మిషన్ పథకానికి సంబంధించి ఇత్తడి వాటర్ ట్యాప్‌లు చోరీ కేసు చేధన**

**కోటబొమ్మాళి పోలీసు స్టేషన్లో కేసు నమోదు, 7 గురు ముద్దాయిలు అరెస్టు.**

**కేసు ప్రాపర్టీ మొత్తం రికవరీ చేశాము : జిల్లా ఎస్పీ**

**కేసు పూర్వాపరాలు పత్రిక సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి**





**శ్రీకాకుళం అక్టోబరు10, ప్రభాత వార్త :** జిల్లా ఎస్పి కె.వి.మహేశ్వర్ రెడ్డి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కోటబొమ్మాళి పోలీస్ స్టేషన్‌కి సంబంధించిన క్రైమ్ నెంబర్ 175/2024 కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. ఫిర్యాది అయిన మావులూరు వెంకురెడ్డి NAR Infra Pvt. Ltd కంపెనీ నందు ప్రాజెక్ట్ ఇంఛార్జి గా పనిచేస్తూ తన కంపెనీ జల్ జీవన్ మిషన్ లో భాగంగా నందిగాం, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మరియు పోలాకి మండలలో ఇత్తడి వాటర్ ట్యాప్ లు వేయు ప్రాజెక్ట్ లో భాగంగా కంపెని నుండి వచ్చిన విలువైన మెటీరియల్ కోటబొమ్మాళి లోని, పాకివలస సర్వీస్ రోడ్డు పక్కన గల ఒక షాప్ ను అద్దెకు తీసుకుని ఉంచగా, తేది 30.09.2024 నాడు అర్ధరాత్రి ఎవరో గుర్తు తెలియని చోరులు ఫిర్యాది కి చెందిన 9 వేల ఇత్తడి వాటర్ ట్యాప్లు కలిగిన 25 మూటలను దొంగిలించారు. ఫిర్యాది తేది 05. 10. 2024 నాడు షాప్ వద్దకు వెళ్లి చూడగా హేవక్సావా బ్లేడు (Hawksaw Blade) లో పట్టర్ తాళం కట్ చేయబడి వున్నది, షట్టర్ కిందిభాగం తెరవబడి వున్నది. దొంగిలించబడిన ఇత్తడి టాప్‌లు మొత్తం 9000, ఒక టాప్ ధర రూ. 100 కాగా మొత్తం 9000 ఇత్తడి water tap ధర రూ. 9,00,000/- (అక్షరాలా రూపాయలు తొమ్మిది లక్షలు). ముద్దాయిలు A.1 కంది సంపత్, A.2 బొందాని రమేష్, A.3 చింతల మహేష్, A.4 పల్లపు యాదగిరి అనువార్లు తెలంగాణా రాష్ట్రం, హన్మకొండ జిల్లాకు చెందిన వారు. వారు ఫిర్యాది ప్రాజెక్టు ఇంచార్జిగా ఉన్న NAR Infra కంపెనీ నందు కూలిలుగా నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, పోలాకి మండలాలలో పనిచేస్తూ, చీపుర్లపాడు గ్రామంలోని అద్దెకు నివాసం వుంటున్నారు. వారికి వారి కంపెనీ నుండి వచ్చు సామానులు విలువ మరియు వాటిని ఎక్కడ భద్రపరుస్తారో అన్నదానిపై అవగాహన ఉన్నది. వారు పనిచేస్తున్న సమయంలో పాడైన, పనికి రాని లోహపు పైప్‌లు, ట్యాప్‌లు మొ. గునవి A5 సత్రాపు సింహాచలం యొక్క స్క్రాప్ షాప్ నందు అమ్ముకునే వారు. అయితే గత 3 నెలలుగా కంపెనీ ట్యాప్‌లను అమ్మి అక్రమంగా డబ్బు సంపాదించుటకు పథకం వేశారు. దొంగతనం చేసిన వస్తువులను రవాణా చేయుటకు వారితో గతంలో కూలి పనులు చేసిన కోటబొమ్మాళి మండలం, వరహాలమ్మపేట గ్రామానికి చెందిన చెన్నంశెట్టి అప్పన్న సహాయం అడుగగా అతను అతని గ్రామ వాసి అయిన సదునుపల్లి రాము అనువాని యొక్క వాహనంలో రవాణా చేయుటకు, అందుకు గాను దొంగిలించిన పొత్తు అమ్మగా వచ్చిన డబ్బులో కొంత మొత్తం తీసుకొనుటకు ఒప్పుకున్నారని తెలియజేశారు.

## దేవి నవరాత్రి పూజల్లో ఎమ్మెల్యే అశోక్



**ఇచ్చాపురం, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా మండలంలో పలు ఆలయాల్లో ఎమ్మెల్యే బెందాలం అశోక్ పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రుల్లో భాగంగా ఇచ్ఛాపురం మండలం తిప్పనపుట్టుగ, బిర్లంగి, తోటూరు, కీర్తిపురం, కొలిగాం పలు ఆలయాలలో దుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. బుధవారం రాత్రి గ్రామ దేవత స్వేచ్ఛ వతి ఆలయంలో కూడా పూజల్లో పాల్గొన్నారు. జగన్నాధ స్వామి ఆలయంలో గల మహాలక్ష్మి అమ్మవారి మూల విరాట్‌ను గురువారం సూర్య కిరణాలు తాకాయి.


## గెలాక్సీ ఏ16 5జి ఫోన్ విడుదల చేయనున్న సాంసంగ్

**అరసవిల్లి, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ , త్వరలో తమ గెలాక్సీ ఏ16 5జి స్మార్ట్‌ఫోన్‌ను భారతదేశంలో విడుదల చేయబోతున్నట్లు వెల్లడించింది. గెలాక్సీ ఏ16 5జి 6 తరాల ఓఎస్ అప్‌గ్రేడ్‌లు మరియు 6 సంవత్సరాల భద్రతా నవీకరణలను అందించడం ద్వారా మధ్య-శ్రేణి స్మార్ట్‌ఫోన్‌లలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. సామ్‌సంగ్ గెలాక్సీ ఏ16 5జి వినియోగ దారులకు అసాధారణమైన విలువను అందిస్తూనే ఈ విభాగాన్ని పునర్నిర్వచించే ఫీచర్లను సైతం అందిస్తుంది. గెలాక్సీ ఏ16 5జి ప్రీమియం గెలాక్సీ ఏ -సిరీస్ డిజైన్‌ను 'కీ ఐలాండ్' సౌందర్యంతో అలంకరించడానికి సిద్ధంగా ఉంది. కొత్త గ్లాస్టిక్ బ్యాక్ ప్యాటర్న్, పెద్ద డిస్‌ప్లే మరియు సన్నటి బెజెల్స్‌తో జతచేయబడి, గెలాక్సీ ఏ16 5జి ని నిజంగా లీనమయ్యే వినోద పరికరంగా మారుస్తుంది, ఇది దృశ్య కంటెంట్‌ను ప్రసారం చేయడానికి సరైనది. గెలాక్సీ ఏ16 5జి గోల్డ్, లైట్ గ్రీన్ మరియు బ్లూ బ్లాక్ అనే మూడు అద్భుతమైన రంగులలో అందుబాటులో ఉండనుంది.

## జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ కార్యక్రమం

**గార, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** ఎదురులేని ప్రయాణంలో ఛానల్ ఉన్నతికి తమవంతు కృషి చేస్తున్న ప్రతిభావంతులైన నటీనటులు, కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు.. అందరినీ గౌరవిస్తూ అందించే సత్కారమే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ అని ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబ అవార్డులను అందుకుని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు.ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం మరింత వైభవంగా జరిగిందని . జీ తెలుగు తారలు, టాలీవుడ్ ప్రముఖులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 12 సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. టాలీవుడ్ ప్రముఖులు, బుల్లితెర నటీనటులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 1 కార్యక్రమానికి ఎనర్జిటిక్ జోడీ రవి-లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించారని జీ తెలుగు సీరియల్స్ కుటుంబాలన్నీ కలగలసి ఊరేగింపుతో ఘనంగా మొదలైన కార్యక్రమం అద్భుత ప్రదర్శనలు, అనుభవాలు, భావోద్వేగాల సమాహారంగా సాగుతుందన్నారు. టాలీవుడ్ సీనియర్ నటీనటులు భానుచందర్, అర్చన ఈ కార్యక్రమానికి హాజరై తమ అనుభవాలను పంచుకుని నవ్వులు పూయించారని జీ తెలుగు సీరియల్ జంటలతో సాగే మ్యూజికల్ డాన్స్ వార్లో సరిగమప సింగర్స్ పోటాపోటీ ప్రదర్శన ఆకట్టుకుంటుందన్నారు అంతేకాదు, ఈ వేడుకకు మెగాబ్రదర్ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై జీ తెలుగుతో తన అనుబంధాన్ని పంచుకున్నారని . మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ వరల్డ్ రికార్డ్సో చోటు దక్కించుకున్న సందర్భంగా డ్రామా జూనియర్స్ చిన్నారుల ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. సీనియర్ నటీమణులు అన్నపూర్ణమ్మ, వై.విజయ సీరియల్ కోడళ్లతో చేసే సంభాషణ కడుపుబ్బా నవ్విస్తుందని అద్భుతమైన ప్రదర్శనలతో వినోదంగా సాగే ఈ కార్యక్రమంలో అభిమాన నటులు ఏ అవార్డు గెలుచుకున్నారో తెలుసుకోవాలంటే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 కార్యక్రమాన్ని మిస్ కాకుండా చూడాలన్నారు.

## 'మన పలాస - మన బాధ్యత'



**పలాస, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** మన పలాస - మన బాధ్యత అనే కార్య క్రమం ద్వారా నియోజకవర్గంలోని రోడ్ల కి ఇరు వైపులా జంగిల్ క్లియరెన్స్ స్వచ్ఛందంగా చేపట్టాలని పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష ఇచ్చిన పిలుపునకు విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలోని మూడు మండలాలు, మున్సిపాలిటీలో కూటమి శ్రేణులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, అభిమానులు, పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా ఉదయం 6 గంటలకే ఈ కార్యక్రమానికి సన్నద్ధమయ్యారు. ఉదయం ఏడు గంటలకు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌తో కలిసి ఎమ్మెల్యే శిరీష పలాస మండలం కేదారిపురంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఉదయం 6 గంటలకే ఎవరికి వారు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు జెసిబిలు, ట్రాక్టర్లు సిద్ధం చేసుకుని పనులు మొదలుపెట్టారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 7వ వార్డ్ చిన్నబాడం గ్రామంలో పాత జాతీయ రహదారిలో గల కాగితాల ఖాన నుండి రైల్వే బ్రిడ్జి వరకు ఇరువైపుల ఏర్పడిన జంగిల్ ను పలాసకు చెందిన బడ్డ నాగరాజు తన సొంత నిధులతో జేసీబీ సాయంతో స్థానిక ముఖ్య నాయకుల పర్యవేక్షణలో క్లియర్ చేయించారు.

11-9pg10exMNWJQE.qxd:11-9pg10exMNWJQE.qxd 1/1/02 6:17 AM Page 1



# ఆసియా కప్‌లో హై ఓల్టేజ్ మ్యాచ్

## 19న భారత్, పాక్ మధ్య ఉత్కంఠ పోరు

## షెడ్యూల్ విడుదల చేసిన ఎసిసి




**ఢిల్లీ:** భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో మరోసారి తలపడనుంది. ఈ రెండు జట్టు మ్యాచ్ ఈ నెల 19వ తేదీన ఒమన్ వేదికగా ఢీకొట్టనున్నాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఎసీసీ) పురుషుల టీ20 ఎమర్జింగ్ ఆసియా కప్-2024లో ఈ రెండు క్రికెట్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నమెంట్ ఈ నెల 18వ తేదీ నుండి ఒమన్‌లో ప్రారంభమవుతుంది. ఫైనల్స్ ఈ నెల 27వ తేదీన జరుగుతుంది. ఇందులో ఏ జట్లు మధ్య హోరాహోరీగా తలపడనున్నాయనే వివరాలను ఆసియా క్రికెట్ కౌన్సిల్ తన షెడ్యూల్‌ను విడుదల చేసింది. మస్కట్‌లోని ఒమన్ క్రికెట్ అకాడమీ మైదానంలో ఈ నెల 19వ తేదీన ఇండియా ఎ, పాకిస్థాన్ ఎ జట్లు తలపడుతున్నాయి. 2023లో ఈ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ టోర్నీ జరిగినప్పుడు భారత్‌ను ఓడించి పాకిస్తాన్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్ జట్టుపై ప్రతీకారం తీర్చుకోవాలనే లక్ష్యంతో టీమిండియా బరిలోకి దిగనుంది. ఈ ఎమర్జింగ్ ఆసియా కప్-2024లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, హాంకాంగ్, బాంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, ఒమన్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యుఎఇ) దేశాలకు చెందిన క్రికెట్ జట్లు ఉన్నాయి. వీరిని నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఎలో శ్రీలంక ఎ, బాంగ్లాదేశ్ ఎ, ఆఫ్ఘనిస్తాన్ ఎ, హాంకాంగ్ ఎ జట్లు ఉన్నాయి. గ్రూప్-బిలో భారత్ ఎ, పాకిస్థాన్ ఎ, యుఎఇ, ఒమన్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్‌లో హంకాంగ్, యూఏఈ, ఒమన్ ప్రధాన జట్లు ఆడనున్నాయి. మ్యాచ్‌లు రెండు టైమింగ్స్‌లో నిర్వహించనున్నారు. మొదటి మ్యాచ్ మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభం కాగా, రెండో మ్యాచ్ సాయంత్రం 5.30 గంటలకు జరుగుతుంది. ఇందుకోసం ఇప్పటికే పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డులు తమ జట్లను ప్రకటించాయి. మిగిలిన ఆరు జట్లు ఇంకా ఆటగాళ్లను ఎంపిక చేయాల్సి ఉంది. కాగా ఈ టోర్నీమెంట్‌కు ముందు అండర్-23 ఆటగాళ్ల ఎమర్జింగ్ ఆసియా కప్‌లో ఆడేవారు. గత ఎడిషన్ నుండి ఇది ఎ జట్ల టోర్నమెంట్‌గా మార్చారు. ఈ టోర్నీ ఇప్పటి వరకూ ఐదుసార్లు జరిగింది. ఇది 2013లో మొదటి సారి నిర్వహించారు. పాకిస్థాన్, శ్రీలంకలు రెండు సార్లు టోర్నీని దక్కించుకోగా, భారత్ ఒకసారి విజేతగా నిలిచింది. 2013లో భారత్ తొలిసారి ఎమర్జింగ్ ఆసియా కప్ టైటిల్‌ను గెలిచి విజేతగా నిలిచింది. గత రెండు సార్లు పాకిస్థాన్ విజేతగా నిలిచింది.

# టెస్ట్ సిరీస్ యువ భారత్‌దే

## 120 పరుగుల తేడాతో ఘన విజయం

## ఆస్ట్రేలియా అండర్-19లో 2-0తో క్లీన్‌స్వీప్




**ఢిల్లీ:** యువ భారత్ జట్టు ఆద్యంతం నిలకడగా రాణించి సిరీస్‌ను అదరగొట్టింది. ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన రెండో అనధికారిక టెస్టులో భారత్ జట్టు ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఫలితంగా రెండు మ్యాచ్‌ల యూత్ సిరీస్‌ను టీమిండియా 2-0తో కైవసం చేసుకుంది. అంతకు ముందు యూత్ వన్డేల్లోనూ ఆస్ట్రేలియాను క్లీన్‌స్వీప్ చేసిన యువ భారత్ సుదర్ఘీ ఫార్మాట్‌లోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేసింది. భారత్ బౌలర్ల ధాటికి మూడు రోజుల్లోనే మ్యాచ్ ముగియగా, ఒక్క రోజే 17 వికెట్లు నేలకూడం విశేషం. ఓవర్ నైట్ స్కోరు 3 వికెట్ల నష్టానికి 142 పరుగులు కాగా, మూడో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా అండర్-19 జట్టు చివరకు 80.2 ఓవర్లలో 277 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ ఓలీవర్ పెక్ 199 బంతుల్ల 117 పరుగులు, 16 ఫోర్లు, 1 సిక్స్‌తో సెంచరీ చేసి రాణించగా, అలెక్స్ లీ యాంగ్ 66 పరుగులు, 9 ఫోర్లుతో ఆకట్టుకున్నాడు. వీరిద్దరూ 4వ వికెట్‌కు 166 పరుగులు జోడించి ఆదుకునే ప్రయత్నం చేశారు. ఒకసారి ఈ జోడీ విడిపోయాకా ఆస్ట్రేలియా ప్లేయర్లు వెవిలియన్‌కు వరుస కట్టారు. 59 పరుగుల వ్యవధిలో ఆస్ట్రేలియా చివరి 6 వికెట్లు కోల్పోయింది. భారత్ బౌలర్లలో మొహమ్మద్ ఇనాన్ 4 వికెట్లు, అన్‌మోల్‌జీత్ సింగ్ 4 వికెట్లు పడగొట్టారు. దీంతో యువ భారత్ జట్టుకు 215 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. దీంతో ఆస్ట్రేలియా జట్టును ఫాలోఆన్ ఆడించింది. అప్పటికే తొలి ఇన్నింగ్స్‌లో పేలవ ప్రదర్శన చేసి ఉన్న కంగారూలు రెండో ఇన్నింగ్స్‌లో ఆ మాత్రం కూడా పోరాడలేకపోయారు. 31.3 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూలారు. మొత్తం జట్టులో ముగ్గురు ప్లేయర్లు మాత్రమే రెండంకెల స్కోరు అందుకోగలిగారు. సిమోన్ బడ్జె 26 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్సర్, స్టీవెన్ హొగన్ 29 పరుగులు, 4 ఫోర్లు, పదకొండో స్థానంలో బరిలోకి దిగిన హ్యారీ హోక్స్ట్రా 20 పరుగులో నాటౌట్‌గా 2 ఫోర్లు, 1 సిక్స్ చేసి తలాకొన్ని పరుగులు చేశారు. మిగిలినవాళ్లంతా విఫలమయ్యారు. భారత్ బౌలర్లలో అన్‌మోల్ జీత్ సింగ్‌కు 5 వికెట్లు, లెగ్ స్పిన్నర్ మొహమ్మద్ ఇనాన్‌కు 3 వికెట్లు దక్కాయి. అంతకు ముందు యువ భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్ 492 పరుగులు చేసింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 9 వికెట్లు పడగొట్టిన అరంగేట్ర ఆఫ్ స్పిన్నర్ అన్‌మోల్ జీత్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ మ్యాచ్‌లో అన్‌మోల్ జీత్, ఇనాన్ కలిసి 16 వికెట్లు పడగొట్టి తమ సత్తా చాటారు.



### ఐటిఎఫ్ మహిళా టెన్నిస్ టోర్నీ డబుల్స్‌లో..

# క్వార్టర్ ఫైనల్లోకి భారత్ జోడీ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నమెంట్ డబు ల్స్ విభాగంలో తెలంగాణ క్రీడాకారిణి హుమేరా బహార్మస్ జోడీ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన హుమేరా-పూజా ఇంగాలె జోడీ 7-6 (10/8), 6-4తో భారత్‌కే చెందిన యశస్విని పన్వర్-వన్షిత పధానియా జంటపై గెలుపొందింది. ఇక తెలంగాణకే చెందిన స్మృతి భాసిన్ కూడా డబుల్స్ లో క్వార్టర్ ఫైనల్స్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకుంది. తొలి రౌండ్‌లో మ్యాచ్‌లో భారత్‌కు చెందిన స్మృతి-డెన్మార్క్‌కు చెందిన ఎలీనా జంషీది ద్వయం 6-4, 6-4తో భారత్‌కు చెందిన సోనల్ పాటిల్-అమెరికాకు చెందిన ప్రిషా వ్యాస్ జోడీపై విజయం సాధించింది. ఇక మహిళల సింగిల్స్‌లో వేమూరి అభయ, అపూర్వ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. అభయ 4-6, 3-6తో పూజా ఇంగాలె చేతిలో అపూర్వ 5-7, 2-6తో యశస్విని చేతిలో ఓటమిపాలయ్యారు.

# పాక్ టెస్టులో 823 పరుగులుతో ఇంగ్లండ్

**ఢిల్లీ:** టెస్టు క్రికెట్ చరిత్రలో నాలుగో అత్యధిక స్కోరు నమోదైంది. ముల్తాన్ వేదికగా పాకిస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌ల ఇగ్లండ్ జట్టు 7 వికెట్లు నష్టానికి 823 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు ఓటమి దిశగా సాగుతోంది. నాలుగో రోజు గురువారం చివరి సెషన్‌లో పాక్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 137 పరుగులు చేయాల్సి ఉండగా, చేతిలో కేవలం నాలుగు వికెట్లు మాత్రమే ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో మరో రోజు ఆట మిగిలి ఉంది. కాగా ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ ఇన్నింగ్స్‌లో అబ్దుల్లా షఫీక్ 102 పరుగులు, షాన్ మసూద్ 151 పరుగులు, అఘా సల్మాన్ 104 పరుగులతో నాటౌట్‌గా సెంచరీలతో కదంతొక్కగా, సాద్ షకీల్ 82 పరుగులు చేసి కొద్దిలో సెంచరీ కొట్టే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జాక్ లీచ్ 3 వికెట్లు పడగొట్టగా, గస్ అట్కిన్సన్ 2 వికెట్లు, బ్రైడన్ కార్స్ 2 వికెట్లు, క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్, జో రూట్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఇంగ్లండ్ 7 వికెట్లు నష్టపోయి 823 పరుగుల స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. జో రూట్ 262 పరుగులు, హ్యారీ బ్రూక్ 317 పరుగులు చేసి డబుల్, ట్రిపుల్ సెంచరీలతో విరుచుకుపడగా, జాక్ క్రాలే 78 పరుగులు, బెన్‌డకెట్ 84 పరుగులతో అర్ధ సెంచరీ చేసి రాణించారు. పాక్ బౌలర్లలో నసీం షా 2 వికెట్లు, సైమ్ అయూబ్ 2 వికెట్లు తీయగా, షాహీన్ అఫ్రిది, అమెర్ జమాల్, అఘా సల్మాన్ తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక 267 పరుగులు వెనుబడి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన పాక్ శరవేగంగా వికెట్లు కోల్పోతోంది. పాక్ సెకండ్ ఇన్నింగ్స్‌లో అబ్దుల్లా షఫీక్ ఒక్క పరుగు కూడా చేయకుండాను, ఆయూబ్ 25 పరుగులు, మసూద్ 11 పరుగులు, బాబర్ అజమ్ 5 పరుగులు, సాద్ షకీల్ 29 పరుగులు, మొహమ్మద్ రిజ్వాన్ 10 పరుగులు చేసి ఔటయ్యారు. ఇక అఘా సల్మాన్ 36 పరుగులతో, అమెర్ జమాల్ 21 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లు అట్కిన్సన్ 2 వికెట్లు, బ్రైడన్ కార్స్ 2 వికెట్లు, క్రిస్ వోక్స్, జాక్ లీచ్ చెరో వికెట్ తీసి పాక్ పుట్టి ముంచారు.

# వరల్డ్ టూర్ బాడ్మింటన్‌లో కిరణ్ సంచలన విజయం

**ఢిల్లీ:** ఆర్క్‌టిక్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారతన రైజింగ్ స్థార్ కిరణ్ జార్జి సంచలన విజయం సృష్టించాడు. ప్రపంచ 25వ ర్యాంకర్, చైనీస్ తైపీకి చెందిన వాంగ్ జు వెతో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో కిరణ్ జార్జి 23-21, 21-18తో గెలిచి ప్రీక్వార్టర్స్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. గతంలో వాంగ్ జు వెతో ఆడిన రెండు సార్లూ ఓడిపోయిన కిరణ్ ఈ సారి విజయం రుచి చూశాడు. ఫ్రీక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 5వ ర్యాంకర్ ఇండోనేషియాకు చెందిన జోనాథన్ క్రిస్టీతో కిరణ్ జార్జి తలపడతాడు. మరోవైపు భారత్ స్టార్ లోయ్సేన్ ప్రీక్వార్టర్స్ ఫైనల్స్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ ఆడాల్సిన డెన్మార్క్ ప్లేయర్ రస్మస్ గెమ్కె గాయం కారణంగా వైదొలగడంతో భారత్ ప్లేయర్ కోర్టులో అడుగు పెట్టకుండానే విజయాన్ని అందుకున్నాడు.

# ఫోర్బ్స్‌జాబితాలో అగ్రస్థానానికి అదానీ..




**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** అదానీగ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మరో సారి ఫోర్బ్స్ ఇండియా బిలి యనీర్స్ జాబితాలో అగ్రస్థానా నికి చేరారు. ఆయన సంపదకు 48 బిలియన్ డాలర్లు తోడవ డంతో మొత్తం 116 బిలియన్ డాలర్లకు ఆయన సంపద పెరిగింది. ముందు సంవత్స రంతో పోలిస్తే 70.5శాతం ఆయన సంపద పెరిగింది. దీనితో మరోసారి ఆయన ఫోర్బ్స్ ఇండియా జాబితాలో అగ్రస్థానానికి చేరారు. గత ఏడాది షార్ట్ సెల్లింగ్ ఆరోపణలతో కుదేలయిన తర్వాత మళ్లీ వేగంగా రికవరీ అయ్యాయి. దీనితో 2024లో అదానీకి దశ తిరిగిందనే చెప్పాలి. వాస్తవానికి దేశంలోని 100మంది బిలియనర్ల సంపద లక్ష కోట్ల డాలర్ మార్కును దాటేసింది. 40శాతం పెరిగి 1.1 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. అదే గత ఏడాది 799 బిలియన్ డాలర్లుగా మాత్రమే ఉంది. అదానీ షేర్లు కూడా సెన్సెక్స్‌లో భారీ వృద్ధిని నమోదుచేసాయి. 58 మంది బిలియ నీర్లకు తమ సంపదలో వందకోట్ల డాలర్లు పెరిగినట్లు తెలుస్తోంది. ఇపుడు కొత్తగా బియనీర్ల జాబితాలోకి వచ్చినవారిలో ఫార్మా నుంచి పార్థసారథి రెడ్డి, బయలాజికల్ చెందిన మహిమా దాట్ల కూడా ఈ జాబితాలో చేరారు. ఇక షాహి ఎక్స్‌పోర్ట్స్ హరిష్ అహూజా, ప్రీమి యర్ ఎనర్జీస్‌కు చెందిన సురేందర్ సలూజాలు కూడా బిలియనీర్ల జాబితాలోకి వచ్చేసారు. బిలియనీర్ల జాబి తాల్లో ఈ వృద్ధి రానున్న ఐపిఒమార్కెట్లపై ప్రభా వం పడుతుందని అంచనా. ఐపిఒలు, మ్యూచువల్‌ఫండ్స్ రంగంలో మరింత కదలిక ఉంటుం దని మార్కెట్ నిపుణుల అంచనా.

# టాటా కొత్త ఛైర్మన్‌గా నోయల్ టాటా!



**ముంబయి, అక్టోబరు 10:** పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటా అస్తమించడంతో లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక సామ్రాజ్యాన్ని ముందుకు నడిపించేందుకు ఇక వారసులు ఎవరన్నది ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో చర్చనీ యాంశంగా మారిందది. వాస్తవానికి రతన్‌టాటాకు సంతానం లేరు. భారత్ నుంచి ప్రపంచ బ్రాండ్ స్థాయికి కంపెనీని విస్తరించిన ఆ మహనీయుడి గ్రూప్‌ను ముందుకు నడిపించేందుకు ఇపుడు ఆయన వారసుడుగా నోయల్‌టాటా పేరు ప్రము ఖంగా వినిపిస్తోంది. ఇప్పటికే టాటాగ్రూపులో కీలకంగా ఉన్న నోయల్ ఆయన సంతానం కూడా వివిధ విభాగాలను పర్య వేక్షిస్తున్నారు. 2017లో టాటాసన్స్ ఛైర్మన్‌గా ఎన్ చంద్రశేఖరన్ బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. అయితే టాటా కుటుంబం నుంచి ఎవరు వస్తారన్నది ఇపుడు ఉత్కంఠగా ఉంది. ప్రస్తు తం రతన్‌టాటా సవతిసోదరుడు నోయెల్‌టాటా పేరు వినిపిస్తోంది. ఆయన గ్రూప్ వ్యాపారాల్లో ప్రముఖ స్థానంలో ఉన్నారు. అలాగే నోయల్ టాటా ముగ్గురు పిల్లలు కూడా ఈ జాబి తాలో ఉన్నారు. మాయాటాటా, నెవిల్లే టాటా, లేహ్‌టాటాలు నోయల్ టాటాకు వారసులు. 33ఏళ్ల మాయా టాటాటాటా ఆపర్చునిటీస్ ఫండ్, టాటా డిజిటల్‌లో కీలకపాత్ర పోషిస్తున్నారు. టాటాన్యూ యాప్‌ను ప్రారంభించింది ఆమెనే. 32 ఏళ్ల నెవిల్లే టాటా స్టార్ బజార్ హైపర్ మార్కెట్ చైన్ బాధ్యతలు చూసుకుంటు న్నారు. ఇదేక్రమంలో 39ఏళ్ల లేహ్‌టాటా తాజ్‌హోటల్స్ రిసార్టులు ప్యాలెస్, ఇండి యా హోటల్స్ వ్యాపారాలు చూస్తున్నా రు. ఇపుడు టాటా సామ్రాజ్యానికి వీరిలో ఒకరు తెరపైకి వస్తారని తెలుస్తోంది. ప్రధానంగా నోయల్ టాటా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

# స్వల్పంగా తగ్గిన బులియన్ ధరలు



**ముంబయి, అక్టోబరు 10:** సుదీర్ఘకాలంగా ర్యాలీ తీసిన తర్వాత బులియన్ మార్కెట్‌లో పసిడిధరలు తగ్గుతున్నాయి. అంతర్జాతీయంగా ఆందోళనలు నెమ్మదిస్తుండటంతో దేశీయంగా పసిడి ధరల్లో ఆప్రభావం చూపించిందది. పెళ్లిళ్లు, పండుగలతో ఇన్నాళ్లుగా రేట్ల తగ్గింపు షాపింగ్ స్ప్రీ పెరుగుతోంది. వారాంతంలో తక్కువ రేట్లు ఉన్నపుడే ఆభరణాలు కొనుగోలుచేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. 22 క్యారెట్ల పసిడి ధర ముందురోజుతో పోలిస్తే 100 గ్రాములకు రెండోరోజు 500 తగ్గింది. వివిధనగరాల్లో కూడా తగ్గిన రిటైల్‌ధరలు చూస్తే చెన్నైలో 7025, ముంబయిలో 7025, ఢిల్లీలో 7040, కోల్‌కత్తాలో 7025, బెంగళూరు లో 7025, చొప్పున కొనసాగాయి. అయితే ఈరేట్లు వ్యాపారుల లాభాలు, ఖర్చులు జిఎస్టీ వంటి వాటికి ముందు రేట్లుగా మాత్రమే ఉంటాయి. ఇక ఎపి నగరాల్లో అయితే గ్రాము ధర 7035గా ఉంటే 24 క్యారెట్లధర 7664గా ఉంది. అలాగే తెలంగాణలోని హైదరాబాద్ ఇతర ప్రముఖ నగరాల్లో పసిడిధర 22 కేరట్లు 7025గా ఉంటే 24 క్యారెట్ల ధర 7664గా కొనసాగుతోంది. వెండిధరలు చూస్తే తెలుగురాష్ట్రాల్లో కిలో వెండిధరలు లక్షరూపాయల వద్ద స్థిరంగా కొనసాగుతున్నాయి.

# భారత్ వృద్ధిరేటు 7%

## దక్షిణాసియా ఆర్థికవృద్ధి 6.4శాతం

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా ఆర్థికవ్యవస్థ వృద్ధిరేటును 6.4శాతంగా అంచనా వేసింది. అంతకుముందు కేవలం ఆరుశాతం మాత్రమే ఉంటుందని ప్రకటించిన ప్రపంచ బ్యాంకు దేశీయంగా భారత్‌లో పెరుగుతున్న డిమాండ్, సంక్షోభం ఉన్న దేశాల్లో అంటే శ్రీలంక, పాకిస్థాన్ వంటి వాటిలో రికవరీ వేగవంతం కావడం వంటివి ఇందుకు కారణం అవుతున్నట్లు వెల్లడించిందది. భారత్ వృద్ధి అంచనాలు కూడా ఈ ఆర్థికసంవత్సరంలో అంటే 2025 మార్చి చివరినాటికి ఏడుశాతంగా ఉంటుందని తెలిపింది. ఏప్రిల్‌నెలలో ప్రపంచబ్యాంకు భారత్ ఆర్థికవృద్ధి 6.6శాతం మాత్రమే ఉంటుందని వెల్లడించిందది. వ్యవసాయ రంగ దిగుబడులు గణనీయంగా పెరగడం, ప్రైవేటు వినియోగం పెరగడంతో ఆర్థికవృద్ధికి ఆస్కారం ఎక్కువ ఉందని వెల్లడించింది. పర్యాటకరంగం ఆధారంగా ఉన్న నేపాల్, భూటాన్ దేశాల్లో కూడా ఇందుకు అనుగుణంగానే ఆర్థికవృద్ధి నమోదవుతున్నదని అందువల్ల దక్షిణాసియాలో ఆర్థికరికవరీ వేగంగా జరుగుతోందని బ్యాంకు దక్షిణాసియా ఉపాధ్యక్షుడు మూర్టిన్ రైజర్ వెల్లడించారు. ఇక రానున్న రెండేళ్లలో దక్షిణాసియా ఆర్థికవృద్ధి 6.2శాతంగా ఉంటుందని క్రమేపీ పెరిగే అవకాశాలున్నట్లు తెలిపారు. అయితే ఆర్థికసంస్కరణలు, సుస్థిర ఆర్థిక కార్యాచరణలు ఈ దేశాలు అమలుచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ముందురోజు నిర్వహించిన మానిటరీ పాలసీ కమిటీ సమీక్షలో భారత్ ఆర్థికవృద్ధి 7.2శాతంగా ఉంటుందని రిజర్వుబ్యాంకు ప్రకటించింది. పాకిస్థాన్ ఆర్థికవృద్ధి 2.8శాతంగా మాత్రమే ఉంటుందని శ్రీలంకలో వృద్ధి క్రమేపీ పెరిగి 4.4శాతానికి చేరినా 2025 సంవత్సరంలో 3.5శాతంగా మాత్రమే ఉంటుందని తెలిపింది. నేపాల్ ఆర్థికవృద్ధి 5.1శాతంగా ఉంటుంది. ఇక భూటాన్ ఆర్థికవృద్ధి 7.2శాతంగా ఉంటుందని ప్రపంచ బ్యాంకు వివరించింది. బంగ్లాదేశ్ ఆర్థికవృద్ధిపరంగా చూస్తే 5.7శాతం నుంచి 4శాతానికి క్షీణించే ప్రమాదం ఉందని వెల్లడించింది. జులై నుంచి తదుపరి సంవత్సరం జూన్ నెలాఖరు వరకూ కూడా ఇదే తీరు ఉంటుందని, ఇటీవలి సామాజిక అశాంతి, రెడీమేడ్ దుస్తుల ఎగుమతులు తగ్గడంతో ఆర్థికవృద్ధి కూడా మందగిస్తుందని అంచనా. అలాగే మహిళా శక్తిని కూడా పెంచాల్సిన అవసరం ఉందని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా మహిళా కార్మికశక్తి 32శాతం మాత్రమే ఉందని, మహిళల్లో ఉపాధికల్పన స్థాయి పెరగాలని 50శాతానికి అయినా పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉపాధిరంగంలోనికి మహిళాశక్తి భాగస్వామ్యంతో ఉత్పాదకత పెరుగుతుందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది.

# విదేశాలకు పెరిగిన మామిడి ఎగుమతులు



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** మామిడి ఎగుమతులపై విదేశాల్లో ఉన్న ఆంక్షలతో 18ఏళ్ల తర్వాత ఇపుడు మళ్లీ భారత్‌నుంచి విదేశాలకు మామిడి ఎగుమతులు పెరిగాయి. 2023లో 2500 టన్నులు ఎగుమతులు కాగా 2024లో మూడు వేల టన్నులకు పెరిగినట్లు ఎగుమతిదారులు చెపుతు న్నారు. కృషక్ ఇర్రేడియేషన్ విధానం అమలుకు తెచ్చినప్పటి నుంచి ఆంక్షలు విధించిన అమెరికా కూడా ఇపుడు భారత్ మామిడిని కోరుతోంది. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, బీహార్, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో విస్తారం గా మామిడిని పండిస్తుంటారు. ఎగుమ తులు ఎక్కువగామహారాష్ట్ర, గుజరాత్ ల నుంచే జరుగుతాయి. భారత్‌లో ఇపుడు కేంద్ర ప్రభుత్వ ఆదేశా నుసారం 28 ఫుడ్ ఇర్రేడియేషన్ ప్లాంట్లు ఏర్పాటుచేసారు. మహారాష్ట్రలోని ఎంసాంబ్ కృషక్ ఇర్రేడియే షన్ విధానాన్ని మామడి, ఉల్లి, మసాలా దినుసులు, ఆహార ఉత్ప త్తులకు వినియోగించేందుకు లీజుకు వచ్చింది. దీనివల్ల ప్రత్యేకించి మామిడిరకాలకు ఎలాంటి చచ్చుపుచ్చు,చెదలు వంటివవి ఉండవని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆ ఉత్పత్తులు ఉంటా యని వెల్లడించడంతో ఎగుమతి దారులంతా ఇపుడు కృషక్‌నే విని యోగిస్తున్నారు. బార్క్ అంచనాల ప్రకారం భారత్ నుంచి మామిడి ఎగుమతులు 2007నుంచి పెరుగు తున్నాయి. 2017లో 1150టన్ను లు, 2023లో 2500 టన్నులు, 2024లో మూడువేల టన్నుల వరకూ ఎగుమతులుచేసినట్లు చెపుతోందది. అమెరికాతోపాటు ఆస్ట్రే లియా, మలేసియా, దక్షిణాఫ్రికా వంటి దేశాలు భారత్ మామిడిని ఎక్కువగా దిగుమతులు చేసుకుంటూన్నాయి. గత ఏడాది అయితే నౌకల ద్వారా 25 రోజులకు అమెరికా చేరుకుంటున్నాయి.

# వాణిజ్యం

## ఆ బ్యాంకులో స్టాక్ విత్‌డ్రా చేసుకున్న రేఖా ఝున్‌ఝున్‌వాలా

**ముంబయి, అక్టోబరు 10:** స్టాక్ గురుగా పేరొం దిన బిగ్‌బుల్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా భార్య రేఖా ఝున్‌ఝున్‌వాలా తన పోర్టుఫోలియోలో మార్పులు చేసారు. ఆమె ప్రభుత్వ బ్యాంకింగ్ కంపెనీల్లో మల్టీబ్యాగర్ అయిన కెనరాబ్యాంక్ షేర్లను భారీగా విక్రయించారని వినికిడి. ఝున్‌ఝున్‌వాలా జులై -సెప్టెంబరు మధ్యకాలం లో కెనరాబ్యాంక్‌కు చెందిన 45.20 లక్షల షేర్లను విక్రయించారు. ఇంట్రాడేలో బ్యాంకింగ్ స్టాక్ రెండుశాతం నష్టాలే చవిచూసింది. మళ్లీ మధ్యాహ్నం సమయంలో ఎన్ఎస్ఈలో స్వల్ప నష్టంతో ఒక్కోషేరు 104.30 వద్ద ట్రేడింగ్ జరిగింది. మార్కెట్ గణాంకాల ప్రకారం సెప్టెంబరు 30వ తేదీనాటికి రేఖాకు కెనరాబ్యాంకులో 12,86,93,000 షేర్లు



ఉన్నాయి. కంపెనీలు సుమారు 1.42శాతం వాటాలకు సమానం. జూన్ చివరినాటికి 1.47శాతం వాటాతో 13.32 కోట్ల షేర్లను కొనసాగిస్తున్నట్లు తేలింది. కొంతకాలంగా కంపెనీ మంచి రాబడులను అందిస్తున్న వేళ రిటైల్ ఇన్వెస్టర్లు సైతం కంపెనీలో భారీగా పెట్టుబడులను పెట్టారు. ఇదే సమయంలో ఫండ్‌కంపెనీలు, ఎఫ్‌పిఐల పెట్టుబడులు కూడా స్వల్పంగా బ్యాంక్‌షేర్లలో పెరిగాయి. ఇంట్రాడేలో కంపెనీ మార్కెట్‌క్యాప్ 94,610 కోట్లుగా ఉంది. జూన్ తర్వాత కెనరా షేర్లు సుమారు 18శాతం క్షీణించాయి. గత ఏడాదికాలంగా చూస్తే 45శాతం పెరిగిందని తెలుస్తోంది. మోతీలాల్ ఓస్వాల్ సంస్థ కంపెనీ షేర్లకు బైరేటింగ్ ఇచ్చింది. రానున్న కాలంలో కంపెనీ షేర్లు ఒక్కోటి 133స్థాయికి చేరుకుంటుందని అంచనా వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.